# శక్తిసేన అనే పేరుని ఇప్పుడు సార్ధకం చేస్కోండి .... 23-1-74

నిర్బల ఆత్మకు శక్తినిచ్చే శక్తిదాత, వృద్ధికళ వైపుకి తీసుకువెళ్ళే ఆత్మిక పండా మరియు అన్ని ఆధారాలతో నిరాధారంగా తయారుచేసే నిరాకార శివబాబా శక్తుల సంఘటనను సంబోధిస్తూ అన్నారు-

మిమ్మల్ని మీరు శక్తిసేనలోని యుద్ధవీరులుగా భావిస్తున్నారా? మీ సంఘటన యొక్క పేరు - శక్తిసేన ఎలాగో అలాగే మిమ్మల్ని మీరు శక్తిగా భావిస్తున్నారా? ఈ పేరు మీ పరిచయాన్ని ఇస్తుంది ఎందుకంటే ఇది కర్తవ్యం ఆధారంగా ఉంది. శక్తిసేన అంటే సర్వశక్తులతో సంపన్నమైన ఆత్మల యొక్క సంఘటన అని అర్ధం కనుక ప్రశ్న ఏమిటంటే పేరు ఏవిధంగా అయితే కర్తవ్యాన్ని రుజువు చేస్తుందో అదేవిధంగా ఆ కర్తవ్యం ప్రత్యక్షంగా ఉందా?

సర్వశక్తిసంపన్నంగా అయ్యే యుక్తి చెప్తూ బాబా అన్నారు - బాబా యొక్క పేరు ఏమిటి మరియు బాబా యొక్క మహిమ ఏమిటి? అనేది సదా స్మృతిలో ఉంచుకోండి. ఆ తర్వాత బాబా యొక్క కర్తవ్యం ఏదైతే ఉందో నా కర్తవ్యం కూడా అదేవిధంగా ఉందా? అని ఆలోచించండి. ఒకవేళ బాబా పేరుని ప్రఖ్యాతి చేసే పని చేయలేదు అంటే బాబా పేరు ఏవిధంగా ప్రఖ్యాతి చేయగలరు? సర్వశక్తివంతుడు అని బాబాకి ఏదైతే మహిమ ఉందో అదేవిధంగా నా స్వరూపం కూడా ఉందా అని ఆలోచించండి ఎందుకంటే బాబా యొక్క మహిమ అనుసారంగానే మీ స్వరూపాన్ని తయారుచేసుకోవాలి. తండ్రి సర్వశక్తివంతుడు మరియు పిల్లలు శక్తిహీనం; తండ్రి జ్ఞాన సాగరుడు మరియు పిల్లలు చదువుకోనివారిగా ఉంటే బావుంటుందా? కనుక ప్రతి సెకను వృద్ధి కళ వైపు ఉందా? అని చూసుకోవాలి. ఒక్క సెకను కూడా వృద్ధి కళకి బదులు ఆగిపోయేకళలో ఉండకూడదు. పడిపోయేకళ అనే విషయం అయితే లేనే లేదు. మీరు పండాలు. పండాలు ఆగిపోయేకళలోకి వచ్చేసారు లేదా ఆగిపోయారంటే మీ వెనుక నడవాల్సిన విశ్వాత్మలందరు కూడా ఆగిపోతారు. ఇంజన్ ఆగిపోతే వాహనమే ఆగిపోతుంది కదా! మీ అందరి వెనుక విశ్వాత్మలు ఉన్నారు. మీరు ఒక్క సెకను ఆగినా సాధారణ విషయం కాదు. ఇంత భాధ్యత ఉన్నట్లు భావించి నడుస్తున్నారా? విశేష స్థానంలో విశేష రూపంలో అందరి దృష్టిలో ఉన్నారు కదా? అయితే డ్రామానుసారం విశేష స్థానంలో విశేష పాత్ర అభినయించే అవకాశం లభిస్తే మీ విశేష పాత్రకి విశేష గొప్పతనం ఇచ్చి నడవాలి. ఒకవేళ మీకు మీరే గొప్పతనం ఇవ్వకపోతే ఇతరులు కూడా మీకు గొప్పతనం ఇవ్వరు. అందువలన ఇప్పుడు మీరు మీ పాత్ర యొక్క విలువని తెలుసుకోండి. మాకు ఏ భాద్యతా లేదు అనే సంకల్పం కూడా చేయకూడదు ఇప్పుడు. మిమ్మల్ని చూసి అనేకమంది వ్యాపారం చేస్తున్నారు అంటే వ్యాపారం చేయించేవారే మీరు కదా?

స్థాపన యొక్క తయారీలు తక్కువ అయితే వినాశనం యొక్క తయారీలు ఎలా జరుగుతాయి? ఇది అయితే అర్ధం చేసుకోగలరు కదా! ఈ రెండింటికీ పరస్పరం సంబంధం ఉంది కదా? సమయానికి తయారైపోతాం అని భావించటం కూడా తప్పు. ఒకవేళ చాలాకాలం నుండి మహావినాశనాన్ని ఎదుర్కొనే అభ్యాసం లేకపోతే ఆ సమయంలో కూడా సఫలులు కాలేరు. దీనికోసం చాలా సమయం నుండి అభ్యాసం కావాలి. లేకపోతే అభ్యాసం కొరకు ఇన్ని సంవత్సరాలు ఎందుకు ఇవ్వబడ్డాయి? చాలాకాలంతో సంబంధం ఉంది. అందువలనే డ్రామానుసారం పురుషార్ధం కోసమే చాలా సమయం ఇవ్వబడింది. చాలాకాలం యొక్క ప్రాప్తి కొరకు చాలాకాలం


Created by Universal Document Converter

యొక్క పురుషార్థం కూడా చేయాలి. ఇలా చాలాకాలం యొక్క పురుషార్థం ఉందా? మహావినాశనం కొరకు విజ్ఞానం వారిని ఆజ్ఞాపించమంటారా? ఒక్క సెకను విషయమే, సైగ లభించగానే చేసేస్తారు. ఈవిధంగా శక్తిసేన తయారుగా ఉన్నారా? మీకు ఒక్క సెకను యొక్క ఆజ్ఞ ఏమిటంటే సదా దేహి అభిమాని. అల్పకాలికంగా కాదు, సదాకాలికంగా అయిపోండి. ఒక్క సైగ లభించగానే మీరు దేహి అభిమాని అయిపోతారా లేక ఆ సమయంలో సాధనం వెతుకుతారా? పాయింట్స్ ఆలోచిస్తారా? స్వయాన్ని స్థితులు చేసుకోవడానికి ప్రయత్నిస్తారా? అందువలన ఇప్పటి నుండి ఇటువంటి పురుషార్థం చేయండి. సైన్యానికి ఆజ్ఞ అకస్మాత్తుగానే లభిస్తుంది కదా?

మీకు మీరే కార్యక్రమాన్ని తయారుచేసుకోండి, మీ ఉన్నతి మీరే చేస్కోండి. కార్యక్రమం తయారుచేస్తే అప్పుడు తయారవుతాం అనే ఆధారాన్ని కూడా పెట్టుకోకండి. భట్టీ పెడితే మూడు రోజులు మంచిగా గడుపుతారు, ఎందుకంటే భట్టీలో సంఘటన యొక్క సహయోగం లభిస్తుంది. కానీ దీనిని కూడా ఆధారంగా చేసుకోకూడదు. ఎందుకంటే ఈ సహయోగం కూడా అప్పుడప్పుడు లభించవచ్చు, అప్పుడప్పుడు లభించకపోవచ్చు. అందువలన అభ్యాసం అనేది నిరాధారంగా ఉండాలి. అవకాశం లభిస్తే మంచిదే; కానీ ఒకవేళ లభించకపోయినా కానీ అభ్యాసం నుండి తొలగకూడదు. కార్యక్రమం ఆధారంగా మీ ఉన్నతి చేసుకోవటం కూడా బలహీనత. మీకు అయితే అనాది కార్యక్రమం లభించింది కదా? దానిని ఎందుకు గుర్తు పెట్టుకోవటం లేదు? ప్రతి సమయం భట్టీలోనే ఉండాలి, ఈ కార్యక్రమం అనాదిగా లభించింది.

**మంచిది, ఎలాంటి పేరుయో అలాంటి పని చేసేవారికి, బాబా పేరుని ప్రఖ్యాతి చేసేవారికి, ఆజ్ఞాపించగానే ఒక్క సెకనులో తయారైపోయేవారికి మరియు నిరాధారంగా పురుషార్థం చేసేవారికి, ఆత్మిక సైన్యానికి బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

# నిరాకారి స్వరూపం యొక్క స్మృతిలో ఉండేటువంటి మరియు ఆనందరసాన్ని అనుభవం చేసుకునే విధి.......25-1-74

స్వరూపం యొక్క స్మృతి ఇప్పించేటువంటి, ఆనంద రసం యొక్క ఆస్వాదాన్ని చేయించేవారు అవ్యక్త శివబాబా మాట్లాడుతున్నారు -


ఎలా అయితే మీ యొక్క సాకార స్వరూపం సదా మరియు సహజంగా స్మృతిలో ఉంటుందో అలాగే మీ నిరాకారి స్వరూపం సదా మరియు సహజంగా స్మృతిలో ఉంటుందా? ఎలా అయితే మనది సాకార స్వరూపం అనుకుంటున్నారు కనుక అది సహజంగా స్మృతి ఉంటుంది అలాగే మన యొక్క అసలైన నిరాకారి స్వరూపం సహజంగా స్మృతి ఉంటుందా? నాది అనేది మర్చిపోవటం కష్టంగా అనిపిస్తుంది. స్థూల వస్తువులో కూడా ఎప్పుడైతే నాది అనేది వస్తుందో అది స్వతహాగా స్మృతి ఉంటుంది దానిని జ్ఞాపకం చేయవలసిన అవసరం ఉండదు మరి ఇది కూడా మీ నిజ మరియు అవినాశి స్వరూపం మరి దీనిని స్మృతి చేయటం కష్టం ఎందుకు? తెలుసుకున్న తర్వాత సహజంగా స్మృతి ఉండాలి. తెలుసుకున్నారు కదా? ఇప్పుడు ఈ స్మృతి స్వరూపం యొక్క అభ్యాసం యొక్క గుహ్యతలలోకి వెళ్ళాలి.

Created by Universal Document Converter

ఎలా అయితే వైజ్ఞానికులు ప్రతి వస్తువు యొక్క గుహ్యతలోకి వెళ్తున్నారు మరియు క్రొత్త, క్రొత్త ఆవిష్కరణలు చేస్తున్నారో అలాగే మీ యొక్క నిజ స్వరూపం మరియు దాని యొక్క అనాది గుణాలు మరియు సంస్కారాలు ఇలా ఈ ఒక్కొక్క గుణం యొక్క లోతులకు వెళ్ళాలి. ఆనంద స్వరూపం అని చెప్తున్నారు అంటే ఆ ఆనంద స్వరూపం యొక్క స్థితి ఏమిటి? దాని యొక్క అనుభూతి ఏమిటి? ఆనంద స్వరూపంగా అవ్వటం ద్వారా విశేషమైన ప్రాప్తి ఏమిటి? ఆనందం అని దేనిని అంటారు? ఆ సమయంలో ఆ స్థితి యొక్క ప్రభావం స్వయంపై మరియు ఇతరాత్మలపై ఏమి ఉంటుంది? ఇలా ప్రతి గుణం యొక్క గుహ్యతలోకి వెళ్ళండి. ఎలా అయితే వారు సాగరం యొక్క లోతులకు వెళ్తారో ఎంతెంత లోతులకు వెళ్తారో వారికి అంతంత క్రొత్త, క్రొత్త పదార్థాలు లభిస్తాయి అలాగే మీరు కూడా ఎంతెంతగా అంతర్ముఖి అయ్యి స్వయంలో నిమగ్నమై ఉంటారో అంతంతగా చాలా క్రొత్త, క్రొత్త అనుభవాలు అవుతాయి. వీరు దీనిలో లీనమై ఉన్నారు అని అనుభవం చేసుకుంటారు. ఎలా అయితే చేప నీటిలో ఉంటూ తన జీవితాన్ని గడుపుతుంది దాని తగుల్పాటు నీటితో ఉంటుంది. శరీరనిర్వహణార్థం బయటికి వచ్చినా కూడా ఒక సెకను బయటికి వస్తుంది మరలా లోపలకు వెళ్ళిపోతుంది ఎందుకంటే అది నీరు లేకుండా ఉండలేదు. అలాగే మీ అందరి సంలగ్నత మీ నిజస్వరూపం యొక్క రకరకాలైన అనుభవాల సాగరంతో ఉండాలి. కార్యార్థం బాహర్ముఖతలోకి వచ్చి కర్మేంద్రియాలను ఆధారంగా తీసుకుని అంటే సాకార స్వరూపధారి స్థితిలోకి వచ్చినా కానీ ఆకర్షణ అనేది ఆ అనుభవాల యొక్క సాగరంతో ఉండాలి.

ఎలా అయితే స్థూల వస్తువు తన యొక్క రకరకాలైన రసనలను అనుభవం చేయిస్తుంది కదా ఎలా అయితే పటికబెల్లం తన యొక్క మధురతను అనుభవం చేయిస్తుంది మరియు ఏ గుణానికి సంబంధించిన వస్తువు ఆ గుణం యొక్క అనుభవాన్ని చేయిస్తూ తన వైపు ఆకర్షించుకుంటుంది అలాగే మీరు మీ నిజ స్వరూపం యొక్క ప్రతి గుణం యొక్క రసనను ఇతరాత్మలకు చేయించండి అప్పుడే ఆత్మలు ఆకర్షితం అవుతారు.ఇప్పుడు ఈ అనుభవం చేసుకోవటం మరియు చేయించటం విశేష కర్తవ్యంగా భావించండి. వర్ణన చేయటంతో పాటు ప్రతి గుణం యొక్క అనుభూతి చేయించండి. ఎప్పుడైతే స్వయం ఈ సాగరంలో ఇమిడి ఉంటారో అప్పుడే అనుభవం చేయించగలరు. ఇలా ఇమిడి ఉంటున్నారా? దీని ద్వారా సహజంగా స్మృతి స్వరూపంగా అయిపోతారు.

**స్మృతి ఎలా చేయాలి? ఈ ప్రశ్నకు బదులు స్మృతి ఎలా మర్చిపోగలము? అనేంతగా పరివర్తన వస్తుంది. ఇప్పుడు కొద్దిగా అనుభవం చేసుకున్నారు కేవలం నడిచి చూసారు ఇప్పుడు వాటిలో లీనమైపోవాలి అప్పుడే స్వరూపంలోకి తీసుకువచ్చారు అని అంటారు. ఇప్పుడు చాలా అనుభవం చేసుకోవటం అవసరం. ఎప్పుడైతే ఈ అనుభవాలలోకి వెళ్ళిపోతారో అప్పుడిక ఈ చిన్న,చిన్న విషయాలు స్వతహాగానే తొలగిపోతాయి అంటే వీడ్కోలు తీసుకుంటాయి. మంచిది.**



Created by Universal Document Converter

# మహిమను స్వీకరించడం ద్వారా ఆత్మిక శక్తిలో లోపం......28-1-74

ఒక బిడ్డకు మనోహర శిక్షణలను ఇస్తూ ఆత్మిక తండ్రి పరమాత్మ మాట్లాడుతున్నారు -

బిడ్డా! నీవు యుద్ధమైదానంలో ఉపస్థితులై ఉన్న ఆత్మిక వీరుడవు, నీ ఆత్మిక వీరత్వాన్ని మర్చిపోయి నీ జీవితాన్ని సహజంగా-సాధారణంగా గడుపుతూ మీ జీవితం పట్ల సాధనాలు మరియు సంపత్తిని ఉపయోగిస్తూ సమయాన్ని గడిపేయటం లేదు కదా? ఎలా అయితే వీరునికి విజయం పొందాలి అనే ధ్యాసే ఉంటుందో అలాగే మాయాజీత్‌గా అయ్యేటువంటి సంలగ్నత అగ్ని వలె ప్రజ్వలితం అవుతుందా? బిడ్డా! ఇప్పుడు నీ ఎదురుగా సేవా ఫలం సాధనాల రూపంలో మరియు ప్రాప్తి రూపంలో లభించే సమయం. ఈ సమయంలో ఒకవేళ ఈ ఫలం కనుక స్వీకరిస్తే కర్మాతీతస్థితి యొక్క ఫలం, సంపూర్ణస్థితి యొక్క ఫలం మరియు అతీంద్రియసుఖం యొక్క ఫలం పొందలేవు.

ఏ ఆధారంపై జీవితం యొక్క ఆధారం ఉండకూడదు మరియు పురుషార్థం కూడా ఏ ఆధారంగా ఉండకూడదు దీని ద్వారా యోగబలం యొక్క శక్తి యొక్క ప్రయోగంలో లోపం వచ్చేస్తుంది మరియు ఎంతగా యోగబలం యొక్క శక్తిని ప్రయోగంలోకి తీసుకురారో అంతగా ఆ శక్తి పెరుగదు. యోగబలం అభ్యాసం ద్వారా తప్పకుండా పెరుగుతుంది. ఏదైనా విషయం ఎదురుగా వస్తే వెంటనే స్థూల సాధనాలపై ధ్యాస వస్తుంది కానీ స్థూల సాధనాలు ఉన్నప్పటికీ కూడా యోగబలం యొక్క ప్రయోగమే చేయాలి. మంచిది.

## ఉపరామ్ వృత్తి (అతీతవృత్తి) లేదా జ్వాలారూపం యొక్క ధృడసంకల్పంతో వినాశన కార్యాన్ని సంపన్నం చేయండి......3-2-74

ముక్తి మరియు జీవన్ముక్తి యొక్క ద్వారాలు తెరిచేటువంటి, తపించే ఆత్మలను శీతలంగా, శాంతిగా, ఆనందమూర్తిగా తయారుచేసేటువంటి మరియు సదా సర్వ బంధనాల నుండి ముక్తులుగా, సర్వులకు కళ్యాణం చేసేటువంటి నిరాకార శివపిత మాట్లాడుతున్నారు -

ఎలా అయితే బాప్‌దాదాను సాకారునిగా, ఆకారిగా, నిరాకారునిగా అనుభవం చేసుకుంటున్నారో అలాగే స్వయాన్ని కూడా బాబా సమానంగా సాకారంలో ఉంటూ కూడా ఆకారిగా మరియు నిరాకారునిగా సదా అనుభవం చేసుకుంటున్నారా? ఈ అనుభవం ద్వారా స్వతహాగానే ఉపరామ్‌గా (అతీతంగా) అయిపోతారు. పై నుండి సాక్షి అయ్యి ఈ పాత ప్రపంచాన్ని ఆటగా చూస్తున్నట్లుగా అనుభవం చేసుకుంటారు. ఈవిధమైన శక్తిశాలి స్థితి ఇప్పుడు సదాకాలికంగా ఉండాలి. అటువంటి స్థితిలో స్థితులైన ఆత్మను చూస్తూనే ఏమి కనిపిస్తుంది? లైట్‌హౌస్ (ప్రకాశగృహం) మరియు పవర్‌హౌస్‌గా (శక్తిగృహం) కనిపిస్తారు. అటువంటి ఆత్మలు బాబా సమానంగా విశ్వకళ్యాణకారిగా పిలవబడతారు. ఎవరు ఎదురుగా వచ్చినా ప్రతి ఒక్కరు లైట్ మరియు మైట్ పొంది వెళ్ళాలి ఇటువంటి బండారీగా అయ్యారా? ఇలా మహాదానిగా, వరదానిగా, సర్వగుణదానిగా, దృష్టి ద్వారా అద్భుతం చేసేవారిగా, భ్రమించే ఆత్మలకు గమ్యం

Created by Universal Document Converter

చెప్పేవారిగా,తపించే ఆత్మలను శీతలంగా చేసేవారిగా, శాంతిగా మరియు ఆనందమూర్తిగా తయారుచేసే ఆత్మగా అయ్యారా? ఈ గుర్తుల యొక్క నషాలో ఉంటున్నారా? వీరినే బాబా సమానం అని అంటారు.

ఎలా అయితే సమయం సమీపంగా కనిపిస్తుందో అలాగే మీ స్థితి యొక్క సమీపత మరియు సమానత కనిపిస్తుందా? ఎలా అయితే ప్రపంచం వారు మీరు వినిపించిన రెండు సంవత్సరాల యొక్క సమయం కోసం ఎదురుచూస్తున్నారో అలాగే స్థాపన మరియు వినాశన కార్యం చేసే మీరు రెండు సంవత్సరాలలో మీ కార్యం మరియు మీ స్థితిని సంపన్నంగా చేసుకునే తయారీలో నిమగ్నమై ఉన్నారా? లేక తయారయ్యేవారు సోమరిగా మరియు నిరీక్షన చేసేవారు తీవ్రంగా ఉన్నారా? స్వయం ఏమిని భావిస్తున్నారు? చాలా హడావడిగా తయారవుతున్నారా లేక ఎలా అయితే ప్రపంచంవారు ఏది జరుగుతుందో చూద్దాం అని అంటున్నారో అలాగే తయారీకి నిమిత్తమైన మీరు కూడా ఏది జరుగుతుందో చూద్దాం అని ఆలోచించటంలేదు కదా? దీనినే సోమరితనం అని అంటారు. ఇప్పుడు ఇంత పెద్ద కార్యం చేసేటందుకు చాలా తయారీ చేయాలి ఏమి తయారీ చేయాలో తెలుసా? శంకరుని కార్యం చేయించాలా? శంకరుడు ఎప్పుడు వినాశనం చేస్తారు అని చూడటంలేదు కదా? వినాశజ్వాల ఎప్పుడు మరియు ఎలా ప్రజ్వలితం అయ్యింది? ఎవరు నిమిత్తంగా అయ్యారు? శంకరుడు నిమిత్తంగా అయ్యారా లేక యజ్ఞం రచించిన బాబా మరియు బ్రాహ్మణ పిల్లలు నిమిత్తంగా అయ్యారా? ఎప్పుడైతే స్థాపనాకార్యార్థం యజ్ఞం రచించారో స్థాపనతో పాటు యజ్ఞకుండం నుండి వినాశన జ్వాల కూడా ప్రజ్వలితం అయ్యింది కనుక వినాశనాన్ని ప్రజ్వలితం చేసినవారు ఎవరు అయ్యారు? బాబా మరియు వెనువెంట మీరు కూడా ఉన్నారు కదా? కనుక ప్రజ్వలితం చేసినవారిని సంపన్నం కూడా చేయాలి కదా లేక శంకరుడిని చేయాలా? శంకరుని సమానంగా జ్వాలారూపంగా అయ్యి ప్రజ్వలితం అయిన వినాశన జ్వాలను సంపన్నం చేయాలి. ఎప్పుడైనా ఏదైనా కార్యార్థం ఏదైనా అంటిస్తే అంటించిన తర్వాత మధ్యమధ్యలో అగ్నిని తీవ్రం చేస్తూ ఉంటారు మరి ఈ వినాశన జ్వాల ఎంత పెద్ద అగ్ని దీనిని కూడా సంపన్నంగా చేసేటందుకు నిమిత్తంగా అయిన ఆత్మలను తీవ్రం చేసేటందుకు కదిలిస్తూ ఉండాలి ఎలా కదిలించాలి? చేతితోనా లేదా కర్రతోనా? సంకల్పంతో ఈ వినాశి జ్వాలను తీవ్రం చేయాలి కనుక ఇలా జ్వాలారూపంగా అయ్యి వినాశన జ్వాలను తీవ్రం చేసేటువంటి సంకల్పం ప్రత్యక్షం అవుతుందా లేక ఇది మన పని కాదు అని అనుకుంటున్నారా? డ్రామానుసారం నిర్ణయమై ఉన్నప్పటికి నిమిత్తంగా అయిన ఆత్మలు పురుషార్ధం చేయాల్సే ఉంటుంది. ఈవిధంగా ఇప్పుడు ముక్తి మరియు జీవన్ముక్తి యొక్క ద్వారాలు తెరిచే బాధ్యత బాబాతో పాటు మీ అందరికీ కూడా ఉంది. ఈ వినాశనం అనేది సర్వాత్మల సర్వ మనోకామనలు పూర్తి చేయడానికి నిమిత్త సాధనం. ఈ సాధనం మీ సాధన ద్వారా పూర్తి అవుతుంది. ఇప్పుడు సర్వాత్మలకు కళ్యాణం జరగాలి అనే సంకల్పం ప్రత్యక్షం అవ్వాలి. తపించేటువంటి, దు:ఖీ మరియు అశాంతి ఆత్మలు వరదాత బాబా మరియు పిల్లల ద్వారా వరదానాన్ని పొంది శాంతిగా మరియు సుఖీగా అవ్వాలి మరియు ఇప్పుడిక ఇంటికి వెళ్ళిపోవాలి ఈ స్మృతి సమయం యొక్క సమీపతననుసరించి తీవ్రం అవ్వాలి ఎందుకంటే ఈ సంకల్పం ద్వారానే మరియు ఈ స్మృతి ద్వారానే వినాశన జ్వాల పెరుగుతుంది మరియు సర్వులకు కళ్యాణం జరుగుతుంది.


Created by Universal Document Converter

ఇప్పుడు ఎంతగా బేహద్ విశాల రూపం యొక్క సేవ తీవ్రంగా చేస్తూ ఉంటారో అంతగానే బేహద్ ఉపరామ్ వృత్తి తీవ్రంగా ఉండాలి. మీ యొక్క బేహద్ ఉపరామ్‌వృత్తి లేదా వైరాగ్యవృత్తి ద్వారా విశ్వాత్మలకు కూడా అల్పకాలికంగా వైరాగ్యం వస్తుంది వారి నుండి నోటి నుండి వైరాగ్యం ఉత్పన్నం చేస్తారు ఇలా వైరాగ్యం తర్వాతే సమాప్తి అవుతుంది. మాలో బేహద్‌వైరాగ్యవృత్తి ఉంటుందా? అని స్వయాన్ని అడగండి. అకర్త, సంబంధ,సంపర్కంలో ఉంటూ కర్మాతీతం అని ఏదైతే మహిమ ఉందో మరి ఆ స్థితి ఉంటుందా? ఏ తగుల్పాటు ఉండకూడదు మరియు సేవ కూడా తగుల్పాటుగా ఉండకూడదు కానీ నిమిత్తభావంతో ఉండాలి దీని ద్వారానే కర్మాతీతంగా అవుతారు. ఇప్పుడు మీ కార్యాన్ని సర్దుకోవటం ప్రారంభించండి. ఎప్పుడైతే ఇప్పటి నుండి సర్దుకోవటం ప్రారంభిస్తారో అప్పుడే తొందరగా సంపన్నం చేయగలరు. సర్దుకోవటంలోనే సమయం పడుతుంది. ఎప్పుడైనా ఏదైనా కార్యం లేదా దుకాణం సర్దుకోవటం ప్రారంభిస్తే ఏమి చేస్తారు? వాటిని అమ్మకానికి పెడతారు. బోర్డ్ వ్రాసి పెడితే ఆ సామానులు తొందరగా అయిపోతాయి మరియు ఇక్కడ కూడా ఏమి చేయాలి? ఇది కూడా అమ్మకానికి ఉంది కదా త్వరత్వరగా సందేశం అందించాలి. ఎవరు కావాలంటే వారు కొనుక్కోండి అని సందేశం ఇవ్వాలి లేదంటే నింద ఉండి పోతుంది. ఇప్పుడు ఏం చేయాలి? కార్యాన్ని సర్దుకోవటం అంటే స్వయం యొక్క తగుల్పాటుని సర్దుకోవటం. స్వయాన్ని అన్ని వైపుల నుండి మలుచుకుని ఎవరెడిగా చేసుకుంటే మీరు ఎవరెడి అవ్వటం ద్వారా వినాశనం రెడి అయిపోతుంది.ఇప్పుడు అగ్నిని వెలిగించేవారే శీతలంగా అయ్యి కూర్చుంటే అగ్ని ఏమౌతుంది? అగ్ని మధ్యలో ఉండిపోతుంది కదా? అందువలన ఇప్పుడు జ్వాలారూపంగా అయ్యి స్వయం ఎవరెడిగా అయ్యే శక్తిశాలి సంకల్పంతో వినాశన జ్వాలను పెంచండి. ఎలా అయితే దు:ఖీ ఆత్మల మనస్సు నుండి ఇప్పుడు వినాశనం అవ్వాలి అనే మాట ప్రారంభం అయ్యిందో అలాగే విశ్వకళ్యాణకారి ఆత్మలైన మీ మనస్సు నుండి ఇప్పుడు తొందరగా సర్వులకు కళ్యాణం జరగాలి అనే సంకల్పం రావాలి అప్పుడే సమాప్తి అవుతుంది. అర్ధమైందా?

పాలన అయితే చేసారు ఇప్పుడు కళ్యాణకారి అవ్వండి మరియు అందరిని ముక్తి చేయండి. వినాశనకారులకు కళ్యాణకారి ఆత్మల సహయోగం కావాలి. వారికి సంకల్ప సైగ కావాలి. ఎప్పటి వరకు మీరు జ్వాలారూపంగా అవ్వరో అప్పటి వరకు సైగ చేయలేరు అందువలన ఇప్పుడు స్వయం యొక్క తయారీతో పాటు విశ్వ పరివర్తనకు కూడా తయారవ్వండి. ఇది మీ యొక్క అంతిమ కర్తవ్యం ఎందుకంటే ఇదే శక్తి స్వరూపం యొక్క కర్తవ్యం. స్వయం భయపడటం లేదు కదా? వినాశనం అవుతుందా లేక లేదా ఏమౌతుంది మరియు ఎలా అవుతుంది? అని ఇలా అనుకోవడానికి బదులు అది మా ద్వారానే జరుగుతుంది అని అనుకోండి. ఇది తెలుసుకుని ఇప్పుడు స్వయాన్ని శక్తి స్వరూపంగా చేసుకోండి. స్వయాన్ని లైట్‌హౌస్‌గా మరియు పవర్‌హౌస్‌గా చేసుకోండి. మంచిది. మీరు ప్రతి విషయయిలో నిశ్చయబుద్ధియే కదా?

**ఇలా సదా అచంచలంగా, అఢోల్‌గా, నిర్భయంగా, శుద్ధ సంకల్పంతో స్థితులై ఉండేవారికి, సంకల్ప సిద్ధిని పొందేవారికి, సదా సర్వ కర్మబంధనాల నుండి ముక్తులకు, కర్మాతీత స్థితిలో స్థితులై ఉండేవారికి మరియు బాప్‌దాదా యొక్క శ్రేష్ఠ కార్యంలో సహయోగి ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

Created by Universal Document Converter

# పరిశీలించేశక్తి ద్వారా మహారథీ యొక్క పరిశీలన ......6-2-74

మాయా మరియు ప్రకృతి యొక్క సర్వ విఘ్నాల నుండి దాటించే విఘ్నవినాశకుడు, అష్టశక్తుల యొక్క వరదానాన్ని ఇచ్చే శక్తిదాత,తనదంతా పిల్లలకు సమర్పితం చేసేటువంటి సర్వస్వత్యాగి మరియు నిష్కామ ఆత్మిక సేవాధారి శివబాబా మాట్లాడుతున్నారు -

ఎలా అయితే బాబాని ఆహ్వానిస్తున్నారో అంటే సర్వశక్తివంతుడిని ఆహ్వానిస్తున్నారో అలాగే మీలో ఏ సమయంలో ఏ శక్తి యొక్క అవసరం ఉంటుందో ఆ శక్తిని ఆహ్వానిస్తున్నారా? అంటే లోపల ఇమిడి ఉన్న శక్తిని స్వరూపంలోకి తీసుకువస్తున్నారా? ఎలా అయితే బాబాని అవ్యక్తం నుండి వ్యక్తంలోకి తీసుకువస్తున్నారో అలాగే ప్రతి శక్తిని కార్యంలో వ్యక్తం చేయగలుగుతున్నారా? ఎందుకంటే ఇప్పుడు సర్వశక్తులను వ్యక్తం చేసేటువంటి మరియు ప్రసిద్ధం చేసేటువంటి సమయం.ఎప్పుడైతే ప్రసిద్ధం అవుతుందో అప్పుడే శక్తిసేన యొక్క విజయీ నినాదము ప్రసిద్ధం అవుతుంది. దీనిలో సఫలతకు ముఖ్య ఆధారం - పరిశీలనాశక్తి. పరిశీలనాశక్తి ఉన్నప్పుడే ఇతర శక్తుల నుండి కార్యం చేయించుకోగలుగుతారు.పరిశీలనాశక్తి తక్కువగా ఉన్న కారణంగా మరియు శక్తులను యుక్తీయుక్తంగా కార్యంలోకి తీసుకురాని కారణంగా సదా సఫలతామూర్తిగా కాలేకపోతున్నారు.అష్టశక్తులు ఇప్పుడు ప్రత్యక్షరూపంలో కనిపించాలి. మహావీరుల గుర్తు ఇదే - అష్టశక్తులు ప్రతి సమయం ప్రత్యక్ష రూపంలో కనిపిస్తాయి. అటువంటి ఆత్మలే అష్టరత్నాలలోకి వస్తారు.

పురుషార్థంలో తేడా ద్వారా మహారథీ స్థితిలో ఉన్నారా లేక గుఱ్ఱపుసవారీ స్థితిలో ఉన్నారా? అనేది పరిశీలించవచ్చు.విశేషమైన తేడా ఏమిటంటే - మహారథీగా ఉండేవారు ఏ సమస్య అయినా లేదా వచ్చే పరీక్షను మొదటే గ్రహిస్తారు, విఘ్నాలను మొదటే గ్రహించిన కారణంగా ఆ తుఫాను లేదా సమస్యను ఎదురుగా రానివ్వరు.ఈరోజుల్లో విజ్ఞానం యొక్క పరిశుద్ధమైన రూపం ఏమిటి? దూరం నుండే మొదటే తెలుస్తుంది. మొదటే తెలిసిన కారణంగా రక్షణా సాధనాలు ఏర్పాటు చేస్తున్నారు. రావటం మరియు దానితో యుద్ధం చేసి విజయం పొందటం దీనిలో కూడా సమయం పడుతుంది కదా? ఎలా అయితే ఈరోజుల్లో విజ్ఞానం యొక్క ఆవిష్కరణలు పరిశుద్ధం అవుతూ ఉన్నాయో అలాగే మహారథీల పురుషార్థం కూడా పరిశుద్ధం అవ్వాలి. విఘ్నం రావటం మరియు ఒక సెకనులో వెళ్ళిపోవటం ఇది కూడా మహారథీల స్థితి కాదు. మహారథీలు అసలు విఘ్నాన్ని రానివ్వరు అంటే ఒక సెకను కూడా దానిలో వ్యర్థం చేయరు. నిరంతర యోగి అంటున్నారు అంటే నిరంతరం అంటే అర్ధం ఏమిటి? ఒక సెకను యొక్క తేడా కూడా ఉండకూడదు. ఒకవేళ మాయ వచ్చింది మరియు దానిని తొలగించుకోవటంలోనే నిమగ్నమై ఉంటే నిరంతరం ఆ సంలగ్నతలోనే నిమగ్నమై ఉంటే దానిలో తేడా వస్తుంది కదా? మహారథీ అంటే ఇటువంటి మహాన్ పురుషార్థం చేసేవారు. దూరం నుండే పారద్రోలే పురుషార్థమే మహారథీల గుర్తు. రోజు రోజుకి మీరు కూడా ఏదోక విఘ్నం రానున్నది అని అనుభవం చేసుకుంటారు. ఏదో జరగనున్నది అని బుద్ధిలో సంకల్పం వస్తుంది. ఎంతెంతగా యోగయుక్తంగా మరియు యుక్తీయుక్తంగా అవుతూ ఉంటారో వారికి అంతగానే రానున్న విఘ్నం స్పష్టంగా కనిపిస్తుంది. ఇటువంటి దర్పణం తయారైపోతుంది.


Created by Universal Document Converter

సమర్పణ మరియు సర్వస్వత్యాగం అని దేనిని అంటారు? వికారాల యొక్క సర్వ వంశాన్ని కూడా త్యాగం చేయాలి. పెద్ద రూపంలో అయితే వికారాలను త్యాగం చేయగలుగుతున్నారు కానీ వికారాల వంశం చాలా సూక్ష్మమైనది. వాటిని వంశ సహితంగా త్యాగం చేసేవారే మహారథీ అంటే సర్వస్వత్యాగి అవుతారు. ఎప్పుడైతే ఇక్కడ వంశ సహితంగా అన్ని వికారాలను త్యాగం చేస్తారో అంతగా అక్కడ 21 జన్మలు వంశ సహితంగా నిర్విఘ్న మరియు నిర్వికారి వంశావళి నడుస్తుంది.అర్ధకల్పం దేవవంశం నడుస్తుంది మరియు అర్ధకల్పం వికారాల యొక్క శూద్రవంశం కూడా పెరిగిపోతూ ఉంటుంది.ఈ వంశాన్ని సమాప్తి చేసుకునేవారే 21 వంశాలు దైవీ రాజ్యభాగ్యాన్ని పొందుతారు.ఒకవేళ వంశాన్ని త్యాగం చేసే సమయంలో కొద్దిగా అయినా లోపం ఉండిపోతే అక్కడ 21 వంశంలో కొద్దిగా లోపం ఉండిపోతుంది. మహారథీ యొక్క గుర్తు ఇదే - సర్వస్వం ఎప్పుడైతే అర్పణ చేసారో దానిలో తనువు, మనస్సు, ధనం,సంబంధం మరియు సంపర్కం అన్నీ సమర్పణ చేసారు కదా? ఒకవేళ సమయం అయినా మీ పట్ల ఉపయోగించుకున్నారు మరియు బాబా స్మృతిలో లేదా బాబా కర్తవ్యంలో ఉపయోగించుకోలేదు అంటే ఎంత సమయం స్వయం పట్ల ఉపయోగించుకున్నారో అంత సమయం కట్ అయిపోతుంది.

ఎలా అయితే భక్తి మార్గంలో కూడా దానం చేసిన వస్తువు స్వయం పట్ల ఉపయోగించుకోరు ఇది కూడా లెక్కల ఖాతా. స్వయం యొక్క బలహీనతల పట్ల లేదా స్వయం యొక్క పురుషార్ధం పట్ల వస్తువు ఉపయోగించటం అనేది తాకట్టు వస్తువులో నాది అనేది కలపటం.ఇటువంటి లోతైన పురుషార్ధం మహారథీలకు గుర్తు. మహారథీలు ఇప్పుడు స్వయానికి సంబంధించినవి అన్నీ విశ్వకళ్యాణంలో ఉపయోగించాలి అప్పుడే మహాదాని మరియు వరదాని అని అంటారు. ఎలా అయితే లైట్‌హౌస్ యొక్క ప్రభావం దూరం నుండే కనిపిస్తుంది మరియు అది నలువైపుల వ్యాపిస్తుందో అలాగే మహారథీల స్థితి యొక్క ప్రభావం కూడా ఆవిధంగా ఉంటుంది కానీ కార్యవ్యవహారంలో ఎవరైతే అనుభవీగా ఉంటారో వారి ప్రభావం వారి ముఖం మరియు నడవడిక ద్వారా తెలిసిపోతుంది. ఇప్పుడు మహారథీలు మరియు మహావీరుల ప్రభావం ఈవిధంగా పడాలి. ముఖం ద్వారానే తెలివి యొక్క అనుభవం అవుతుంది ఇప్పుడు ఈ గుర్తుల ద్వారానే మా నెంబర్ ఎక్కడ ఉంటుంది? అనేది అర్ధం చేసుకోండి. మంచిది.

# సదా సహయోగి మరియు సహజయోగిగా అవ్వండి.....20-2-74

అవ్యక్త బాప్‌దాదా యొక్క గదిలో మధువనం నివాసీయులతో మధుర సంభాషణ చేస్తూ పాండవపతి శివబాబా తెలియచేసిన మధుర మహావాక్యాలు -

ఎలా అయితే బాబా యొక్క మహిమ ఉందో అలా బాబా యొక్క కర్తవ్యంలో సదా సహయోగి మరియు బాబాతో సదా స్నేహిగా ఉంటారో అటువంటి శ్రేష్టాత్మలకు కూడా మహిమ జరుగుతుంది. సదా సహయోగి అంటే ప్రతి సంకల్పం మరియు ప్రతి శ్వాస బాబా కర్తవ్యం పట్ల ఉపయోగిస్తున్నారో అలాగే సదా సహయోగిగా మరియు సహజయోగిగా ఉంటున్నారా? విశేషంగా వరదాన భూమి యొక్క నివాసి అయిన కారణంగా పురుషార్థంతో పాటు వెనువెంట అనేక

Created by Universal Document Converter

రకాలైన సహయోగాలు ప్రాప్తిస్తాయి.వృత్తి మరియు స్మృతి ఈ రెండు పురుషార్ధంలో ముందుకి వెళ్ళటంలో సహయోగి అవుతాయి. స్మృతి అనేది సాంగత్యంతో తయారవుతుంది మరియు వృత్తి వాతావరణం లేదా వాయుమండలంతో తయారవుతుంది. ఎలా అయితే స్థూలధనం సంపాదించేవారు రోజంతా ఆ సంపాదనలోనే ఉంటారు కనుక వారికి ఆ సాంగత్యం యొక్క ప్రభావం ఎంతగా పడుతుంది అంటే వారికి కలలో కూడా అదే స్మృతి ఉంటుంది. మీకు కూడా అమృతవేళ నుండి రాత్రి వరకు రోజంతా ఇదే శ్రేష్ఠ సాంగత్యం, శుద్ధ వాతావరణం మరియు శాంతి వాయుమండలం ఉంటుంది. ఎప్పుడైతే సాంగత్యం మరియు వాతావరణం రెండు శ్రేష్ఠంగా ఉంటాయో స్మృతి మరియు వృత్తి సహజంగానే శ్రేష్ఠంగా అవుతాయి. డ్రామాలో ఎప్పుడైతే స్వర్ణిమ అవకాశం లభిస్తుందో అంతగా దాని లాభాన్ని తీసుకుంటున్నారా?

బయట ఉండేవారు మురికిలో కమలం. మీకైతే కమలం కంటే శ్రేష్టమైనది, ఆత్మికమైన ఆత్మ మరియు గులాబీగా అయ్యే అవకాశం ఉంది. గులాబి పుష్పం పూజకు పనికి వస్తుంది అంటే దానిని దేవతలకు అర్పితం చేస్తారు. కమలపుష్పం యొక్క విశేషతను మహిమ చేస్తారు కానీ దానిని దేవతలకు అర్పితం చేయరు.మీరందరు బాబా ముందు అర్పితమైన గులాబీలు. ఎలా అయితే గులాబి యొక్క సువాసన వాయుమండలంటో వ్యాపిస్తుందో అలాగే మీరందరు కూడా నలువైపుల మీ ఆత్మీయత యొక్క సువాసనను వ్యాపింపచేసేవారే కదా? ఎటువంటి పేరుయో అటువంటి పని, ఎటువంటి స్థానమో అటువంటి స్థితి, ఎటువంటి వాతావరణమో అటువంటి వృత్తి, ఎటువంటి సాంగత్యమో అటువంటి స్మృతి ఉంటుందా? దీనిలో సోమరితనం ఎందుకు ఉంటుంది? కారణమేమిటంటే, ఎలా అయితే బాబాని గ్రహించకపోతే ప్రాప్తి కూడా లేదు అలాగే మీకు లభించిన శ్రేష్ఠభాగ్యాన్ని గ్రహించటంలేదు. కనుక సోమరితనానికి కారణం, జ్ఞానం యొక్క లోపం మరియు గ్రహింపు యొక్క లోపం అందువలన ఇప్పుడు సమయం యొక్క సమీపతననుసరించి సంపూర్ణ జ్ఞానస్వరూపంగా అవ్వండి అప్పుడే జ్ఞానం యొక్క ఫలాన్ని అనుభవం చేసుకోగలరు. అర్ధమైందా!

పాండవుల కోట ప్రసిద్ధమైనది. కోటను గట్టిగా తయారుచేయటం ఇదే పాండవుల కర్తవ్యం. స్వయం గట్టిగా అయితే కోట కూడా గట్టిగా అవుతుంది. కోటకు గోడ ఏమిటి? స్వయమే గోడ. గోడ మధ్యలో ఒక ఇటుక లేదా రాడు అయినా కదిలితే మరియు గోడలో ఏదైనా పగులు వస్తే మొత్తం గోడ అంతా బలహీనం అయిపోతుంది. మాయా తుఫానులు మరియు మాయా భూకంపాలు పునాదిని చలింపచేయటంలేదు కదా లేదా పగలటం లేదు కదా? కోట గట్టిగా ఉంది కదా? విశ్వం పై ప్రభావం వేయగలుగుతున్నప్పుడు సమీపంగా ఉన్నవారిపై ప్రభావం వేయలేరా? ఎంత సహజయోగిగా అవ్వాలంటే మిమ్మల్ని చూస్తూనే ఇతరులకు యోగం జోడింపబడాలి. ఒక ఘడియ యొక్క అహంకారం రోజంతటి ఆత్మీయతను పోగొడుతుంది. దీనిని వెంటనే తొలగించుకోవాలి. పురుషులకు ఈ అహంకారమనేది జన్మసిద్ధ అధికారమా? అవ్వటం అయితే అందరు ఆత్మలే కదా! నేను ఆత్మ అనుకున్నప్పుడే స్నేహం కూడా ఉత్పన్నం అవుతుంది కదా! అందరు సోదరులు అనే దృష్టిలో అహంకారం ఉండదు. ఇది కలియుగీ జన్మసిద్ధ అధికారం, ఈశ్వరీయ అధికారం కాదు. అన్నయ్య, అక్కయ్యగా కూడా చూడకండి దీని ద్వారా కూడా ప్రమాదం జరుగుతుంది అందువలనే సదా ఆత్మనే చూడండి, కనుకనే ఈ దృష్టి


Created by Universal Document Converter

యొక్క అభ్యాసాన్ని చేయిస్తున్నారు. నేనుపురుషుడిని ఈ స్మృతితో పాండవులు చనిపోయారు. శరీరంతో చనిపోవటం అంటే ఏమిటి? శరీర స్మృతితో చనిపోవటం. పాండవులకే అందరు చనిపోయారు అనే మహిమ ఉంది. బంగారాన్ని కాలిస్తే బంగారంగానే ఉంటుంది కానీ దాని రూపం మారిపోతుంది అలాగే ఇక్కడ కూడా చనిపోయారు అంటే పరివర్తన అయ్యారు అందువలన ఈ అహంకారం కూడా సమాప్తి అయిపోవాలి. మంచిది.

# విఘ్నవినాశకులై అంగదుని సమానంగా మాయపై విజయాన్ని పొందండి .... 15-4-74

**విఘ్నవినాశకుడు, విశ్వపాలకుడు, మాయపై విజయాన్ని ప్రాప్తింప చేసి ఉత్సాహ ఉల్లాసాలను పెంచే శివబాబా అన్నారు –**

అందరూ ఉన్నతి వైపుకి వెళ్తున్నారా? ఎక్కేకళకి గుర్తు ఏమిటో, తెలుసా? సదా సంలగ్నతలో నిమగ్నం మరియు విఘ్నవినాశకులు ఈ రెండు గుర్తులు అనుభవం అవుతున్నాయా? లేక విఘ్నవినాశకులుగా అవ్వడానికి బదులు విఘ్నాలను చూసి మీ స్థితి నుండి క్రిందకి వచ్చేస్తున్నారా? వచ్చినటువంటి తుఫానులు మీ బుద్ధిలో తుఫానుని ఉత్పన్నం చేయటం లేదు కదా? ఎవరి ద్వారానైనా మీకు కానుక లభిస్తే ఆ సమయంలో బుద్ధిలో ఎటువంటి అలజడి ఉండదు కదా, ఉల్లాసం ఉంటుంది. అదేవిధంగా వచ్చిన తుఫానులు ఉల్లాసాన్ని పెంచుతున్నాయా లేక అలజడిని పెంచుతున్నాయా? తుఫానుని తుఫానుగా భావిస్తే అలజడి ఉంటుంది కానీ తుఫానుని కానుకగా భావించారు లేదా అనుభవం చేసుకున్నారంటే వాటి ద్వారా ఉల్లాసం మరియు ధైర్యం అధికంగా పెరుగుతాయి. ఇదే వృద్ధికళకు గుర్తు. భయపడడానికి బదులు లోతులకి వెళ్ళి అనుభవాలు అనే క్రొత్త క్రొత్త రత్నాలను ఈ పరీక్షలనే సముద్రం నుండి పొందుతారు మరయితే ఇలా అనుభవం చేసుకుంటున్నారా? ఇలా జరుగుతుంది ఏమిటి? ఎందుకు జరుగుతుంది, ఇలా అయితే ఎలా నడిచేది? ఇలాంటి సంకల్పాలు నడవడాన్నే అలజడి అని అంటారు. అలజడిలో రత్నాలు దాగి ఉన్నాయి. పై పై నుండి అంటే బాహ్యర్ముఖత యొక్క దృష్టి మరియు బుద్ధి ద్వారా చూడటం వలన అలజడియే కనిపిస్తుంది లేదా అనుభవం అవుతుంది. కానీ వచ్చినటువంటి ఆ విషయాలను అంతర్ముఖి దృష్టి మరియు బుద్ధి ద్వారా చూడటం వలన అనేక రకాల జ్ఞాన రత్నాలు అంటే పాయింట్స్ లభిస్తాయి.

ఒకవేళ ఏ విషయాన్ని అయినా వినినా లేదా చూసినా ఆశ్చర్యం అనిపిస్తే అది కూడా అంతిమ స్థితి కాదు. డ్రామానుసారం జరిగినా కానీ ఇలా అయితే జరగకూడదే అనే సంకల్పాలు ఉత్పన్నం అయితే దానిని కూడా అలజడి యొక్క రూపం అని అంటారు. ఏదైతే జరిగిందో అది జరగవలసిందే. ఇప్పటి వరకు కూడా ఎందుకు, ఏమిటి అనే ప్రశ్నలు ఉన్నాయంటే అలజడి ఉన్నట్లే అర్థం. విఘ్నం రావటం తప్పనిసరి, రావటం అనేది ఎంత తప్పనిసరియో అంతగా ఈ విషయాన్ని బుద్ధిలో ఉంచుకుంటే అంతగా అటువంటి మహారథీలు హర్షితంగా ఉంటారు. క్రొత్తదేమీ కాదు – ఇదే అంతిమ స్థితి. ఒకవేళ ఎవరైనా అలజడికర పని చేస్తున్నా లేదా అటువంటి పాత్రను అభినయిస్తున్నా సముద్రం వలె పై పైకి అలజడి కనిపించినా కానీ అంటే కర్మేంద్రియాలు


Created by Universal Document Converter

అలజడిలోకి వస్తున్నా కానీ స్థితి మాత్రం క్రొత్తదేమీ లేదు అనేవిధంగా ఉండాలి. స్థూల సముద్రం రెండు రూపాలను చూపిస్తున్నప్పుడు మాస్టర్ జ్ఞానసాగరులు ఆవిధంగా చూపించలేరా? ప్రకృతి పురుషుని నుండి కాపీ చేసింది. మీరయితే పురుషోత్తములు. ప్రకృతి తన లక్షణాలను చూపగలుగుతున్నప్పుడు పురుషోత్తములు చూపించలేరా?

ఇప్పుడు సమయం ఎటువైపుకి వెళ్తుందో తెలుసా? అతి వైపుకి వెళ్తుంది. అన్ని వైపుల అతి కనిపిస్తుంది. అంతిమానికి గుర్తు - అతి. ప్రకృతి ఏవిధంగా అయితే సమాప్తి వైపుకి అతిలోకి వెళ్తుందో అదేవిధంగా సంపన్నంగా అయ్యే ఆత్మల ఎదురుగా పరీక్షలు లేదా విఘ్నాలు కూడా అతిగా వస్తాయి. మొదట్లో ఇవి లేవు, ఇప్పుడు ఎందుకు వస్తున్నాయి అని ఆశ్చర్యపడనవసరం లేదు. అంతిమ పేపర్‌లో ఆశ్చర్యకరవిషయాలే ప్రశ్నలుగా వస్తాయి. అప్పుడే పాస్ లేదా ఫెయిల్ అవుతారు. వద్దనుకున్నా కానీ బుద్ధిలో ప్రశ్నలు ఉదయించకూడదు. ఇదే పేపర్ మరియు ఒక్క సెకను యొక్క పేపర్. ఎందుకు? అనే ప్రశ్న చంద్రవంశీ వరుసలోకి పంపేస్తుంది. మొదట సూర్యవంశీయుల రాజ్యం ఉంటుంది కదా? చంద్రవంశీయులది తర్వాత నెంబరు. కనుక అటువంటి వారికి రాజ్య సింహాసనాధికారిగా అయ్యే వరుసలో నెంబరు వస్తుంది. అందువలన ఏకీరస స్థితిలో స్థితులయ్యే అభ్యాసం నిరంతరం ఉండాలి. సమస్య అనే ఆసనాన్ని సంభాళించుకోవటంలో నిమగ్నం కాకూడదు. ఆసనంపై కూర్చుని సమస్యను ఎదుర్కోవాలి. ఇప్పుడు సమస్య అనేది మీ ఆసనాన్ని స్మృతి ఇప్పిస్తుంది. విఘ్నం వస్తే విశేషంగా యోగం చేస్తారు మరియు భట్టీ పెట్టుకుంటారు కదా? అంటే శత్రువు శస్త్రం యొక్క స్మృతి ఇప్పిస్తున్నాడు కానీ స్వతహా మరియు సదా స్మృతి ఉండటం లేదు అని అర్థం అవుతుంది. నిరంతర యోగులా లేక మధ్యమధ్యలో ఖాళీ వచ్చే యోగులా? బిరుదు అయితే నిరంతర యోగి అనే కదా! శూలం నుండి ముల్లుగా అవ్వటం అనేది కూడా అంతిమ స్థితి కాదు. ముల్లు గ్రుచ్చుకున్న తర్వాత తీయటం ఇది కూడా అంతిమ స్థితి కాదు. ఆ ముల్లుని కూడా మీ సంపూర్ణ స్థితి ద్వారా సమాప్తి చేసుకోవాలి - ఇది అంతిమ స్థితి. ఇటువంటి లక్ష్యాన్ని పెట్టుకుని మీ స్థితి వృద్ధికళ వైపుకి తీసుకెళ్ళి పెంచుకుంటూ నడవండి. పెద్ద విషయాన్ని చిన్నదిగా అనుభవం చేసుకోవాలి, ఈ స్థితికి మహారథీలు నెంబరువారీగా శక్తిననుసరించి చేరుకున్నారు. కానీ ఇప్పుడు అంశం మరియు వంశం కూడా సమాప్తి అయిపోయే స్థితి వరకు చేరుకోవాలి.

మీరందరు కూడా ధైర్యం, ఉల్లాసం మరియు సదా సర్వుల సహయోగిగా ఉంటూ నడుస్తున్నారు కదా? కలియుగి ప్రపంచాన్ని సమాప్తి చేసేటందుకు లేదా పరివర్తన చేసేటందుకు, మాయకు వీడ్కోలు ఇచ్చేటందుకు సంఘటనగా చుట్టుముట్టారు కదా? గట్టిగా చుట్టుముట్టారా లేక మధ్య మధ్యలో ఎవరైనా ఢీలా అవుతున్నారా లేదా అలసిపోతున్నారా లేదా నడుస్తూ నడుస్తూ ఆగిపోవటం లేదు కదా? ముందుకి వెళ్ళకుండా, వెనక్కి వెళ్ళకుండా ఎక్కడి వాళ్ళు అక్కడే ఉండిపోయే పాఠాన్ని పక్కా చేయటం లేదు కదా? సమయం తోస్తే ముందుకి వెళ్తాం అని అనుకుంటూ ఎక్కడి వాళ్ళు అక్కడే ఉండిపోవటం లేదు కదా? ఏదోక రకమైన తోడు కోసం వేచి చూస్తూ నిలబడి ఉండిపోవటం లేదు కదా? ఇటువంటి స్థితి గలవారిని ఏమంటారు? దీనినే అంగదుని స్థితి అని అనుకోవటం లేదు కదా? ఒకవేళ ఈవిధంగా ఆగిపోతే చివర్లో వచ్చిన వారు ముందుకి వెళ్ళిపోతారు. పర్వతాలపై ఎప్పుడైనా మంచు అడ్డుగా పడి గడ్డకట్టేస్తే మార్గం మూసుకుపోతుంది అప్పుడు ఆ మంచుని కరిగించి అడ్డుని తొలగించడానికి ప్రయత్నిస్తారు కదా!


Created by Universal Document Converter

అదేవిధంగా ఇక్కడ కూడా మంచు వలె గడ్డకట్టేస్తే యోగాగ్ని తక్కువగా ఉన్నట్లు. యోగాగ్నిని పెంచితే మార్గం స్పష్టం అవుతుంది. బాబా ద్వారా లభించిన ధైర్యోల్లాసాలను పెంచే పాయింట్లను బుద్ధిలో త్రిప్పుకుంటూ ఉండండి. అప్పుడు మార్గం స్పష్టమౌతుంది. ఇప్పటి వరకు ఉన్న ఫలితాన్ని బట్టి ఈవిధంగా సగమే నడుస్తున్నారు. అందువలన దీని కంటే ముందుకి వెళ్ళండి. ఈ ఫలితం పురుషోత్తమ ఆత్మలకు మంచిగా అనిపిస్తుందా? అందువలన పురుషార్ధం యొక్క వేగంలో అంగదునిగా అవ్వకండి మాయతో ఓడిపోకుండా విజయీ అయ్యేటందుకు అంగదునిగా అవ్వండి.

మంచిది, ఉన్నతోన్నతమైన తండ్రి ద్వారా పాలన పొందేవారికి, విశ్వాన్ని పాలన చేసేవారికి, విష్ణుకులం యొక్క శ్రేష్టాత్మలకు, ప్రకృతిని పరివర్తన చేసే పురుషోత్తమ ఆత్మలకు, విశ్వం ముందు సాక్షాత్తు మూర్తులుగా ప్రసిద్ధం అయ్యే ఆత్మలకు, ఒక్క బాబా తప్ప మరెవ్వరులేరు అనే సంలగ్నతలో నిమగ్నం అయ్యే ఆత్మలకు, యోగి ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు గుడ్‌మార్నింగ్.

# ఇప్పుడు త్రిమూర్తి లైట్స్ యొక్క సాక్షాత్కారమూర్తిగా అయ్యే తేది నిర్ణయించండి......24-4-74

ఒక సెకనులో జన్మసిద్ధ ఈశ్వరీయ అధికారం ఇచ్చేటువంటి, నిరాశావాదులను ఆశావాదులుగా చేసేవారికి మరియు సర్వాత్మలకు ఆశీర్వాదాలు ఇచ్చేటువంటి త్రిమూర్తి శివబాబా మాట్లాడుతున్నారు -

ఈరోజు ఈ సంఘటన యొక్క ఏ విశేషత బాప్‌దాదా చూస్తున్నారు? ప్రతి ఒక్కరు మీ విశేషతను తెలుసుకుంటున్నారా? త్రిమూర్తి బాబా త్రిమూర్తి వంశావళి ప్రతి ఒక్కరిలో ఈరోజు మూడు లైట్స్ చూస్తున్నారు. మూడు లైట్స్ తమ వైపు ఆకర్షితం చేసేవిగా ఉన్నాయా లేక నెంబర్‌వారీగా ఉన్నాయా? అని. ఎప్పుడైతే మూడు లైట్స్ మెరుస్తూ కనిపిస్తాయో అప్పుడే అందరికి సాక్షాత్కారం చేయించగలరు.పవిత్రత యొక్క లైట్, సత్వప్రధాన దివ్యదృష్టి యొక్క లైట్ మరియు మస్తకమణి యొక్క లైట్ ఈ మూడు సంపూర్ణంగా చేసేటందుకు ముఖ్య విషయాలు. స్వయాన్ని అడగండి - సదా సత్వప్రధాన ఆత్మికదృష్టి, సదా ప్రతి సంకల్పం, ప్రతి మాట, ప్రతి కర్మలో పవిత్రత యొక్క మెరుపు ఎంత వరకు వచ్చింది? అని. సదా స్మృతి స్వరూపంగా అయ్యారా? ఒకవేళ మీలో ఒక విషయం లోపం ఉన్నా త్రిమూర్తి లైట్స్ యొక్క సాక్షాత్కారం చేయించలేరు. ఈ పవిత్రతయే అన్నింటికంటే శ్రేష్టమైనది మరియు సహజ ప్రచార సాధనం. ఇదే అంతిమ ప్రచార రూపం. ఇతర ఏ ఆత్మలు ఈ ప్రచారం చేయలేరు. విశ్వపరివర్తనా కార్యంలో అన్నింటికంటే శక్తివంతమైన ప్రచార సాధనం విశేషాత్మలైన మీకు ఇదే మరి ఇలాంటి ప్రచారం చేస్తున్నారా లేక ఏదైనా ప్లాన్ తయారుచేసారా లేదా ఏదైనా విచిత్ర సినిమా తయారుచేసారా? ఎలా అయితే ఈరోజుల్లో స్థూల సినిమా చూడటం ద్వారా ప్రజలు ప్రభావితం అవుతున్నారో అలాగే మీ అందరి మస్తకం మరియు నయనాలు విచిత్ర అనుభవం చేయించేటువంటి సినిమా చూపిస్తే వారు పరివర్తన అవ్వరా? ఎలా అయితే పరదా ఎదురుగా కూర్చోవటం ద్వారా పరదా వెనుక ఉన్న రకరకాలైన దృశ్యాలు కనిపిస్తాయో అలాగే మీ ఎదురుగా రాగానే అనేకరకాలైన దివ్యదృష్టి

Created by Universal Document Converter

కనిపిస్తుంది. ఇటువంటి రీల్ తయారుచేస్తున్నారా? ఈ పురుషార్థంలో నిమగ్నమై ఉన్నారా లేదా ఇప్పటి వరకు స్వయాన్ని సీట్‌పై సెట్ చేసుకోవటంలోనే నిమగ్నమై ఉన్నారా? ఈరోజుల్లో ప్రపంచంలో ఆత్మలకు ఎప్పుడు ఎవరి సంకల్పంలో లేని క్రొత్త విషయం కావాలి. అటువంటి కర్తవ్యం చూపించేటందుకు నిమిత్తంగా ఎవరు అవుతారు? మహారథీలు. ప్రతి ఒక్కరు స్వయాన్ని మహారథీగా భావిస్తున్నారు కదా? భవిష్యత్తులో సదా శ్రీలక్ష్మి, నారాయణునిగా అయ్యే ధైర్యం పెట్టుకుంటున్నారు కదా, చంద్రవంశంలోకి వెళ్ళేటందుకు ఎవరు చేయి ఎత్తటంలేదు అంటే అంటే సూర్యవంశీగా అయ్యేవారు మహారథీలు అయ్యారు కదా? ఎప్పుడైతే మహారథీలందరు ఇటువంటి మహాన్ కార్యం చేసేటందుకు నిమగ్నమైతే విశ్వపరివర్తనా కార్యం ఎంత సమయంలో జరుగుతుంది? మహారథీల సంఘటన సమయానుసారం జరుగుతూనే ఉంటుంది. ఇప్పటి సంఘటనలో కూడా జరిగిపోయిన సంఘటనల ప్రమాణంగా ప్లాన్ తయారుచేసారా లేక ప్రత్యక్ష ప్రభావం యొక్క తేదీ కూడా నిర్ణయిస్తారా? ఎలా అయితే ఇతర అన్ని విషయాల యొక్క ప్లాన్ మరియు తేదీ నిర్ణయిస్తున్నారోఅలాగే సంపూర్ణ సఫలత త్రిమూర్తి లైట్స్ యొక్క సాక్షాత్కారమూర్తిగా అయ్యేటువంటి ప్లాన్ మరియు తేదీ ఈసారి నిర్ణయిస్తారా లేదా దీని కొరకు ఇంకేదైనా మీటింగ్ ఉంటుందా? వైజ్ఞానికులు టైంబాంబ్ తయారు చేయగలుగుతున్నప్పుడు మీరు టైంబాంబ్స్ తయారుచేయలేరా? మీరు కేవలం బాంబ్స్ మాత్రమే తయారుచేస్తున్నారా? లేదా ప్రత్యక్షఫలం వచ్చేటందుకు ఇప్పుడు ఇంకా భూమి తయారుకాలేదు అని అనుకుంటున్నారా?

ఈరోజుల్లో భూమిని పరివర్తన చేయటం కూడా కష్టమైన విషయమేమీ కాదు. ఎటువంటి భూమిలో అయినా ఈరోజుల్లో విజ్ఞానం ఫలం ఇస్తుంది కదా? నిరాశావాదులను కూడా ఆశావాదులుగా చేస్తుంది కదా? మరి మాస్టర్ సర్వశక్తివంతులు, కిరీటం మరియు తిలకధారులు నిరాశావాదులను ఆశావాదులుగా చేయలేరా? అసంభవాన్ని సంభవం చేయటం ఈ ప్రతిజ్ఞ అనేది బ్రాహ్మణుల స్వధర్మం అంటే ధారణ కనుక స్వధర్మంలో స్థితులవ్వటం కష్టమా లేక సహజమా? ఏదైతే బోర్డ్ పెడుతున్నారో దానిపై ఏమి వ్రాస్తున్నారు? ఒక సెకనులో జన్మసిద్ధ అధికారం పొందండి అని అంటే తప్పకుండా ఒక సెకనులో ప్రాప్తింప చేసే ప్లాన్ ప్రత్యక్షంలో ఉన్నప్పుడే కదా వ్రాస్తారు కదా? అసంభవాన్ని సంభవం చేసే ప్రతిజ్ఞ చేస్తున్నారు కదా? ఇటువంటి వేగవంతమైన కర్తవ్యం ఎప్పటి నుండి ప్రారంభిస్తారు? బోర్డ్ క్రింద మరొక మాట కూడా వ్రాస్తారు - ఇప్పుడు లేకున్నా మరెప్పుడు లేదు అని. అయితే ఇప్పటి నుండే అవ్వాలి కదా? కనుక ఈ సంవత్సరంలో ఈవిధమైన అమూల్యమైన ప్లాన్ తయారుచేయండి. మొదట సాక్షాత్కారమూర్తిగా తయారయ్యారా? ఎందుకంటే భక్తిలో కూడా కొద్దిగా మూర్తి ఖండితం అయినా పూజకు లేదా మందిరంలో పెట్టడానికి కూడా యోగ్యంగా భావించరు మరియు దర్శనీయమూర్తిగా కూడా ఉండదు, ఈ నియమం ఉంది. డ్రామా అనే పరదా తేరుచుకునేసరికి మూర్తి సంపన్నంగా కాకపోతే ఇది శోభిస్తుందా? శృంగారాలలో కూడా 16 శృంగారాలు ప్రసిద్ధమైనవి మరి అలా సంపూర్ణంగా 16 కళా సంపన్నంగా అయ్యారా? లేదా ఏ సమయంలో ఏ కళ అవసరమో ఆ కళ స్వరూపంలోకి రావటంలేదా? స్మృతిలో ఉంటుంది కానీ స్వరూపంలోకి రావటంలేదు అంటే మీకు సఫలత ఎలా వస్తుంది? యుద్ధస్థలంలో సమయానికి శస్త్రం ఉపయోగపడకపోతే విజయిగా అవుతారా? మొదట స్వయాన్ని సంపన్నంగా చేసుకునే ప్రత్యక్షప్లాన్ తయారుచేసుకోండి అప్పుడు సహజంగా సఫలత మీ ఎదురుగా వస్తుంది.

Created by Universal Document Converter

ఇప్పటి వరకు ఫలితం ఏమి చూసారు? స్వయం యొక్క మరియు ఇతరాత్మల యొక్క సేవ రెండు సేవలు వెనువెంట మరియు సదా ఉండాలి. రెండింటి సమానత సమానంగా ఉండాలి ఇది కనిపిస్తుందా? రెండింటి సమానత విశ్వం యొక్క సర్వాత్మల నుండి ఆశీర్వాదాలు ఇప్పించేటందుకు నిమిత్తం అవుతుంది. అన్ని కార్యాలు బాబావే కానీ ఎలా అయితే ఇతర కార్యాలలో నిమిత్తంగా అవుతున్నారు కదా మరి ఈ కార్యాన్ని ఎందుకు మర్చిపోతున్నారు? భక్తులు ఏదైనా కార్యం కష్టం అనిపించినప్పుడు భగవంతునిపై పెట్టేస్తారు కదా? సహజంలో స్వయం మరియు కష్టంలో భగవంతుడు. ఇప్పుడు బాబా సర్వ శక్తులకు మరియు సర్వ కర్తవ్యాలకు మిమ్మల్ని నిమిత్తంగా చేసారు కదా? ఎందుకంటే బాబా స్వయాన్ని వానప్రస్థీగా చేసుకుని మిమ్మల్ని కిరీటధారిగా మరియు సింహాసనాధికారిగా చేసారు. బాబా యొక్క బాధ్యతలు ఏవైతే ఉండి పోయాయో అవన్నీ పిల్లలైన మీరే చేయాలి. బాబా తప్పకుండా సహాయకారి అవుతారు కానీ సాకార స్వరూపంలో మరియు పేరుని ప్రసిద్ధం చేయటంలో పిల్లలే తండ్రిని ప్రత్యక్షం చేయాలి. దీని కొరకు మీరందరు బాధ్యతాధారి ఆత్మలు సాధారణ ఆత్మలు కాదు. మీరు జ్ఞానీఆత్మలు, విజయీ రత్నాలు. అర్థమైందా! ఇది మహారథీల కార్యం.

**ప్రత్యక్షఫలం యొక్క ప్రత్యక్ష ప్లాన్ తయారు చేసేవారికి, సదా విజయం మా జన్మసిద్ధ అధికారం అని ఇలా అధికారాన్ని పొందేవారికి, ప్రతిజ్ఞను ప్రత్యక్షంలోకి తీసుకువచ్చేవారికి, సదా సంపన్న, సాక్షాత్కారమూర్తులకు, త్రిమూర్తి లైట్స్ ధారణ చేసే త్రిమూర్తి వంశీయులకు, ఒక సెకనులో మూడు శక్తుల ద్వారా వెనువెంట పని చేసేవారికి మరియు బాప్‌దాదాకు సదా సహయోగి,ఇటువంటి మహావీరులకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు శుభరాత్రి. మంచిది.**

# స్థూలంతో పాటు సూక్ష్మ సాధనాలతో ఈశ్వరీయ సేవలో సఫలత.....28-4-74

లాస్ట్ సో పాస్ట్ సేవాసాధనం చెప్తూ మురళిమనోహరుడైన శివబాబా సేవాధారీ పాండవులతో మాట్లాడుతున్నారు -

ఈరోజు యొక్క ఈ సంఘటనను ఏ సంఘటన అని అంటారు? ఈ సంఘటన బాధ్యత యొక్క విశేషత ఏమిటి? మీరు ఈ అన్ని విషయాలను మీ సంఘటనలో స్పష్టం చేసారా? బాధ్యత లభించిందా లేక తీసుకున్నారా? మీ స్థితిని ఉన్నతంగా మరియు పరిపక్వంగా తయారుచేసుకునే బాధ్యత లభించిందా లేక తీసుకోలేదా? గుర్తుగా ఉండటానికి బాధ్యత తీసుకున్నారా లేక మీ స్థితి తయారు చేసుకోవడానికి బాధ్యత లభించింది అని భావిస్తున్నారా?

ఈరోజుల్లో సమయానుసారం ముఖ్య బాధ్యత ఏమిటి? ఈశ్వరీయ సేవ కోసమైతే రకరకాలైన సాధనాలు మరియు స్వరూపాలు తయారవుతున్నాయి మరియు ఇక ముందు ఇంకా తయారవుతాయి కానీ లాస్ట్ సో పాస్ట్ యొక్క సాధనం మరియు స్వరూపం ఏమిటి? ఆలోచనలైతే చాలా మంచిగా తయారుచేసారు, బోర్డ్ కూడా పెడతారు మరియు చిత్రం కూడా పెడతారు మరియు జ్ఞప్తికను కూడా తయారుచేసారు, సశ్మానం మరియు గ్రామాలకు కూడా వెళ్తున్నారు ఇవన్నీ చేస్తున్నారు కానీ మీ మస్తకంపై ఏ బోర్డ్ పెడతారు? మీ యొక్క మీ ముఖం మరియు

Created by Universal Document Converter

స్వరూపం ద్వారా విశ్వం యొక్క ప్రతి ఆత్మకు ఏ జ్ఞాపికను ఇస్తారు? మీ యొక్క దివ్య,అలౌకికత చరిత్ర మరియు శుభచింతన ద్వారా మరియు హర్షితముఖం యొక్క చిత్రం ద్వారా ఏవిధమైన అలౌకిక చిత్రాన్ని చూపిస్తారు? మీరు ఒకే చిత్రాన్ని తయారుచేస్తారా లేక ఇంతమంది (సంగటనలో ఉన్నటువంటి బ్రహ్మాకుమారీలు) మధువన వరదాన భూమి చైతన్య మరియు అలౌకిక చిత్రంగా అవుతారా? ఒకవేళ ఇంత మంది చిత్రాలు ప్రతి స్థానంలో ప్రజలకు చూపిస్తే లాస్ట్ సో ఫాస్ట్ సేవ అవ్వదా? గ్రామ, గ్రామాలలో మరియు ప్రతి స్థానంలో సదాకాలిక శాంతి లేదా ఆనందం యొక్క అనుభవం ఒక సెకనులో మీ అనుభవీమూర్తి ద్వారా చూపించటం లేదా అనుభవం చేయిస్తే ఇది తక్కువ ఖర్చుతో కూడిన మిషన్ సేవ కదా? (ఉన్నతమైనది కానీ తక్కువ ఖర్చు) సుపుత్రులైన పిల్లలు. సహయోగి పిల్లలు మరియు సేవాధారీ పిల్లల యొక్క ప్రతి సంకల్పం, ప్రతి మాట మరియు వారి యొక్క కర్మలో ఇదే కర్తవ్యం మరియు ఇదే గొప్ప బాధ్యత. పాండవుల సంఘటన లేదా నిమిత్తంగా అయిన ఆత్మల సంగటన కేవలం స్థూల సేవాసాధనాలను ఏర్పాటు చేయటమా లేక వాటిని ప్రత్యక్షంలోకి తీసుకురావటం వరకు ఉంటుందా? స్థూలసాధనాలతో పాటు సూక్ష్మసాధన మరియు ప్లాన్‌తో పాటు స్వచ్ఛమైన స్థితి మరియు స్మృతి ఉండాలి. ఈ విషయాలకు స్వయం బాధ్యతాధారిగా భావించి నడవటం అంటే కర్మ చేయాలి. ఎవరైతే ఇక్కడ కూర్చున్నారో వారందరు ఈ విషయాల యొక్క బాధ్యతాధారులుగా, స్వయాన్ని నిమిత్తంగా భావించి తీసుకుంటే కనుక విహంగమార్గం యొక్క సేవారూపం కనిపించదా?

ఎలా అయితే ఈశ్వరీయ సేవాకేంద్రాలలో టీచర్స్ మరియు ముఖ్య ఆత్మలు ప్రతి కర్మ యొక్క బాధ్యతకు నిమిత్తులు అలాగే స్వయాన్ని కూడా ఇంత బాధ్యతకు నిమిత్తంగా భావిస్తున్నారా? ఎలా అయితే ప్రతి ఈశ్వరీయ మర్యాదను పాలన చేయటం మరియు చేయించటం టీచర్స్ యొక్క బాధ్యతయో స్వయాన్ని మీరు ప్రతి ఈశ్వరీయ మర్యాదలో నడిచే నిమిత్తులుగా భావిస్తున్నారో లేదా ఇది టీచర్స్ లేదా దాదీ,దీదీల పని అని అనుకుంటున్నారా? టీచర్స్ కంటే ముందు ఈ బాధ్యత నిమిత్తమైన పాండవులైన మీకే ఉంది ఎందుకంటే విశ్వం ముందు ప్రతిజ్ఞ చేసారు కదా – ఇంటిలో, గృహస్థంలో ఉంటూ కమలపుష్ప సమానంగా అతీతంగా మరియు ప్రియంగా ఉంటాము అని. బురదలో ఉంటూ కూడా కమలం లేదా కలియుగీ సంపర్కంలో ఉంటూ బ్రాహ్మణులు ఈ ప్రతిజ్ఞను ప్రత్యక్షంలోకి తీసుకువచ్చేటందుకు నిమిత్తులు, టీచర్స్ కాదు. ఈ పాఠం పాండవులదే లేదా కుటుంబంలో ఉండేవారిది. టీచర్స్ దగ్గరికి వెళ్ళేముందే ఉదాహరణ రూపంలో మీరే ఉంటారు. ఉదాహరణను చూసి వ్యాపారం చేసే ధైర్యం లేదా ఉల్లాసం వస్తుంది. ఇలా ప్రతి విషయంలో నిమిత్తంగా అయ్యి నడవటమనేది మీ పాత్రగా భావించి నడుస్తున్నారు కదా? కొత్తమంది టీచర్స్ దగ్గరికి వస్తారు, వినిన తర్వాత ప్రత్యక్షరూపం చూపించండి అని అడుగుతారు ఇది సంభవమా లేక కాదా? అని. దాని ఉదాహరణ అడుగుతారు. కనుక టీచర్స్ కంటే బాధ్యతదారులు ఎవరు అయ్యారు? టీచర్స్ మర్యాదలు టీచర్స్‌వి కానీ మీ మర్యాదలు టీచర్స్ మ్యాదల కంటే తక్కువేమీ కాదు. అమృతవేళ నుండి అన్ని మర్యాదలు స్మృతి, వృత్తి, దృష్టి మరియు కర్మ కొరకు తయారై ఉన్నాయి. కనుక అవన్నీ సదా బుద్ధిలో స్పష్టంగా ఉంటున్నాయా? ప్రతి సంకల్పం మర్యాద అనుసరించి ప్రత్యక్షంలోకి తీసుకువస్తున్నారా? ఈ ప్రత్యక్షస్వరూపమే లాస్ట్ సో ఫాస్ట్ సేవకు సాధనం. మొట్టమొదటి ప్రతిజ్ఞ ఏదైతే ఉందో అది ఇప్పటి వరకు ఎవరు చేయలేదు. ఆ మొదటి ప్రతిజ్ఞ ఏమిటి? పవిత్రత యొక్క ప్రతిజ్ఞ. సంపర్కం మరియు సంబంధంలో


Created by Universal Document Converter

ఉంటూ కూడా సంకల్పంలో కూడా ఈ మొదటి ప్రతిజ్ఞ యొక్క బలహీనత ఉండకూడదు. మొదటి మర్యాద ఏమిటి? అది ఏమిటంటే - అన్ని సాంగత్యాలు వదిలి ఒకే సాంగత్యంలో ఉంటాను లేదా నీతోనే తింటాను, నాకు ఒక్క బాబా తప్ప మరెవ్వరు లేరు అని విషయమైతే ఒకటే మొదటి ప్రతిజ్ఞ ఏదైతే ఉందో అవి ఒకదాని కొకటి సంబంధం కలిగి ఉంటాయి. ఈ రెండింటిపై ఎంత ధ్యాస ఉంటుంది? ఈ మొదటి విషయం యొక్క ఆందోళన ఉంటుంది. ఈ యుద్ధంలో మహారథీలుగా కాలేదు. మహారథీ అంటే ఆందోళనలో ఉండేవారు కాదు. సదా ధ్యాసలో ఉండే వారు. అన్నింటికంటే విశేషమైన ప్రభావం ఈ విషయం ద్వారానే పడుతుంది ఎందుకంటే అసంభవాన్ని సంభవం విషయం ఇదే. మొదట ప్రభావం వేసేటువంటి పాయింట్స్ గట్టిగా ఉన్నాయా? లేక ఇప్పటి వరకు కూడా సంస్కారాలతో బలహీనంగా ఉన్నారా? స్వయం యొక్క సంస్కారాలతో కూడా బలహీనంగా ఉన్నారో వారు ఇతరులను బలహీనతల నుండి స్వతంత్రం చేయటం అనేది సదాకాలికంగా ఉండదు. తాత్కాలిక ప్రభావం అయితే పడుతుంది కానీ నడుస్తూ, నడుస్తూ మరలా ఆ ఆత్మలలో బలహీనతల అల ఉత్పన్నం అవుతుంది. అందువలన ఈ సంఘటన యొక్క మొదటి బాధ్యత ఏమిటంటే - ఎవరి బలహీనతలు అయినా తొలగించాలి. మొదట స్వయం యొక్క తర్వాత ప్రపంచం యొక్క కనుక ఈ మొదటి ప్రతిజ్ఞలో ఇన్‌చార్జ్‌గా అవ్వండి. ఇదే బాధ్యత. బాప్‌దాదా మరియు ప్రపంచం యొక్క సర్వాత్మలు కూడా ఇదే నవీనత లేదా విశేషత చూడాలనుకుంటున్నారు.

ముందు ముందు ఎంతగా సేవాసాధనాల ద్వారా సేవను పెంచుతారో లేదా మైదానంలో ప్రసిద్ధం అవుతూ ఉంటారో అంతగా అన్ని రకాలైన ప్రజలు మీ యొక్క ప్రతి విషయాన్ని మంత్రాల ద్వారా లేదా తమ సిద్ధుల ద్వారా పరిశీలించే ప్రతిజ్ఞ చేస్తారు. సంకల్పాలను మరియు కర్మలను కూడా పరిశీలించడానికి మీ వెనుక సి.ఐ.డి ఉంటారు. సహజంగా అందరు అంగీకరించరు. ఋజువు లేకుండా తెలివైన ప్రజలు అంగీకరించరు. ప్రతిజ్ఞ చేయటంతో పాటు లేదా సేవ యొక్క స్థూలసాధనాలతో పాటు ఇలా తయారవుతున్నారా? మనస్సు యొక్క అదుపుకి కూడా పరీక్ష పెడతారు. యోగంలో కూర్చున్నప్పుడు పరిశీలించరు విశేషంగా పరిస్థితుల సమయంలో మనస్సు ఎలా అదుపులో ఉంది లేదా స్థితి ఎలా ఉంది అనేది పరిశీలిస్తారు. మాయా సి.ఐ.డి ఆఫీసర్స్ చాలా తెలివిగా ఉంటారు. ఇలా తయారయ్యే బాధ్యత లేదా స్వరూపంగా అయ్యి ఉదాహరణగా ముందుకు వచ్చే బాధ్యత ఈ గ్రూప్‌కి ఉంది కనుకనే పాండవుల స్మృతిచిహ్నం ఉన్నతంగా చూపించారు. ఉన్నతస్థితికి ఋజువే - స్మృతిచిహ్నం. మరోసారి వచ్చేసరికి ఈ విషయంలో పాస్‌విత్‌ఆనర్‌గా అయ్యి రండి. అప్పుడే పాండవసేన అని అంటారు. ఇప్పుడైతే ఒకే టాపిక్ మరియు ఒకే సబ్జెక్ట్ ఇస్తున్నాను. దీనిని ఏకీరసస్థితి వరకు తీసుకురండి అప్పుడు అవకాశం లభిస్తుంది. సహజమే కదా?

ఎంత సమయం నుండి శ్రమపడుతున్నారు? జన్మ నుండి పడుతున్నారా? జన్మ నుండి ప్రయత్నించే విషయం కష్టంగా అనిపిస్తుందా? ఇతరులకు చెప్తున్నప్పుడు స్వయం యొక్క జన్మసిద్ధ అధికారం పొందటం కష్టంగా అనిపిస్తుందా? బ్రాహ్మణుల మొదటి ధర్మం మరియు కర్మ ఏదైతే ఉందో అది చేయటం బ్రాహ్మణులకు కష్టమా? మరజీవగా అయిపోయారు కదా చనిపోయి మరలా జీవించేస్తున్నారా? శూద్ర స్థితితో చనిపోవాలి మరియు బ్రాహ్మణ స్థితిలో జీవించాలి. ఇదే బ్రాహ్మణుల యొక్క అలౌకిక జీవితం. బ్రాహ్మణులకు ఏదైనా కష్టమనేది ఉంటుందా?

Created by Universal Document Converter

బ్రాహ్మణజీవితం యొక్క జీవితానికి ఆధారం ఏమిటి? మురళి. చదువుకి కూడా ఆధారం - మురళి. ప్రాణానికి ఆధారమైన దానిని మంచిగా స్నేహంతో ప్రయత్నంలోకి తీసుకువస్తున్నారు. నియమప్రమాణంగా కాదు కానీ జీవితానికి ఆధారంగా భావించి స్నేహరూపంతో స్వీకరిస్తున్నారు. ప్రాణానికి ఆధారంతో ఎంత స్నేహం ఉంటుందో అంతగా జీవనదాతతో ఉంటుంది. ఇటువంటి స్నేహీలు ఇతరాత్మలను కూడా స్నేహిగా లేదా నిర్విఘ్నంగా తయారుచేస్తారు. ఇప్పుడు ఈవిధమైన ఆధారరూపంగా భావించి అందరి ముందు ఉదాహరణ రూపంగా అవ్వండి. ఇది కూడా బాధ్యత. పాండవులు నోటి నుండి నడుస్తూ, తిరుగుతూ మురళి యొక్క ఆత్మిక సంభాషణ లేదా చర్చ తక్కువగా వినిపిస్తుంది. గోపికల నోటి ద్వారా మురళి యొక్క చర్చ ఎక్కువగా వినిపిస్తుంది. ఎందుకు? పరస్పరంలో జ్ఞానచర్చ చేసుకోవటం బ్రాహ్మణుల కర్తవ్యం. ఏ విషయంలో అయితే ఎవరికి సంలగ్నత ఉంటుందో వారికి సమయం లోటుగా అనిపించదు.

ఈ రెండు విషయాలపై ధ్యాస పెట్టుకోండి - ఒకటి - పవిత్రత, రెండు - ప్రాణదానం యొక్క గొప్పతనం. సూక్ష్మ సాధన కొరకు వేరుగా సమయం తీయాల్సిన అవసరం లేదు. ఎలా అయితే ప్రపంచం వారు గృహస్థాన్ని మరియు ఆశ్రమాన్ని వేరుగా చేసేసారు కానీ మీరు రెండింటిని కలిపి ఒకటిగా చేస్తున్నారు అలాగే స్థూల మరియు సూక్ష్మ సాధనాలను వేరుగా చేస్తున్నారు అందువలన ప్రత్యక్షఫలం లభించటంలేదు. రెండు వెనువెంట ఉండటం ద్వారా ప్రత్యక్షపలాన్ని చూస్తారు. వాణీతో పాటు మననం కావాలి మరియు కర్మతో పాటు వెనువెంట మనస్సు కూడా ఉండాలి ఎందుకంటే చివరి సమయం కదా? చివరి సమయంలో ఏవైతే అస్త్రశస్త్రాలు ఉంటాయో అవన్నీ ఉపయోగించాల్సి ఉంటుంది. ఒకవేళ ఇవన్నీ తర్వాత చేద్దాము అనుకుంటే సమయం గడిచిపోతుంది. ఎప్పుడైతే అష్టశక్తులను వెనువెంట సేవలో ఉపయోగిస్తారో అప్పుడే అష్ట దేవతగా ప్రసిద్ధం అవుతారు అంటే స్థాపనా స్వరూపం స్పష్టంగా కనిపిస్తుంది. మొదట స్థూలం చేసి తర్వాత సూక్ష్మం చేస్తాము అని ఆలోచించకండి రెండు వెనువెంట లేకపోతే కనుక సఫలత రాదు.

# ఇప్పుడు బాబా సమానంగా సర్వగుణ సంపన్నంగా అవ్వండి ......2-5-74

సర్వప్రాప్తులతో సంపన్నగా తయారుచేసేటువంటి, స్థిరమైన, అఖండమైన మరియు నిర్విఘ్న విశ్వరాజ్యాధికారిగా తయారు చేసేటువంటి సర్వశక్తివంతుడైన శివబాబా మాట్లాడుతున్నారు -

స్వయాన్ని మాస్టర్ జ్ఞానసాగరులుగా భావిస్తున్నారా? ఎలా అయితే జ్ఞానసాగరుడు సర్వశక్తులతో సంపన్నుడో అదేవిధంగా స్వయాన్ని కూడా సర్వప్రాప్తులతో సంపన్నంగా అనుభవం చేసుకుంటున్నారా? దేవతల ఖజానాలో అప్రాప్తి వస్తువు ఏదీ ఉండదు అని అంటారు ఇది బ్రాహ్మణుల మహిమయా లేక దేవతలదా? అన్ని సంస్కారాలు మీరు బ్రాహ్మణజీవితం నుండే అనుభవం చేసుకుంటారు ఎందుకంటే ఇప్పుడు మీరు అన్ని సంస్కారాలు మీలో నింపుకుంటున్నారు. ఈ మహిమ యొక్క సంస్కారాన్ని మీరు ఇప్పటి నుండే అనుభవం చేసుకుంటున్నారా? ఎందుకంటే ఈ సమయంలో మీరు ఉన్నతోన్నతమైన బాప్‌దాదా యొక్క సంతానం కానీ దేవతా జీవితంలో మిమ్మల్ని మాస్టర్ సర్వశక్తివంతులు అని అనరు. ఇప్పుడు మీరు సాగరుని సంతానం కనుక

Created by Universal Document Converter

సాగరుని సమానంగా సంపన్నంగా ఇప్పుడు అవుతారా లేక భవిష్యత్తులో అవుతారా? జ్ఞానసాగరుడైన బాబా పిల్లలను అన్నింటిలో సంపన్నంగా ఇప్పుడే తయారుచేస్తారు. అప్పుడే అంతిమ స్థితి యొక్క మహిమ - సర్వగుణ సంపన్నులు, 16 కళా సంపన్నులు, సంపూర్ణ నిర్వికారులు మరియు సంపూర్ణ అహింసకులు అని జరుగుతుంది. ఈ సంపన్నస్థితి యొక్క వారసత్వం బాబా ద్వారా ఈ బ్రాహ్మణ జీవితంలోనే లభిస్తుంది. ఇప్పుడు మీరు మీ వారసత్వానికి అధికారులా లేక అవ్వాలా? ఎప్పటి నుండి బాబా వారిగా అయ్యారో అప్పటి నుండి వారసత్వానికి అధికారిగా అయ్యారు. వారసత్వం ఏమిటి? వారసత్వంలో సర్వ ప్రాప్తులు లేదా అనంతమైన ఖజానా అనుభవం చేసుకుంటున్నారా?

వారసత్వానికి అధికారులు కనుక అధికారుల యొక్క గుర్తులు ఏమిటి? అధికారులు బాబా సమానంగా సదా కళ్యాణకారులుగా, దయాహృదయులుగా, మహాజ్ఞానీలుగా, గుణదానీలుగా, ప్రతి సంకల్పం, ప్రతి మాట, ప్రతి కర్మ ద్వారా బాబాని సాక్షాత్కారం చేయించే సాక్షాత్ బాబా సమానంగా ఉంటారు. అటువంటి అధికారుల యొక్క మహిమ ఏమిటంటే - వారి జీవితంలో అప్రాప్తి వస్తువనేది ఏదీ ఉండదు. అన్నింటిలో సపన్నంగా ఉంటారు, వారి నయనాలు మరియు బుద్ధి ఏ వైపు మునిగి ఉండవు. వారు సదా ఆత్మిక దృష్టిలో ఉంటారు, అనేక వ్యర్ధసంకల్పాలు లేదా అనేక వైపులకు దృష్టి మరియు బుద్ధి వెళ్ళడానికి అతీతంగా, అన్ని చింతల నుండి నిశ్చింతగా మరియు బాబా ద్వారా లభించిన ఖజానాను సదా స్మరణ చేసుకుంటూ ఉంటారు. వారికి ఇక ఏ రెండవ ఇతర సంకల్పం చేసే ఖాళీ ఉండదు ఎందుకంటే బాబా ద్వారా లభించిన ఖజానాను స్వయం పట్ల మరియు సర్వాత్మల పట్ల పంచిపెట్టే మరియు ధారణ చేయటంలో వారు చాలా బిజీగా ఉంటారు. అన్నింటికంటే ఉన్నతోన్నతమైన వ్యాపారం, అన్నింటికంటే ఉన్నతోన్నతమైన దానం, అన్నింటికంటే ఉన్నతోన్నతమైన దానం ఇదే. ఇంత శ్రేష్ఠ కార్యాన్ని మరియు శ్రేష్ఠ దాన,పుణ్యాలను వదిలి ఏమి చేస్తారు? ఇక చిన్న, చిన్న వ్యర్ధకార్యాలు చేయాలనే సంకల్పమైనా వస్తుందా? ఈ పని పూర్తి చేసేసారా అందువలనే ఖాళీగా ఉన్నారా? పూర్తి చేయకపోతే ఖాళీ ఎలా దొరుకుతుంది? ఇంత ఉన్నతకార్యంలో బిజీగా ఉండేవారు బొమ్మల ఆటలు ఆడుకుంటూ ఉంటే వారిని ఏమంటారు? బొమ్మలాటలో లక్ష్యం ఏదైనా ఉంటుందా? ఏమైనా ఫలితం వస్తుందా? ఇంత ఉన్నత వ్యక్తులు అయ్యి, ఒక అడుగులో కోట్లు సంపాదించుకునేవారు, ఇలా బొమ్మలాటలు ఆడుకుంటూ ఉంటే వారిని గొప్పవారు, తెలివైనవారు అని అంటారా? వ్యర్ధసంకల్పాలు కూడా బొమ్మలాటలే. ఇప్పటి వరకు ఈ చిన్నతనం యొక్క సంస్కారం ఉందా?

ఎవరికైతే స్వయానికి అవసరమైన మరియు సమీప చైతన్య శక్తులైన సంకల్పం మరియు బుద్ధి అంటే మనస్సు మరియు బుద్ధిపై నియంత్రణ ఉండదో, అధికారిగా ఉండరో లేదా విజయీగా అవ్వరో వారు విశ్వ స్వరాజ్యాధికారిగా లేదా విజయీరత్నంగా అవుతారా? రాజ్యం యొక్క ముఖ్య అధికారికి స్వయంపై అధికారం లేకపోతే వారు రాజ్యాన్ని స్థిరంగా, అఖండంగా మరియు నిర్విఘ్నంగా నడిపించగలరా? ఆత్మ యొక్క సమీప శక్తులైన మనస్సు, బుద్ధి లేదా ముఖ్య రాజ్యాధికారులు లేదా కార్యాధికారులు ఇవి కూడా మీ వశంలో లేకపోతే అటువంటి వారిని ఏమంటారు? గొప్ప విజయీలు అంటారా లేక గొప్ప బలహీనులు అని అంటారా? నా సూక్ష్మ రాజ్యాధికారులు నా అధికారంలో ఉన్నాయా? అని స్వయాన్ని చూసుకోండి. ఒకవేళ అవి మీ అధికారంలో లేకపోతే విశ్వరాజ్యాధికారిగా ఎలా అవుతారు? మీ చిన్న, చిన్న కార్యకర్తలే మిమ్మల్ని


Created by Universal Document Converter

మోసం చేస్తూ ఉంటే అటువంటి వారిని మహావీరులు అని అంటారా? మేము లా (నియమం) అండ్ (మరియు) ఆర్డర్ (ఆజ్ఞ) తో నిండిన రాజ్యాన్ని స్థాపన చేస్తాము అని ప్రతిజ్ఞ అయితే చేస్తున్నారు మరి ఈ ప్రతిజ్ఞ చేసేవారు ఈ చిన్న,చిన్న కార్యకర్తలను అంటే కర్మేంద్రియాలను మీ నియమం మరియు ఆజ్ఞలో నడిపించకుండా స్వయమే కార్యకర్తలకు వశీభూతమై పోతే అటువంటి వారు విశ్వంలో నియమం మరియు ఆజ్ఞతో నిండిన రాజ్యాన్ని స్థాపించగలరా? ప్రతి కర్మేంద్రియం ఎంత వరకు స్వయం యొక్క అధికారంలో ఉంది? అనేది పరిశీలించుకోండి మరియు ఇప్పటి నుండి విజయీ సంస్కారాన్ని ధారణ చేయండి. బాప్‌దాదా యొక్క పేరుని ప్రత్యక్షం చేసేవారే బాబా సమానంగా సంపన్నంగా ఉంటారు.

మంచిది, ఇలా సైగతో అర్థం చేసుకునేవారికి, ప్రతి కార్యకర్తను స్వయం యొక్క సైగతో నడిపించేవారికి, ప్రతి ఆత్మకు బాబా వైపుకి సైగ చేసేవారికి, సదా స్వయం యొక్క అధికారాన్ని అనుభవంలోకి తీసుకువచ్చేవారికి, సదా సంపన్నం మరియు సదా విజయీ ఇలా తెలివైన పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు, శుభరాత్రి మరియు నమస్తే.

# మహారథీ స్థితి యొక్క లక్షణాలు.....16-5-74

ఆత్మిక పిల్లలకు సహయోగిగా అయ్యి, వారి ధైర్యం మరియు ఉల్లాసాన్ని పెంచేటువంటి, అన్ని రకాలైన బంధనాలు మరియు సర్వ ఆకర్షణలకు అతీతంగా ఉండేవారు మరియు సదా ఏకీరసస్థితిలో స్థితులై ఉండేటువంటి నిష్కామ సేవాధారి శివబాబా మాట్లాడుతున్నారు -

ఈ సమయంలో అందరిలో వినే కోరిక ఉందా లేక సమానంగా అయ్యే కోరిక ఉందా? విన్న తర్వాత ప్రతి విషయాన్ని ఇముడ్చుకోవటం ద్వారా సమానంగా అవుతారు మరియు ఇముడ్చుకోవటం ద్వారా ఎదుర్కునే శక్తి స్వయం సహజంగా వస్తుంది. ఎదుర్కునేశక్తి ద్వారా సర్వ కోరికల నుండి స్వతహాగానే ముక్తి లభిస్తుంది. ఇలా స్వయాన్ని ముక్తి ఆత్మగా అనుభవం చేసుకుంటున్నారా? ఏ రకమైన బంధన తన వైపు ఆకర్షితం చేసుకోవటం లేదు కదా? బంధనముక్తులే యోగయుక్తంగా అవుతారు. ఏదైనా స్వభావ, సంస్కారం, వ్యక్తి లేదా వైభవం యొక్క బంధన తన వైపు ఆకర్షితం చేసుకుంటే బాబా స్మృతి యొక్క ఆకర్షణ సదా ఉండదు. ఎవరికైనా వశం అయితే ఆ ఆత్మను వీరు వశీభూతమై ఉన్నారు అని అంటారు. వశీభూతం అవ్వటం ఇది కూడా పంచభూతాలతో పాటు ఇది కూడా రాయల్ భూతం. ఎలా అయితే భూతాలు ప్రవేశించినప్పుడు తమ స్వరూపాన్ని, తమ స్వభావాన్ని, తమ కర్తవ్యాన్ని మరియు తమ శక్తిని మర్చిపోతారో అలాగే ఏ విషయానికైనా వశీభూతం అవ్వటం ద్వారా ఇదే రూపు, రేఖ తయారవుతుంది. వశీకరణ మంత్రం ఇచ్చేవారు ఎప్పుడు వశీభూతం అవ్వరు. కనుక ఇప్పుడు ఎక్కడ వశీభూతం అవ్వలేదు కదా? అనిపరిశీలించుకోండి.

ఈరోజుల్లో బాప్‌దాదా విశేష కార్యక్రమంలో బిజీగా ఉంటున్నారు. ఆ కార్యం ఏమిటి? ఏ కార్యంలో అయినా బాబాతో పాటు పిల్లలకు కూడా సంబంధం ఉంటుంది కదా? మరి మీకు సంబంధించిన కార్యక్రమం గురించి తెలుసుకోలేకపోతున్నారా? అమృతవేళ ఎప్పుడైతే బాబాకి శుభోదయం లేదా ఆత్మిక సంభాషణ చేయడానికి వస్తున్నారో ఆ సమయంలో అనుభవం


Created by Universal Document Converter

చేసుకోవటం లేదా ఆ సమయంలో తీసుకోవటంలోనే బిజీగా ఉంటున్నారా? టచ్ అవుతుందా? వర్తమాన సమయంలో సమాప్తి సమయం సమీపంగా వస్తుంది. సమాప్తిలో లాస్ట్ (అంతిమం) మరియు ఫాస్ట్ (తీవ్రత) రెండు ప్రత్యక్ష రూపంలో సాక్షాత్కారం అవుతాయి. బాప్‌దాదా ప్రతి రోజు ప్రతి ఒక్కరి సెటింగ్ మరియు ఫిటింగ్ రెండు విషయాలను చూస్తారు. కొంతమంది స్వయాన్ని సెట్ చేసుకునే ప్రయత్నం కూడా చేస్తున్నారు కానీ ఫిటింగ్ సరిగా లేని కారణంగా సెటింగ్ కూడా అవ్వటంలేదు. సెటింగ్ అంటే ఏమిటి మరియు ఫిటింగ్ అంటే ఏమిటి? ఇదైతే మీకు తెలుసు కదా! ఈశ్వరీయ మర్యాదలలో స్వయాన్ని నడిపించుకోవడం అంటే ఈ ఈశ్వరీయ మర్యాదలే ఫిటింగ్. ఈ మర్యాదల ఆధారంగానే స్వయం యొక్క సెటింగ్ అవుతుంది. బాప్‌దాదా ఎప్పుడైతే నెంబర్‌వారీ మహావీరుల లేదా మహారథుల మహారథీ సెట్ యొక్క సెటింగ్ చేస్తూ ఏమి చూస్తారు? ఏదోక విషయం యొక్క లేదా మర్యాద యొక్క ఫిటింగ్ లేని కారణంగా సీట్‌పై సెట్ అవ్వలేకపోతున్నారు. ఇప్పుడిప్పుడే సీట్‌పై ఉంటున్నారు మరియు ఇప్పుడిప్పుడే సీట్‌కు బదులు ఏదోక స్థానంలో కనిపిస్తున్నారు. బాప్‌దాదా ఈ పనిలోనే బిజీగా ఉంటున్నారు. ఆశావాదులుగా చాలా మంది కనిపిస్తున్నారు మరియు వరుస కూడా చాలా పెద్దది ఉంది కానీ ప్రమాణ స్వరూపం కొద్ది,కొద్ది మందికే ఉంటుంది.

నమ్మకదారులుగా అయ్యేటందుకు ముఖ్యంగా ఏ పురుషార్థం చేయాలి? అది చాలా సహజ పురుషార్ధం కానీ స్వయం యొక్క బలహీనతల కారణంగా సహజాన్ని కష్టంగా చేసేసుకుంటున్నారు. నమ్మకదారులుగా అయ్యేటందుకు సహజ పురుషార్ధం ఇదే - ప్రతి విషయంలో బాబాకి పిల్లల పట్ల ఏదైతే ఆశ ఉందో ఆ ఆశను పూర్తి చేయటమే నమ్మకదారులుగా అవ్వటం. బాబా యొక్క ఆశలను పూర్తి చేయటం పిల్లలకు కష్టం అవుతుందా? పిల్లలు జన్మించేదే తండ్రి యొక్క ఆశలను పూర్తి చేయటానికి. తండ్రి యొక్క ఆశలను పూర్తి చేయాలి అనేదే పిల్లల జీవిత లక్ష్యంగా ఉంటుంది. దీనినే మరొక మాటలో తండ్రిని ప్రత్యక్షం చేసే పిల్లలు అని అంటారు.ఇటువంటి నమ్మకదారులుగా అవ్వటమే బ్రాహ్మణ జీవితం యొక్క ముఖ్య లక్ష్యం. బాప్‌దాదా ఒక అడుగుకి లక్ష అడుగులు స్వయం సహయోగిగా అయ్యి ధైర్యం మరియు ఉల్లాసాన్ని పెంచుతూ ఉంటే ఇక కష్టం ఎందుకు? ప్రపంచం యొక్క అన్ని కష్టాలను స్వయం తొలగించేవారు, కష్ట విషయాన్ని సహజం చేసేవారు, ఇటువంటి అనుభవీ ఆత్మలకు ఏ విషయం కష్టంగా అనిపించటమనేది ఆలోచనలో కూడా రాకూడదు. కాల్‌బలం వారి అనుభవం కష్టాన్ని తెలుసుకోవటం ఇది మంచిదే కానీ ఇప్పుడు స్వయాన్ని ఏ విషయంలో ఒకరికంటే ఒకరు తక్కువగా భావించటంలేదు అంటే ఏదోక రకంగా స్వయాన్ని మహారథీగా భావిస్తున్నారు చివర వచ్చినవారు కూడా తీవ్రంగా ముందుకి వెళ్ళే లక్ష్యం పెట్టుకుంటున్నారు అంటే మహారథీ అయ్యారు కదా? ఏ విషయంలో స్వయం ఎవరి ముందు తల వంచటం లేదా స్వయం యొక్క బలహీనతను అనుభవం చేసుకోవటం మంచిగా అనిపించదు కదా! స్వయాన్ని ప్రసిద్ధం చేసుకునేటందుకు, ప్రతి విషయాన్ని సిద్ధి చేసుకుంటారు అంటే ఇటువంటి వారిని ఏమంటారు? స్వయాన్ని కాల్‌బలం వారిగా భావిస్తున్నారా లేదా ఏదోక రూపంలో మహారథీగా భావిస్తున్నారా? సిద్ధి చేసుకునేవారు ఎప్పుడు ప్రసిద్ధం కాలేరు. వాస్తవానికి ప్రసిద్ధం అయ్యేవారు ఏ విషయంలో సిద్ధి చేసుకోరు. సిద్ధి చేసుకునేవారు అంటే మొండిగా ఉండేవారు ఎప్పుడు ప్రసిద్ధం కాలేరు. మొండితనంతో ఉండేవారు ఎప్పుడు సిద్ధిని పొందలేరు. సిద్ధిని పొందేవారు స్వయాన్ని నమ్రచిత్త్‌గా, నిర్మాణంగా, ప్రతి విషయంలో



Created by Universal Document Converter

స్వయాన్ని గుణగ్రాహకులుగా చేసుకుంటారు. ప్రసిద్ధమయ్యే లక్ష్యం పెట్టుకుంటున్నానా మరియు దూరంగా అయ్యేటందుకు పురుషార్ధం చేస్తున్నానా అని స్వయాన్ని పరిశీలన చేసుకోండి. పరిశీలన కూడా లోతు ఉండాలి.

ఏ విషయంలోనైనా కష్టాన్ని అనుభవం చేసుకునేవారు మహారధీయే కాదు. మహారధీలు స్వయం యొక్క సహయోగంతో మరియు బాబా యొక్క సహయోగంతో ఇతరుల కష్టాలను కూడా సహజం చేస్తారు. మహారధీల సంకల్పంలో కూడా ఎప్పుడు ఇది ఎలా? ఇలా ఎందుకు? అనే ప్రశ్నలే రావు. ఎలా అనేదానికి బదులు ఇలా అనే మాట వస్తుంది. ఎందుకంటే మాస్టర్ జ్ఞానసాగరులు మరియు త్రికాలదర్శుల కదా? కనుక ఈ విషయాలను పరిశీలన చేసుకోండి. ఎలా చేయము? ఎలా అవుతుంది? ఈ ఆలోచనలు స్వయం పట్ల మరియు ఇతరుల పట్ల కూడా నడవకూడదు. రెండు రూపాలలో ప్రశ్నలు సమాప్తి అయిపోవాలి. అటువంటి వారే సదా ప్రసన్నచిత్తంగా మరియు హర్షితంగా ఉంటారు. మహారధీల లక్షణాలు ఏమిటో ఇప్పుడు అర్థమైందా? చేయటంలో తక్కువగా ఉండకూడదు. ఒకరికొకరు సంపర్కంలోకి వచ్చినప్పుడు ఒకరికొకరు స్వయాన్ని తక్కువగా భావించటంలేదు భావించటంలో అందరు స్వయాన్ని అధికారిగా భావిస్తున్నారు మరియు తమ హక్కు తీసుకుంటున్నారు అలా భావించటంలో మరియు చేయటం రెండింటిలో హక్కుదారులుగా అవ్వండి అప్పుడే విశ్వం యొక్క మరియు ఈ ఈశ్వరీయ పరివారం యొక్క ప్రశంశకు హక్కుదారులుగా అవుతారు. ప్రతి ఒక్కరే స్వయమే మీ రాజ్యం యొక్క గౌరవాన్ని ఇస్తారు. ఏ విషయంలో అడిగేవారిగా అవ్వకండి, దాతగా అవ్వండి. పేరు, గౌరవం, మర్యాద, గొప్పతనం మొదలైనవి అడిగే కోరిక పెట్టుకోకండి. ఈరోజుల్లో అడుక్కునే వారు ఏ ప్రాప్తిని పొందటంలేదు అంతేకాకుండా వారిని దూరం నుండే అందరు తరిమేస్తున్నారు అలాగే రాయల్‌గా అడుక్కునేవారు స్వయాన్ని స్వతహాగానే సర్వాత్మలతో దూరం చేసుకుంటారు. ఇలా మహారధీ సీట్‌పై సెట్ అవ్వటంలేదు అందువలన ఇప్పుడు మీరందరు మహారధులేనా? గుఱ్ఱపుసవారీలు మరియు కాల్‌బలం వారి సమయం అయిపోయింది ఇప్పుడు ప్రతి మహారధీ మీ మహారధీ స్థితి యొక్క లక్షణాలను ఎదురుగా ఉంచుకుని స్వయంలో నింపుకోవాలి.

**మంచిది! సర్వ కోరికలను ఇముడ్చుకునేవారికి, బాబా సమానంగా సర్వశక్తుల అధికారులకు, సదా ఒకే సంలగ్నత, ఏకీరస స్థితిలో స్థితులై ఉండేవారికి, ఒకే బలం, ఒకే నమ్మకం, సదా ఏకాగ్రంగా, ఏకాంత నివాసిగా, అంతర్ముఖిగా మరియు బాప్‌దాదా ఆశా సితారలకుబాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు శుభరాత్రి మరియు నమస్తే.**



Created by Universal Document Converter

# బాబా హృదయం అనే సింహాసనంపై విరాజమానమైన పిల్లలే అదృష్టవంతులు....20-5-74

పదమాపద సౌభాగ్యశాలి పిల్లలను చూసి ఒకనితోనే సర్వసంబంధాలను, సర్వప్రాప్తులను, సంతోషాల యొక్క అనుభూతిని చేయించే స్నేహ సాగరుడు, విశ్వ ప్రియ పరమపిత శివుడు అన్నారు -

ఈరోజు బాప్‌దాదా ఏమి చూస్తున్నారు? ఈరోజు అదృష్టవంతులైన పదమాపద భాగ్యశాలి పిల్లల యొక్క మాలను చూస్తున్నారు. మాలలోని ప్రతి మణి యొక్క విశేషతను చూస్తూ హర్షిస్తున్నారు. తండ్రి తన పిల్లల యొక్క శ్రేష్ట భాగ్యాన్ని చూసి ఏవిధంగా హర్షిస్తున్నారో అదేవిధంగా మీరు మీ సౌభాగ్యాన్ని చూసుకుని సదా హర్షితంగా ఉంటున్నారా? భాగ్యసితార మెరుస్తూ సదా ఎదురుగా కనిపిస్తుందా లేక అప్పుడప్పుడు భాగ్యసితార మీ ముందు నుండి తొలగిపోతుందా? స్థూల సితారలు అప్పుడప్పుడు స్థానాన్ని మారుస్తాయి ఆవిధంగా భాగ్యసితార మారటం లేదు కదా? ఒక్క సితార మాత్రం తన స్థానాన్ని మార్చదు, మీరు అటువంటి సితారయేనా? ఆ సితార ఏది అంటే దృఢ సంకల్పం గల సితార; దీనినే మీ ప్రపంచంలో ధ్రువతార అని అంటారు. ఈవిధమైన ధృఢ నిశ్చయబుద్ధి మరియు ఏకీరస స్థితిలో సదా స్థితులయ్యే పదమాపద భాగ్యశాలిగా అయ్యారా లేక అవుతున్నారా? మీ అదృష్టం యొక్క విస్తారాన్ని మీ స్మృతిలోకి తీసుకువస్తున్నారా? అదృష్టానికి లేదా సర్వప్రాప్తులు లభించిన దానికి గుర్తులు ఏమిటో, తెలుసా? ఎవరికైతే సర్వ ప్రాప్తులు ఉంటాయో వారినే అదృష్టవంతులు అని అంటారు. సర్వప్రాప్తులలో ఏ ప్రాప్తి అయినా లోటుగా ఉందా? జీవితంలో కావలసిన ముఖ్య ప్రాప్తులు - శ్రేష్ట సంబంధాలు, శ్రేష్ట సంపర్కం, సత్యమైన స్నేహం మరియు సర్వ రకాల సంపత్తి మరియు సఫలత. ఈ అయిదు ముఖ్య విషయాలను మీలో చూస్కోండి.

**1. సంబంధం** - ఇప్పుడు మీ సంబంధాన్ని ఎవరితో జోడించారు? కల్పమంతటిలో ఇంత కంటే శ్రేష్ట సంబంధం ఎప్పుడైనా ప్రాప్తిస్తుందా? సంబంధంలో ముఖ్య విషయం సంబంధం అనేది అవినాశిగా ఉండాలి. మరయితే అవినాశి తండ్రితో సర్వసంబంధాలు అవినాశియే. ఒకని ద్వారానే సర్వసంబంధాలు ప్రాప్తిస్తున్నాయి. ఇటువంటి సంబంధీ ఎప్పుడైనా లభించటం చూశారా? మరయితే సర్వ సంబంధాలతో సంపన్నులేనా?

**2. సంపర్కం** అంటే మీతో పాటు ఉండేవారు. ఎవరినైనా తోడుగా ఎందుకు చేసుకుంటారు? ఇతరులు ఎవరితోనైనా ఎందుకు కలిసి ఉంటారు? అవసర సమయంలో, కష్ట సమయంలో తోడుగా ఉంటారని లేదా సహయోగం ఇస్తారని; ఉదాసీన స్థితిలో మనస్సుని సంతోషపెట్టేటందుకు లేదా దుఃఖసమయంలో దుఃఖం పంచుకుంటారని తోడుగా చేసుకుంటారు. ఇటువంటి సత్యమైన తోడు కావాలని, మీతో పాటు ఉండేవారు శ్రేష్టంగా ఉండాలని ఏదైతే లక్ష్యం పెట్టుకుని తోడు కావాలనుకుంటారో అటువంటి సత్యమైన తోడు ఎవరైనా దొరికారా? నిష్కామి, నిష్పక్షపాతి, అవినాశి మరియు సమర్థుడు అయిన తోడు మీకు లభించారు. ఇటువంటి తోడు ఎవరైనా దొరికారా, ఇటువంటి సంపర్కం ఎప్పుడైనా లభించిందా లేదా లభించగలదా అసలు? అవినాశి మరియు సత్యమైన శ్రేష్ట తోడు లేదా సాంగత్యం ఎవరిది అని కీర్తిస్తారు? పారసనాథుని సాంగత్యం లోహాన్ని కూడా సత్యమైన బంగారంగా చేస్తుంది ఇటువంటి సత్ సాంగత్యం లేదా సంపర్కం


Created by Universal Document Converter

లభించిందా లేక కొంచెం అప్రాప్తి ఉందా? లభించిందా లేక లభించాలా? లభించిందా లేక ఇప్పుడు ఇంకా పరిశీలిస్తున్నారా? అటువంటి తోడు లభించిన తర్వాత కూడా అప్పుడప్పుడు తోడు అయిన బాబా నుండి ఎందుకు వేరు అయిపోతున్నారు? తోడుని నిలుపుకోవటంలో తుంటరిగా ఎందుకు అవుతున్నారు? అప్పుడప్పుడే అలిగే ఆటను కూడా ఆడుతున్నారు. అలా అలగటం తోడు అయిన బాబా అలకతీర్చటం మజాగా అనిపిస్తుందా; అందువలనే ఈ ఆట ఆడుతున్నారా? లేక పిల్లలలో ఆటలు ఆడే సంస్కారం ఉంటుంది కదా అందువలనా? ఈ ఆట మంచిగా అనిపిస్తుందా? ఇష్టం అనిపించి ఆడుతున్నారా, చెప్పండి. కానీ ఈ ఆటలో పోగొట్టుకుంటున్నది ఏమిటో తెలుసా? ఈ ఆట ఆడుతున్నంత సేపు సత్యమైన తోడు అయిన బాబా యొక్క కలయిక ఉండదు. ఆటల్లో పడి కలయికను పోగొట్టుకుంటున్నారు. తండ్రి మరియు పిల్లలు కలుసుకోవాలని ఇంత సమయం నుండి పిలుస్తూ వచ్చారు, శుభ ఆశ పెట్టుకుంటూ వచ్చారు మరియు ఈ కలయిక కూడా ఎంత కొంచెం సమయం ఉంటుందో , ఎన్ని రోజులు ఉంటుందో కూడా తెలుసు; ఈ కలయిక కొంచెం సమయమే ఉంటుంది అని తెలిసినా కానీ ఆటల్లో కలయికను పోగొట్టుకుంటున్నారు. మరలా తిరిగి ఆ సమయం దొరకుతుందా? అందువలన ఇప్పుడు ఈ ఆటను సమాప్తి చేయండి. ఇప్పుడు మీరు వానప్రస్థీలు. వానప్రస్థీలు ఇటువంటి ఆటలు ఆడటం బావుంటుందా? సాక్షి అయ్యి చూడండి, ఇటువంటి సత్యమైన తోడు, శ్రేష్ట సంపర్కం లేదా సాంగత్యం సదా దొరుకుతుందా?

**3. స్నేహం** – సర్వ సంబంధాల యొక్క స్నేహాన్ని ప్రాప్తింప చేసుకోలేదా, అనుభవీగా కాలేదా? సర్వ సంబంధాలలో లేదా స్నేహంలో ఏదైనా లోటు ఉందా? దీనిని నిలుపుకునేటందుకు ఒక్క విషయం అవసరం, అది లేకపోతే స్నేహం లభిస్తున్నా కానీ అనుభవం చేసుకోలేరు. సత్యమైన స్నేహం లేదా ఒకని ద్వారా సర్వ సంబంధాల స్నేహం ప్రాప్తింప చేసుకోవడానికి ముఖ్యంగా ఏ సాధనం కావాలి? మీ అధికారాన్ని మీరు పొందదానికి ఏ ముఖ్య విషయం అవసరం? ఒక్క బాబా తప్ప మరెవ్వరూ లేరు, ఈ విషయం జీవితంలో, సంకల్పంలో లేదా సాకారంలో ఉందా? కేవలం సంకల్పంలోనే కాదు, సాకారంలో కూడా ఒక్క బాబా తప్ప మరెవ్వరూ లేరు అనుకున్నప్పుడే సత్యమైన స్నేహం, సర్వ స్నేహాన్ని అనుభవం చేసుకోగలరు.

**4. సంపత్తి** – ఇప్పటి వరకు ఏవైతే విషయాలు చెప్పానో ఆ అన్ని విషయాలలో సహజంగానే సర్వప్రాప్తులు ఉంటాయి. మీరు ఎంత అదృష్టవంతులు అంటే మీకు లోటుగా ఉన్న వస్తువు ఏదీ లేదు. ఇది తెలుసుకుని, అంగీకరించి, అలా భావించి నడుస్తూ కూడా అప్పుడప్పుడు మీ భాగ్యసితారను ఎందుకు మర్చిపోతున్నారు?

బాప్‌దాదా మీ భాగ్యసితారను చూసి హర్షిస్తున్నారు మరియు గుణగానం చేస్తున్నారు. ఇటువంటి అదృష్టవంతులైన పిల్లల యొక్క మాలను రోజూ స్మరిస్తారు. ఇలా బాబా స్మరణ చేసే మణిగా అయ్యారా? విజయీమాలలోని మణిగా అవ్వటం గొప్ప విషయం కాదు, బాబా స్మరణ చేసే మణిగా అవ్వటమే అదృష్టం. ఇటువంటి అదృష్టవంతులు లేదా బాబా యొక్క హృదయ సింహాసనాధికారులు కానీ సింహాసనాన్ని వదిలేస్తున్నారు. బాబా అయితే తన యొక్క శ్రేష్ట కార్యం యొక్క భాద్యతా కిరీటాన్ని పిల్లలకు పెట్టారు. ఇటువంటి కిరీటధారులుగా అయిన తర్వాత సింహాసనం దిగిపోయి కిరీటానికి బదులు మీ శిరస్సుపై ఏమి పెట్టుకుంటున్నారు? మీ యొక్క ఆ చిత్రాన్ని కూడా చూడండి మరియు కిరీటధారియై సింహాసనాన్ని అధిష్టించిన చిత్రాన్ని కూడా


Created by Universal Document Converter

చూడండి అప్పుడు ఏమవుతుంది? ఏ చిత్రం ఇష్టమనిపిస్తుంది? కిరీటం, సింహాసనాధికారి అయిన చిత్రమే ఇష్టమనిపిస్తుంది కానీ చేసేది మాత్రం మరో చిత్రం వలె చేస్తున్నారా? కిరీటాన్ని తీసేసి వ్యర్థ సంకల్పాలు, వ్యర్థ మాట, నడవడిక అనే బరువుతో నిండిన తట్టను లేదా గంపను నెత్తిన పెట్టుకుంటున్నారు. కిరీటం లేని వారిగా అయిపోతున్నారు. ఇటువంటి చిత్రం చూడడమే ఇష్టం అనిపించటంలేదు అటువంటి వారిని చూసి దయాహృదయులు అవుతున్నారు కానీ తిరిగి అదే గంపను మీపై ఎందుకు పెట్టుకుంటున్నారు? ఈవిధంగా మీరు ఇంత అదృష్టవంతులుగా అయ్యి లేదా మిమ్మల్ని మీరు ఆవిధంగా భావించి నడుస్తున్నారా? అర్థమైందా!

మంచిది, ఈవిధంగా సదా ఒకనితోనే సంబంధం, సంపర్కం మరియు స్నేహంలో ఉండేవారికి, సదా అవినాశి సంపత్తితో సంపన్నంగా ఉండేవారికి, సత్యమైన తోడుని నిలుపుకునేవారికి, ఒక్క బాబా తప్ప మరెవ్వరు లేరు అనే స్మృతిలో ఉండే పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు, గుడ్ మార్నింగ్ మరియు నమస్తే.

# విశ్వకళ్యాణానికి నిమిత్తంగా అయిన ఆత్మల యొక్క మాట కూడా సదా కళ్యాణకారి......23-5-74

**తన మధురమహావాక్యాల ద్వారా ఆత్మలను మహాన్‌గా చేసి విశ్వపరివర్తన చేసేటువంటి, ఆత్మల యొక్క కర్మ కథను తెలుసుకునేటువంటి మరియు దయాహృదయుడు విశ్వపిత శివబాబా మాట్లాడుతున్నారు -**

మాటలలోకి రావటం మరియు మాటలకు అతీతంగా అవ్వటంలో ఎంత తేడా ఉంది దీని అనుభవీగా అందరు అయ్యారా? (అక్కడ మైక్‌లో మాట స్పష్టంగా లేదు) మాట యదార్ధంగా లేకపోతే మంచిగా అనిపించదు కదా? యంత్రంలో ఏదైనా తేడా ఉంటే అటువంటి మాట ఇష్టపడరు కదా? అలాగే మీ యొక్క నోరు కూడా మాట యొక్క యంత్రం. ఈ నోటి ద్వారా కూడా ఎప్పుడైనా యదార్ధమైన లేదా యుక్తీయుక్తమైన మాటలు రాకపోతే ఆ సమయంలో అందరికీ ఏమి అనుభవం అవుతుంది లేదా ఆ సమయంలో మీకు తెలియటంలేదా? స్థూల యంత్రం యొక్క మాటనే ఇష్టపడటం లేనప్పుడు స్వతహాగా నోటి ద్వారా వచ్చే మాట లేదా ధ్వని స్వయానికి మరియు ఇతరులకి కూడా అలానే అనుభవం అవ్వాలి. అలా అనుభవం అయినప్పుడు ఈ ఘడియ నుండి ఏమి పరివర్తన వస్తుందో తెలుసా? ఈ ఘడియ నుండి సదాకాలికంగా వ్యర్ధ మాటలు, విస్తారం చేసే మాటలు, సమయాన్ని వ్యర్ధం చేసే మాటలు మరియు మీ బలహీనతల ద్వారా ఇతరాత్మలను సాంగత్యదోషంలోకి తీసుకువచ్చే మాటలు అన్నీ సమాప్తి అయిపోతాయి. మహాన్ ఆత్మల ప్రతి మాటను మహావాక్యం అని అంటారు. మహావాక్యం అంటే మహాన్‌గా తయారుచేసే మహావాక్యం. మహావాక్యాలు విస్తారంగా ఉండవు. ఎలా అయితే వృక్షంలో బీజం మహాన్‌గా ఉంటుంది మరియు విస్తారంగా ఉండదు కానీ దానిలోనే మొత్తం సారం ఉంటుంది అలాగే మహావాక్యంలో విస్తారం ఉండదు దానిలో సారం ఉంటుంది కనుక ఇలా సారయుక్తమైన, యుక్తీయుక్తమైన, యోగయుక్తమైన, శక్తియుక్తమైన, స్నేహయుక్తమైన మాటలు మాట్లాడుతున్నారా?

ఎలా అయితే ఈరోజుల్లో ప్రపంచంలో వినాశి పదవి ధారణ చేసే విశేషాత్మలు కూడా వారి ప్రతి మాటను పరిశీలన చేసుకుని అప్పుడు మాట్లాడతారు. నా మాట ద్వారా దేశానికి మరియు సహయోగులకు సంఘర్షణకు ఆధారం కాకూడదు, నా ద్వారా అటువంటి ఒక మాట కూడా రాకూడదు అని ధ్యాస పెట్టుకుంటారు అలాగే విశ్వకళ్యాణం చేసే శ్రేష్ఠ కార్యానికి నిమిత్తంగా అయిన శ్రేష్టాత్మలు మీకు విశ్వంలో విశేషస్థితి ఉంది. కనుక మీరు నా ద్వారా ఏ మాట వస్తుందో అది స్వయానికి మరియు సర్వులకు కళ్యాణకారిగా ఉందా? అని పరిశీలన చేసుకోవాలి. వ్యర్ధం యొక్క విషయాన్ని అయితే వదిలేయండి కానీ ఇప్పుడు స్థితి అనుసరించి దేనిలో కళ్యాణం లేదో అటువంటి మాటలు నోటి నుండి రాకూడదు. మొదట కూడా చెప్పాను - మీ విశేషాత్మల యొక్క ప్రతి మాటకు స్మృతిచిహ్నంగా ఇప్పటి వరకు కూడా భక్తి మార్గంలో నడుస్తూ వచ్చింది. అది ఏమిటి? మీ ప్రతి మాట యొక్క మహత్వానికి భక్తిమార్గంలో ఏ స్మృతిచిహ్నం ఉంది? గీత - జ్ఞానానికి స్మృతిచిహ్నం. ప్రత్యక్ష జీవితంలో దాని యొక్క గొప్పతనాన్ని వర్ణన చేస్తూ ఉంటారు. ఈరోజుల్లో మహాన్ ఆత్మలు ఎవరైతే ఉన్నారో వారి ప్రతి మాట వెనుక సత్యవచన మహారాజ్ అని అంటారు. అది వ్యర్ధమైనా, గొప్పలు చెప్తున్నట్లు అనిపిస్తున్నా ఇది మహాన్ ఆత్మల మాట అని


Created by Universal Document Converter

భావిస్తారు. ఈ గొప్పతనం ఉంచుకుంటారు. సత్యవచన మహారాజ్ అనే స్మృతిచిహ్నం ఎప్పటి నుండి ప్రారంభం అయ్యింది? మొదట యదార్ధంగా ప్రత్యక్ష రూపంలో జరుగుతుంది తర్వాత అది భక్తిమార్గంలో స్మృతిచిహ్నంగా ఉండిపోతుంది. ఎప్పుడైతే భక్తిమార్గంలో ప్రతి మాటకు ఇప్పటి వరకు గొప్పతనం ఉంది అంటే అంతిమ ఘడియ వరకు కూడా ఇలా సత్యత మరియు విశ్వకళ్యాణం యొక్క మహత్వం కలిగిన మాటలు నోటి నుండి వస్తున్నాయా? రోజురోజుకి నెంబర్‌వారీ పురుషార్ధం అనుసరించి ఎవరైతే మహారథీ, మహావీరులుగా అవుతున్నారో వారి నోటి నుండి వచ్చే ప్రతి మాట సత్యం అయిపోతుంది. ఇప్పుడు అవ్వటంలేదు ఎందుకంటే ఇప్పటి వరకు వ్యర్ధం మరియు సాధారణ మాటలు ఎక్కువగా వస్తున్నాయి.

ఎలా అయితే ఎవరైనా ఏదైనా లేఖ లేదా ఆర్టికల్ వ్రాసేటప్పుడు లేదా ఏదైనా పత్రికలలో ప్రసారం చేసేటప్పుడు అది వ్రాసిన తర్వాత ఏది వ్రాసారో అది మంచిగా ఉందా లేదా ప్రభావశాలిగా ఉందా ఏదైతే లక్ష్యం మరియు టాపిక్ ఉందో దాని ప్రకారం ఉందా? అని పరిశీలన చేసుకుంటారు. అలాగే మీరు కూడా అమృతవేళ నుండి రాత్రి వరకు ప్రత్యక్షంగా మనసా, వాచా, కర్మణా మూడింటి యొక్క ఒక అంశం లేదా లేఖ వ్రాస్తున్నారు అంటే డ్రామాలో కర్మ ద్వారా నిర్ణయం చేసుకుంటున్నారు. రాత్రి మీ యొక్క ప్రతి రోజు యొక్క పాత్ర లేదా లేఖ ఎంత యదార్ధంగా మరియు ప్రభావశాలిగా ఉంది మరియు ఎంత వ్యర్ధంగా ఉంది అనే పరిశీలన చేసుకోండి. ఈ పరిశీలన చేసుకుంటున్నారా?

బాప్‌దాదా దగ్గర ప్రతి బిడ్డ యొక్క ప్రతి ఘడియ యొక్క మూడు రూపాలలో అంటే మనసా,వాచా, కర్మణా ద్వారా తయారు చేసుకున్న పాత్ర ప్రత్యక్షం అవుతుంది దీని ద్వారా ఏమి ఫలితం కనిపిస్తుంది? ఇప్పటి వరకు 75 శాతం పిల్లల యొక్క సగం ఫలితం వ్యర్ధ మాటలు మరియు సాధారణ మాటలలో కనిపిస్తుంది. ఈ లెక్కతో ఒకవేళ ఇప్పటి నుండే సత్యవచన మహారాజులుగా అయిపోతే కొంతమంది ఆత్మల పురుషార్ధం తేలిక అయిపోతుంది. కొన్ని ఆత్మల పురుషార్ధం తేలిక చేయటం లేదా పురుషార్ధాన్ని సాధారణంగా చేయటానికి నిమిత్తంగా అవ్వండి. అందువలనే ఈ వరదానం డ్రామానుసారం అందరికి లభించలేదు. చాలా కొద్దిమంది ఆత్మలు వారిలో కూడా చాలా కొద్దిమంది అంటే 25 శాతం వారికే ఈ శ్రేష్ఠ వరదానం లభించటం ప్రారంభం అయ్యింది. అందువలన మీ యొక్క బాధ్యత లేదా గొప్పతనాన్ని తెలుసుకుని ప్రతి మాటపై ఇంత ధ్యాస పెట్టుకోండి. మీరు సాధారణంగా మాట్లాడితే మహాన్ ఆత్మలైన మీ మాట సత్యం అవుతుంది కనుక కొంతమంది ఆత్మలకు అకళ్యాణం జరుగుతుంది. అందువలనే భక్తిమార్గంలో కూడా వరదానంతో పాటు వెనువెంట శాపానికి కూడా మహిమ ఉంది. మీరు శాపం ఇవ్వటంలేదు కానీ మీ వ్యర్ధ నడవడిక లేదా వ్యర్ధ మాటలు స్వతహాగానే అకళ్యాణానికి నిమిత్తం అవుతున్నాయి. అంటే వినేవారు మరియు చూసే సాధారణ ఆత్మలు మీ మాట మరియు కర్మ ద్వారా పడిపోయేకళలోకి అంటే పురుషార్ధహీన స్థితిలోకి వెళ్ళిపోతున్నారు ఈ రకంగా వారు మీ ద్వారా శాపితం అయిపోతున్నారు.

విశ్వకళ్యాణానికి నిమిత్తమైన ఆత్మలు అనుకోనప్పటికి లేదా ఆలోచించకుండా, సాధారణ రీతిలో ఏ ఆత్మనైనా శాపితం చేసే కార్యానికి నిమిత్తమైతే వారిని ఏమంటారు? వరదాని అని అంటారా? ఇంత లోతైన పరిశీలన మరియు ధ్యాస వర్తమాన సమయంలో చాలా అవసరం. ఎందుకంటే మీ యొక్క శ్రేష్టజీవితం విశ్వసేవ కోసం ఉంది. ఇప్పటి వరకు స్వయం యొక్క సేవ


Created by Universal Document Converter

పట్ల లేదా స్వయం యొక్క పరివర్తన పట్ల,స్వయం యొక్క స్వభావాలు మరియు సంస్కారాలకు వశమై స్వయాన్ని తయారు చేసుకోవటంలో మరియు పరివర్తన చేసుకోవటంలో ఉపయోగించే సమయం గడిచిపోయింది. ఇప్పుడు ప్రతి శ్వాస, ప్రతి సంకల్పం, ప్రతి సెకను, ప్రతి కర్మ, సర్వశక్తులు, సర్వ ఈశ్వరీయ సంస్కారాలు, శ్రేష్ఠస్వభావం మరియు లభించిన సర్వ ఖజానాలు సేవ కోసం లభించాయి. ఒకవేళ ఇప్పటి వరకు కూడా స్వయం పట్లే ఉపయోగిస్తూ ఉంటే మరలా ప్రాలబ్ధం ఎలా లభిస్తుంది? మాస్టర్ రచయిత అవుతారా లేదా రచన అవుతారా? రచన స్వయం పట్లే ఉపయోగించుకుంటారు కానీ రచయిత రచన పట్ల ఉపయోగిస్తారు. ఎవరైతే ఇప్పుడు మాస్టర్ రచయితగా అవ్వరో వారు భవిష్యత్తులో కూడా విశ్వయజమానిగా కాలేరు.

ఇప్పుడు సంపూర్ణ స్థితి యొక్క స్థితి లేదా సంపూర్ణ పరిణామం యొక్క సమయం సమీపంగా వస్తుంది. బాప్‌దాదా ఫలితాన్ని నోటి ద్వారా చెప్పరు లేదా ఏ కాగితంపై లేదా బోర్డ్‌పై వ్రాయరు కానీ రిజల్ట్ ఎలా అవుట్ అవుతుంది? మీరు స్వయానికి స్వయమే తమ యోగ్యతల అనుసరించి తమ నిశ్చిత నెంబర్‌కి యోగ్యంగా భావిస్తారు మరియు సిద్ధి చేస్తారు. స్వతహాగానే వారి నోటి నుండి స్వయం పట్ల అంతిమ ఫలితం యొక్క నెంబర్ ఆలోచించనప్పటికీ చెప్తారు మరియు నడవడిక ద్వారా కనిపిస్తుంది. ఇప్పటి వరకు రాయల్ పురుషార్థుల యొక్క రాయల్ భాష నడుస్తుంది. కానీ కొద్ది సమయంలో రాయల్ భాష రియల్ (సత్యం) అయిపోతుంది. కల్పపూర్వం యొక్క మహిమ కూడా ఉంది -రాయల్ పురుషార్థులు స్వయాన్ని తయారు చేసుకునే పురుషార్థం చేసినా కానీ సత్యత రూపి దర్పణం ముందు రాయల్ కూడా రియల్‌గా కనిపిస్తుంది. ఇక ముందు ఈవిధమైన సత్యమైన మాట, సత్యమైన వృత్తి, సత్యమైన దృష్టి, సత్యమైన వాయుమండలం, సత్యవాతావరణం మరియు సత్య సంఘటన ప్రసిద్ధం అవుతుంది అంటే బ్రాహ్మణ పరివారం ఒక అద్దాల మహల్‌గా అయిపోతుంది. ఇలా అంతిమ ఫలితం స్వతహాగా అవుట్ అవుతుంది.

ఇప్పుడైతే పెద్ద,పెద్ద మచ్చలు కూడా దాగిపోతున్నాయి ఎందుకంటే ఇప్పుడు అద్దాల మహల్ తయారవ్వలేదు కనుక నలువైపుల మచ్చలు కనపడటంలేదు వాటిని తొలగించేస్తున్నారు కనుక మచ్చ దాగిపోతుంది అంటే స్వయాన్ని దర్పణం ముందుకి తీసుకురావటం ద్వారా దానిని తొలగించేసి దాచేస్తున్నారు  అది దాగటంలేదు కానీ తొలగిపోయింది మరియు దాగిపోయింది అని భావించి స్వయాన్ని సంతోషం చేసుకుంటున్నారు. బాబా కూడా పిల్లల కళ్యాణకారిగా అయ్యి ఏమీ తెలియని వారిగా అయిపోతున్నారు. ఒకవేళ బాబా ఈ మచ్చ ఇంత  సమయం  నుండి ఉంది లేదా ఈ రూపంతో ఉంది అని బాబా చెప్తే చెప్పేవారి స్వరూపం ఎలా ఉంటుంది? వినిపించాలనుకున్న వారి నోరు బంద్ అయిపోతుంది ఎందుకంటే వినిపించడానికి కూడా విధి పెట్టబడి ఉంది. బాబాకి అన్నీ తెలిసినప్పటికీ ఎందుకు వింటారు? ఎందుకంటే స్వయం ద్వారా చేసిన కర్మ లేదా సంకల్పం స్వయం వర్ణన చేయటం ద్వారానే అనుభూతి అనే మెట్టుపై పాదం పెట్టగలరు. అనుభూతి చేసుకోవటం లేదా క్షమించమని అడగటం రెండూ ఒకటే. అందువలనే వినిపించేటువంటి అంటే స్వయాన్ని తేలికగా చేసుకునేటువంటి లేదా పరివర్తన చేసుకునేటువంటి విధి తయారయ్యింది. ఈ విధితో పాపాల వృద్ధి తక్కువ అయిపోతూ ఉంటుంది. అందువలన ఒకవేళ అద్దాల మహల్ తయారయిన తర్వాత స్వయాన్ని స్పష్టంగా చూసుకుని స్పష్టం చేస్తే ఫలితం ఏమి వస్తుందో తెలుసా? బాప్‌దాదా కూడా డ్రామానుసారం ఆ ఆత్మలకు స్పష్ట ప్రతిజ్ఞ చేస్తే అప్పుడేమి చేయగలరు? అందువలన ఎప్పుడైతే అనుభూతి ఆధారంగా స్పష్టం చేసుకుని


Created by Universal Document Converter

బరువు నుండి స్వయాన్ని తేలికగా చేసుకోండి అప్పుడే డబల్‌లైట్ స్వరూపం అంటే ఫరిస్తాగా లేదా ఆత్మికస్థితి స్వరూపంగా అయిపోతారు.

దయాహృదయుడైన బాబా యొక్క దయాహృదయ పిల్లలకు, శ్రేష్టంగా మరియు సదా స్పష్టంగా, దర్పణ రూపంగా, దివ్యమూర్తిగా, జ్ఞానమూర్తిగా, సదా హర్షితమూర్తిగా, సర్వ ఆకర్షణలకు దూరంగా ఉండే ఆత్మిక ఆకర్షణా మూర్తులకు, దివ్యగుణమూర్తి, సర్వాత్మలకు కళ్యాణకారి, కళ్యాణానికి ఆధారమూర్తులకు, ఇటువంటి మహాన్ ఆత్మలకు మరియు సేవాధారి ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు శుభరాత్రి మరియు నమస్తే.

# ఆత్మిక సేవలో బాబాకి సదా సహయోగిగా మరియు ఎవరెడిగా అవ్వండి......30-5-74

సర్వాత్మలకు జ్ఞానంయొక్క ప్రకాశాన్ని-శక్తిని ఇచ్చేటువంటి లైట్‌హౌస్ మరియు మైట్‌హౌస్, సర్వుల శుభచింతకుడు మరియు ఆత్మిక సేనాపతి శివబాబా మాట్లాడుతున్నారు -


యుద్ధస్థలంలో ఉపస్థితులైన వీరునిగా సర్వ శస్త్రాలతో శృంగారించబడిన, ఎవరెడి, ఒక సెకనులో ఏ రకమైన ఆజ్ఞను అయినా ప్రత్యక్షంలోకి తీసుకువచ్చే సదా విజయీగా స్వయాన్ని అనుభవం చేసుకుంటున్నారా? ఇప్పుడిప్పుడే ఆజ్ఞ లభించగానే అంటే దృష్టిని ఒక సెకనులో ఆత్మీయంగా మరియు దివ్యంగా తయారుచేసుకోండి, దీనిలో దేహాభిమానం కొద్దిగా అంశమాత్రంగా కూడా ఉండకూడదు మరియు సంకల్పమాత్రంగా కూడా ఉండకూడదు అని అంటే స్వయాన్ని అలా తయారుచేసుకుంటారా? లేదా తయారవ్వటంలో సమయం పడుతుందా? ఒకవేళ ఒక సెకనుకి బదులు రెండు సెకనులు పట్టినా వారిని ఎవరెడి అని అంటారా? మీ శ్రేష్టవృత్తి ఆధారంగా ఇతరాత్మల స్మృతిని పరివర్తన చేసి చూపించండి అని ఆజ్ఞ లభిస్తే ఎవరెడిగా ఉన్నారా? వర్తమాన వాయుమండలాన్ని మీ ఈశ్వరీయ వృత్తితో ఇప్పుడిప్పుడే పరివర్తన చేయండి అని ఆజ్ఞ లభిస్తే చేయగలరా? మీ వర్తమాన సర్వశక్తివాన్ స్థితితో ఇతరాత్మ యొక్క పరిస్థితికి వశమైన స్థితిని పరివర్తన చేయమని ఆజ్ఞ లభిస్తే చేయగలరా? మాస్టర్ రచయితగా అయ్యి రచనను శుభభావనతో లేదా శుభచింతకులుగా అయ్యి, బికారీలకు వారి కోరిక ప్రకారంగా సంతుష్టం చేయండి మరియు మహాదాని, వరదాని అవ్వండి అని ఆజ్ఞ లభిస్తే సర్వులను సంతుష్టం చేయగలరా? లేదా కొద్దిమంది సంతుష్టం అవ్వటం లేదా కొద్దిమంది వంచితంగా ఉండిపోతారా? స్వయాన్ని సర్వశక్తుల యొక్క బండారీతో నిండుగా అనుభవం చేసుకుంటున్నారా? సర్వశస్త్రాలు మీకు సదా వెంట ఉంటున్నాయా? సర్వశస్త్రాలు అంటే సర్వశక్తులు. ఒకవేళ ఒక శస్త్రం లేదా ఒక శక్తి తక్కువైనా లేదా బలహీనం అయినా వారిని ఎవరెడి అని అంటారా? ఎలా అయితే బాబా ఎవరెడి అంటే సర్వశక్తులతో సంపన్నుడో అలాగే తండ్రిని అనుసరిస్తున్నారా?

వర్తమాన సమయంలో బాబాకి సహయోగుల యొక్క ఎవరెడి గ్రూప్ కావాలి. ప్రతి గ్రూప్‌కి ఏదోక గుర్తు లేదా విశేషత ఉంటుంది కదా? అలాగే ఎవరెడి గ్రూప్ యొక్క విశేషత ఏమిటో తెలుసా? లౌకిక మిలట్రీకి గుర్తు కనిపిస్తూ ఉంటుంది. ప్రతి గ్రూప్‌కి ఎవరి మెడల్ వారికి

Created by Universal Document Converter

ఉంటుంది. ఈ ఆత్మిక మిలట్రీకి లేదా గ్రూప్‌కి మెడల్ ఏమిటి? ఈ స్థూలబ్యాడ్జీయా? ఇదైతే సేవకు సహజ సాధనం మరియు సదా వెంట ఉండే సాధనం. కానీ మొదటి గ్రూప్ యొక్క మెడల్ లేదా గుర్తు - విజయీమాల.విజయీమాలలో పూసలే ఎవరెడి గ్రూప్. మొదటిది - ఈ నిశ్చయం మరియు నషాలో సదా విజయీమాల వేసే ఉంది. సదా విజయీ- ఇదే మాల యొక్క మొదటి గుర్తు. ఇలా ఎవరెడి పిల్లలు ఈ స్మృతిలో సదా శృంగారించబడి ఉంటారు. రెండవ గుర్తు - సదా సాక్షి మరియు సాతీ స్థితి యొక్క కవచధారిగా ఉంటారు. ఇటువంటి ఎవరెడి ఆత్మలకు సర్వశక్తులు ప్రతి సమయం ఆజ్ఞను పాటించే సిపాయిలుగా మరియు సాతీలుగా ఉంటాయి. ఆజ్ఞాపించగానే ప్రతి శక్తి హాజరవుతుంది. వారి మస్తకం సదా మస్తకమణి అంటే ఆత్మిక మెరుపుతో మెరుస్తూ కనిపిస్తుంది. వారి నయనాలు ఆత్మిక ప్రకాశం మరియు శక్తి ఆదారంగా సర్వాత్మలకు ముక్తి, జీవన్ముక్తి యొక్క మార్గం చూపించడానికి నిమిత్తం అవుతాయి. వారి హర్షితముఖం అనేక జన్మల యొక్క అనేక దు:ఖాలను మరిపింపచేసి ఇతరాత్మలను కూడా హర్షితంగా చేస్తుంది. కనుక ఇటువంటి ఎవరెడి గ్రూప్‌యే కదా? మెడలో విజయీమాల ఉందా? లేదా ఇతరుల నుండి ఇతర యుక్తులను తీసుకుంటూ ఉన్నారా? లేదా శస్త్రాలను తొలగించేసుకుని సమయానికి శస్త్రాలను అడుగుతూ ఉన్నారా? ఈ శక్తి ఇవ్వండి, ఈ సహయోగం చేయండి లేదా ఈ ఆధారం లభించాలి ఈ సంకల్పం చేయటం కూడా అడుక్కోవటం. ఇటువంటి బికారీలు మహాదానిగా మరియు వరదానిగా ఎలా అవుతారు? బికారి, బికారీకి ఏమి ఇస్తారు? ఎవరెడి గ్రూప్‌కి యోగ్యంగా అయ్యానా? అని స్వయాన్ని చూసుకోండి. ఆజ్ఞాపించింది ఒకటైతే ప్రత్యక్షంలోకి రావటం వేరేది ఇలా ఉండకూడదు. ఇటువంటి బలహీన ఆత్మలు కాదు కదా? ఇప్పుడింకా కొంచెం గ్రూప్ మారే అవకాశం ఉంది. ఇప్పుడు స్వయాన్ని ఏ గ్రూప్‌లోకి అయినా పరివర్తన చేసుకోవచ్చు. కానీ కొంచెం సమయం తర్వాత ఈ మారే సమయం కూడా అయిపోతుంది మరియు ఎవరు ఎలాంటి మరియు ఎంత పురుషార్థం చేసారో వారు అక్కడే ఉండిపోతారు. మరలా ఇక ఎన్ని అప్లికేషన్స్ పెట్టుకున్నా కానీ మంజూరు అవ్వవు, బలహీనం అయిపోతారు. అందువలనే బాప్‌దాదా కొంచెం సమయం ముందే వార్నింగ్ (హెచ్చరిక) ఇస్తున్నారు. దీని ద్వారా బాబాపై వెనుక వచ్చేవారి నింద కూడా ఉండదు అందువలన ప్రతి సెకను మరియు ప్రతి సంకల్పం యొక్క గొప్పతనాన్ని తెలుసుకుని స్వయాన్ని మహాన్‌గా చేసుకోండి. పరిశీలించే శక్తిని స్వయం పట్ల మరియు సేవ పట్ల ప్రయోగం చేయండి అప్పుడే స్వయం యొక్క బలహీనతలను తొలగించుకోగలరు మరియు సర్వుల పట్ల వారి కోరిక ప్రకారంగా వారిని సంపన్నంగా చేసి మహాదాని మరియు మహావరదానిగా అవుతారు.

**మంచిది, ఇలా సదా శుభచింతకులకు, సదా శుభచింతనలో ఉండేవారికి, సర్వుల మనోకామనలను పూర్తి చేసేవారికి, సదా మస్తకమణి ద్వారా సర్వాత్మలకు జ్ఞానం యొక్క ప్రకాశాన్ని మరియు శక్తిని ఇచ్చేవారికి మరియు లైట్‌హౌస్ మరియు మైట్‌హౌస్ బాప్‌దాదాకు సదా సహయోగి పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు, శుభరాత్రి మరియు నమస్తే.**




Created by Universal Document Converter

# లైట్‌హౌస్ (ప్రకాశగృహం) మరియు మైట్‌హౌస్ (శక్తిగృహం) గా అయ్యి క్రొత్త ప్రపంచాన్ని తయారు చేసేవారిగా అవ్వండి......18-6-74

సర్వాత్మలను సర్వశక్తులతో సంతుష్టం చేసేటువంటి క్రొత్త ప్రపంచ నిర్మాత లేదా విశ్వకళ్యాణకారి శివపిత మాట్లాడుతున్నారు -

స్వయాన్ని లైట్‌హౌస్‌గా మరియు మైట్‌హౌస్‌గా భావించి నడుస్తున్నారా? కేవలం లైట్‌గా మరియు మైట్‌గా భావించి నడవటం కాదు కానీ లైట్‌హౌస్ మరియు మైట్‌హౌస్ అంటే లైట్ మరియు మైట్ ఇచ్చేటువంటి దాత హౌస్‌గా ఎప్పుడు అవుతారంటే స్వయం పట్ల స్టాక్ జమ చేసుకున్నప్పుడు. ఒకవేళ స్వయం సదా లైట్ స్వరూపంగా కాకపోతే లేదా లైట్ స్వరూపంలో సదా స్థితులవ్వకపోతే వారు ఇతరాత్మలకు లైట్‌హౌస్‌గా అయ్యి లైట్ ఇవ్వలేరు. ఎవరైతే స్వయం మాస్టర్ సర్వశక్తివంతులు అయ్యుండి, స్వయం పట్ల కూడా సర్వశక్తులు ఉపయోగించుకోకపోతే వారు మైట్‌హౌస్‌గా అయ్యి ఇతరాత్మలకు సర్వశక్తులను ఎలా దానం ఇవ్వగలరు? ఒకవేళ ఏ ఆత్మ అయినా ఏదైనా శక్తి పొందాలనే కోరికతో మీ ఎదురుగా వస్తే ఆ ఆత్మకు ఆ శక్తి ఇవ్వగలరా? ఒకవేళ సహనశక్తి లేదా నిర్ణయించే శక్తి యొక్క కోరికతో ఎవరైనా వచ్చారు వారికి మీరు ఇముడ్చుకునేశక్తి లేదా పరిశీలించే శక్తి దానం ఇచ్చారు కానీ ఆ సమయంలో ఆ ఆత్మకు సహనశక్తి అవసరం అది మీరు ఇవ్వలేదు అంటే అటువంటి ఆత్మను మహాదాని,వరదాని లేదా విశ్వకళ్యాణి అని అంటారా? ఒకవేళ స్వయంలోనే ఏదో ఒక శక్తి యొక్క లోపం ఉంటే ఇతరులను సర్వశక్తివంతుని బాబా యొక్క వారసత్వానికి అధికారిగా లేదా మాస్టర్ సర్వశక్తివాన్‌గా ఎలా తయారుచేయగలరు?

సూర్యవంశీయులు - సర్వశక్తివంతులు మరియు చంద్రవంశీయులు శక్తివంతులు. ఒకవేళ ఒక శక్తి యొక్క లోపం ఉన్నా సర్వశక్తివంతులు అని అనడానికి బదులు శక్తివంతులు అని అంటారు. సర్వశక్తివంతులే సర్వగుణ సంపన్నంగా, 16 కళా సంపూర్ణంగా అయ్యేటందుకు అధికారిగా అవుతారు. తక్కువ శక్తి ఉన్నవారు కళ్యాణిగా అవుతారు కానీ విశ్వకళ్యాణిగా కాలేరు.ఒకవేళ ఏ ఆత్మకైనా ఇముడ్చుకునే శక్తి కావాలి వారికి మీరు విస్తారం చేసే శక్తి ఇవ్వండి లేదా ఇంకా ఇతర శక్తులు ఇవ్వండి కానీ వారికి కావలసినది ఇవ్వకపోతే ఆ ఆత్మ తృప్తి అవుతుందా? మిమ్మల్ని విశ్వకళ్యాణి అని అంగీకరిస్తారా? ఎలా అయితే ఎవరైనా నీరు కోసం దాహంతో ఉన్నారు వారికి మీరు 36 రకాల పిండివంటలతో భోజనం పెడితే నీటి యొక్క దాహంతో ఉన్నవారు 36 రకాల భోజనంతో సంతుష్టం అవుతారా మీకు ధన్యవాదాలు చెప్తారా? నీటికి బదులు వారికి మీరు వజ్రాలు ఇవ్వండి కానీ ఆ సమయంలో ఆ ఆత్మకు నీటి బిందువు యొక్క విలువ అనేక వజ్రాల కంటే విలువైనది. అలాగే మీ దగ్గర సర్వశక్తుల స్టాక్ జమ అయ్యి లేకపోతే సర్వాత్మలను సంతుష్టం చేసే సంతుష్టమణిగా కాలేరు. సర్వాత్మలు మిమ్మల్ని ప్రాణదాతగా, సర్వశక్తుల దాతగా అంగీకరించరు. విశ్వం యొక్క సర్వాత్మల ద్వారా విశ్వకళ్యాణిగా, గౌరవనీయంగా కాలేరు. గౌరవనీయంగా అవ్వకుండా పూజ్యనీయంగా కూడా కాలేరు. సంతుష్టమణిగా కాకుండా బాప్‌దాదా యొక్క మస్తకమణిగా కాలేరు. ఇలా లోతైన పరిశీలన చేసుకుంటున్నారా లేదా ఇప్పటి వరకు ముఖ్య విషయాలలో పరిశీలన చేసుకోవటం కూడా కష్టంగా అనుభవం అవుతుందా?

Created by Universal Document Converter

ఒకవేళ పరిశీలన చేసుకోవటం రావటంలేదు లేదా ఆలోచిస్తున్నప్పటికీ నిజ సంస్కారం తయారవ్వటంలేదు వారికి ఒక టైటిల్ తక్కువ అయిపోతుంది అది ఏమిటి? ఒక్కొక్క సబ్జక్టుకి ఒక్కొక్క టైటిల్ ఉంది. నాలుగు సబ్జక్టులకు నాలుగు టైటిల్స్ ఏమిటి? మొదట జ్ఞాన సబ్జక్టులో ప్రవీణ ఆత్మ యొక్క టైటిల్ - మాస్టర్ జ్ఞానసాగర్ లేదా నాల్డెజ్‌ఫుల్, స్వదర్శనచక్రధారి ఇవన్నీ ఒకటే. రెండవది - స్మృతియాత్రలో యదార్ధ యుక్తీయుక్తంగా, యోగయుక్తంగా ఉండేవారి టైటిల్ - శక్తిశాలి ఎందుకంటే స్మృతి ద్వారా సర్వశక్తుల వరదానం లభిస్తుంది కనుక స్మృతియాత్రలో యదార్ధరీతిలో నడిచేవారి టైటిల్ - పవర్‌ఫుల్.మూడవ సబ్జక్టు - దివ్యగుణాలు .దివ్యగుణమూర్తులకు ఏ టైటిల్ ఇస్తారు? వారి టైటిల్ ఏమిటంటే దివ్యగుణాల సువాసనను వ్యాపింపచేసే ఎసెన్స్‌ఫుల్ అంటే సారయుక్త ఆత్మలు. ఎలా అయితే సారం ఎంత దూరంలో పెట్టినప్పటికీ తన ప్రభావాన్ని వేస్తూ ఉంటుంది అంటే సువాసనను వ్యాపింపచేస్తుంది అలాగే దివ్యగుణాల యొక్క సువాసన యొక్క విస్తారం కలిగిన ఆత్మిక సారయుక్తులుగా అయ్యారా? ఇప్పుడు స్వయాన్ని పరిశీలన చేసుకోండి - నాలుగు సబ్జక్టుల యొక్క నాలుగు టైటిల్స్ యొక్క ధారణాయోగ్యంగా అయ్యానా? అని. ఒకవేళ పరిశీలన చేసుకోవటం కనుక రాకపోతే ఏ టైటిల్ కట్ అయిపోతుంది?

కొంతమంది పిల్లలు పరిశీలన చేసుకోవాలి అనుకుంటున్నాము కానీ తోయటం ద్వారా బండి నడుస్తుంది అని అంటున్నారు.నిజ సంస్కారం సదాకాలికంగా ఉండటంలేదు దీనిలో ఏ లోపం అని అంటారు? ఇది చేయాలి అనే జ్ఞానమైతే ఉంది త్రికాలదర్శిస్థితియొక్క జ్ఞానమైతే లభించింది కదా? జ్ఞానసాగరులుగా అయ్యారా? ఇప్పుడు ఒకవేళ ఏదైనా బలహీనతకు వశమైనా ఆ బలహీనత గురించి తెలుసుకుంటున్నారు కూడా దాని వర్ణన కూడా చేస్తున్నారు మరియు దానిని తొలగించుకునే పాయింట్స్ కూడా వర్ణన చేస్తున్నారు వర్ణన చేస్తున్నప్పటికీ ఏది చేయాలనుకుంటున్నారో అది చేయలేకపోతున్నారు. జ్ఞానమైతే బుద్ధిలో పూర్తిగా ఉంది కానీ కానీ ఎంత జ్ఞానసాగరులుగా ఉన్నారో అంతగా వెనువెంట శక్తిశాలిగా కూడా ఉన్నారా? ఈ సమానత మంచిగా లేని కారణంగా తెలుసుకుంటున్నప్పటికీ చేయలేకపోతున్నారు. ఎవరైతే పరిశీలన చేసుకోరో ఆ ఆత్మలకు సమానతలో ఉండే బ్లెస్‌ఫుల్ (ఆశీర్వాదాల) టైటిల్ కట్ అయిపోతుంది, వారు స్వయానికి ఆశీర్వాదం ఇచ్చుకులేరు మరియు బాబా నుండి తీసుకోలేరు మరియు ఇతరాత్మలకు కూడా ఇవ్వలేరు. ఎందుకంటే పరిశీలన అనేది నిజ సంస్కారంగా అవ్వటంలేదు. పరిశీలన ఉండటంలేదు మరియు పరివర్తన కూడా ఉండటంలేదు. పరిశీలకులుగా కానివారు నిర్మాతలుగా కూడా కాలేరు. స్వయం యొక్క, ఇతరాత్మల యొక్క మరియు విశ్వం యొక్క నిర్మాతలుగా కాలేరు. క్రొత్త ప్రపంచాన్ని తయారు చేసేవారు మరియు క్రొత్త జీవితాన్ని ఇచ్చేవారు అనే ఈ మహిమకు అధికారిగా కాలేరు. అందువలన ఇప్పుడు పరిశీలకులుగా అవ్వండి. ఎలా అయితే అమృతవేళ యొక్క ముఖ్య విషయాన్ని అందరు కలిసి దృఢసంకల్పం ఆధారంగా స్వయాన్ని మరియు సర్వ సహయోగులను సఫలతామూర్తిగా తయారుచేసారో అలాగే ఈ విషయాన్ని కూడా ముఖ్యంగా తెలుసుకుని ఒకరికొకరు సహయోగిగా అయ్యి సఫలతామూర్తిగా అవ్వండి. అప్పుడే అన్ని కార్యాలు సంపన్నం అవుతాయి.

వర్తమాన సమయంలో విశేషంగా ఎక్కువ మందిలో రెండు బలహీనతలు కనిపిస్తున్నాయి. వాటి యొక్క సమాప్తి లేదా ఆ రెండు విషయాలలో ఎప్పుడైతే సఫలతామూర్తిగా అవుతారో


Created by Universal Document Converter

అప్పుడే ఈ విషయాన్ని సఫలం చేసుకోగలరు. ఆ రెండు బలహీనతలు ఏమిటంటే - సోమరితనం మరియు బద్ధకం. వీటిని తొలగించుకునే సాధనం - పరిశీలకులుగా అవ్వాలి. 99శాతం పురుషార్థులలో ఏదోక రూపంలో సోమరితనం మరియు బద్ధకం అంశ రూపంలో అయినా, వంశ రూపంలో అయినా ఉన్నాయి. మహారథులలో అంశ రూపం ఏమిటి? గుఱ్ఱపు సవారీలలో వంశ రూపం ఏమిటి? దానిని తెలుసుకుంటున్నారా? అంశరూపం అంటే నా స్వభావం లేదా నా సంస్కారం అనటం. ఇది నా భావన కాదు అంటారు కానీ మాట లేదా నయనాలు, నడవడిక, రేఖలు అలా ఉంటాయి రూపం అలా ఉండదు ఇది అంశమాత్రం. సంపూర్ణ విజయీ అవ్వటంలో సోమరితనం మరియు రాయల్ రూపం యొక్క బద్ధకం ఇవే విఘ్నాలు. గుఱ్ఱపుసవారీలలో లేదా రెండవ డివిజన్‌లో పాస్ అయ్యే ఆత్మలలో వంశం ఏ రూపంలో ఉంటుంది? వారి రూపం ఏమిటంటే - ప్రతి విషయంలో, ప్రతి మాటలో ఒక సాధారణమైన మాట ఉంటుంది. సోమరితనం మరియు బద్ధకానికి సంబంధించిన మాట ఏమిటి? వారు సదా స్వయాన్ని రక్షించుకునే పాయింట్స్ చెప్పటంలో లేదా విషయాలు తయారు చేయటంలో చాలా ప్రవీణులుగా ఉంటారు. స్వయాన్ని నిర్దోషిగా మరియు ఇతరులపై దోషం పెట్టటంలో తెలివైనవారిగా ఉంటారు. న్యాయవాదులుగా ఉంటారు కానీ నియమస్వరూపంగా ఉండరు. ఎలా అయితే న్యాయవాదులు అసత్యకేసుని సత్యంగా ఋజువు చేసి నిర్దోషిని దోషిగా చేస్తారో అలాగే రెండవ డివిజన్ వారు ఎప్పుడు కూడా స్వయాన్ని దోషిగా తెలుసుకున్నప్పటికీ దోషిగా ప్రసిద్ధం అవ్వరు. అందువలనే న్యాయవాదులుగా ఉంటారు కానీ నియమస్వరూపులుగా ఉండరు. వారి నోటి నుండి ఇవే మాటలు వస్తాయి - నేను ఇది చేసానా? నేను ఇది మాట్లాడానా? నా మనస్సులో అయితే ఏమీ లేనే లేదు అలా వచ్చేసింది అంటే ఏమయ్యింది? అలా జరిగిపోతే ఏమయ్యింది?మంచిగా చేసుకుంటాను. తర్వాత ఏమిటి అనే మాట మాట్లాడుతూ ఉంటారు. ఎలా అయితే సృష్టిచక్రం గురించి చెప్పేటప్పుడు తర్వాత ఏమిటి, తర్వాత ఏమిటి అంటూ మొత్తం కథ చెప్తారు కదా! సత్యయుగం తర్వాత ఏమయ్యింది, త్రేతా వచ్చింది తర్వాత ఏమయ్యింది,ద్వాపరయుగం వచ్చింది.....తర్వాత ఏమిటి అనే మాటతో మొత్తం చక్రం యొక్క కథ వినిపిస్తున్నారు అలాగే ఆ న్యాయవాది ఆత్మలు తర్వాత ఏమయ్యింది అనే మాట ఆధారంగా ఇతరులపై మొత్తం చక్రం నడిపించేస్తారు. స్వయాన్ని సాక్షిగా చేసేసుకుంటారు లేదా అతీతంగా చేసేసుకుంటారు లేదా విడిపించేసుకుంటారు తర్వాత ఏమిటి అనే మాటతో అంటే ఈ ఒక సంకల్పంతో సోమరితనం మరియు రాయల్ బద్ధకం యొక్క అంశం లోలోపలే పెరిగిపోతూ ఉంటుంది మరియు ఆ ఆత్మను శక్తిశాలిగా చేయడానికి బదులు నిర్బలంగా తయారుచేసేస్తారు. ఇది రెండవడివిజన్ అంటే గుఱ్ఱపుసవారీ ఆత్మలలో సోమరితనం మరియు బద్ధకం వంశ రూపంలో ఉంటుంది. ఈ అంశం లేదా వంశాన్ని సమాప్తి చేసుకునేటందుకు పరిశీలకులుగా అవ్వటం చాలా అవసరం. 8 రోజులలో ఒక రోజు పరిశీలకులుగా అవుతున్నారు మిగతా 7 రోజులు సోమరిగా ఉంటున్నారు అంటే 7 రోజులది సంస్కారంగా అవుతుందా లేక ఒక రోజుది సంస్కారంగా అవుతుందా? అందువలనే జాగ్రత్తగా ఉండడానికి బదులు సహజంగా మరియు సోమరిగా అయిపోతున్నారు. వారి ఫలితం ఎలా ఉంటుంది? వారు విశ్వకళ్యాణకారిగా, సర్వశక్తుల మహాదానిగా, వరదానిగా అవుతారా? అందువలన ఇప్పుడు ఈ రెండు విషయాలను అంశరూపంలో మరియు వంశరూపంలో ఏ రూపంలో ఉన్నా వాటిని ఇప్పటి నుండి తొలగించుకుంటేనే చాలా సమయం విజయీగా అయ్యే సంస్కారంతో విజయీమాలలో మణిగా అవుతారు.


Created by Universal Document Converter

ఇలా వినటం మరియు స్వరూపంగా అయ్యేవారికి, సంకల్పాన్ని ఒక సెకనులో సాకారంలోకి తీసుకువచ్చేవారికి, సర్వాత్మలకు లైట్‌హౌస్‌గా మరియు మైట్‌హౌస్‌గా అయ్యే సర్వశక్తులతో సంతుష్టం చేసేవారికి, సంతుష్టమణులకు, మస్తకమణులకు, సదా స్వయంపై మరియు ప్రతి సంకల్పంపై పరిశీలకులుగా అయ్యేవారికి,క్రొత్త ప్రపంచ నిర్మాతలకు మరియు విశ్వకళ్యాణి ఆత్మలకు పరమాత్మ మరియు సర్వశ్రేష్ట ఆత్మ అయిన బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు శుభరాత్రి మరియు నమస్తే.

# ఉన్నతపదవి బుకింగ్ చేసుకునేటందుకు లోతైన రూపం ద్వారా పరిశీలన అవసరం .....21-6-74

నియమం మరియు ఆజ్ఞలో ఉండేవారు, విశ్వరాజ్యం యొక్క స్థాపన చేసేటువంటి, సర్వశక్తులు లేదా సర్వగుణాల రూపి ఖజానాతో సంపన్నంగా చేసేటువంటి త్రిమూర్తి రచయిత శివబాబా మాట్లాడుతున్నారు -

ఈరోజు అదృష్టవంతులైన విశేషాత్మల యొక్క విశేషత చూస్తున్నారు. కొంతమంది తమ విశేషతను కూడా యదార్ధరీతిలో తెలుసుకోవటం లేదు, కొంతమంది తెలుసుకుంటున్నారు కానీ వారు తమ విశేషతను కార్యంలో ఉపయోగించటంలేదు మరియు కొంతమంది తెలుసుకుంటున్నప్పటికీ సదా ఆ విశేషతలో స్థిరంగా ఉండటంలేదు. వారు అప్పుడప్పుడు విశేషాత్మగా అవుతున్నారు మరియు అప్పుడప్పుడు సాధారణ ఆత్మగా అయిపోతున్నారు. కోట్లలో కొద్దిమంది అంటే పూర్తి బ్రాహ్మణ పరివారంలో చాలా కొద్దిమంది ఆత్మలు తమ విశేషతను తెలుసుకుంటున్నారు కూడా, విశేషతలో ఉంటున్నారు కూడా మరియు కర్మలోకి వస్తున్నారు కూడా అంటే తమ విశేషతతో ఈశ్వరీయ కార్యంలో సహయోగిగా అవుతున్నారు. ఇటువంటి సహయోగి ఆత్మలు బాప్‌దాదాకి అతి స్నేహి. అటువంటి ఆత్మలు సదా సరళయోగిగా, సహజయోగిగా మరియు స్వతహాయోగిగా ఉంటారు. వారి మూర్తిలో సదా సర్వశక్తివంతుని సమీప సంతానం యొక్క నషా మరియు సంతోషం స్పష్టంగా కనిపిస్తుంది అంటే సదా సర్వప్రాప్తి సంపన్న లక్షణాలు వారి మస్తకం ద్వారా, నయనాల ద్వారా మరియు ప్రతి కర్మ ద్వారా అనుభవం అవుతాయి. వారి బుద్ధి సదా సదా బాబా సమానంగా అయ్యే ఒకే స్మృతిలో ఉంటుంది. అటువంటి ఆత్మల ప్రతి అడుగు బాప్‌దాదా అడుగు వెనుక స్వతహాగా పడుతూ ఉంటుంది.

అటువంటి ఆత్మలలో ముఖ్యంగా మూడు విషయాలు కనిపిస్తాయి. అవి ఏమిటి? మూడు సంబంధాలు నిలుపుకునే త్రిమూర్తి స్నేహి ఆత్మలు మూడు విషయాలలో సంపన్నంగా ఉంటారు. తండ్రి సంబంధంలో వారిలో ఏ విశేషత ఉంటుంది? – ఆజ్ఞాకారిగా ఉంటారు. శిక్షకుని రూపంలో ఏమి విశేషత ఉంటుంది? శిక్షణలో నమ్మకదారిగా ఉంటారు. సద్గురువు యొక్క సంబంధంతో ఆజ్ఞాకారిగా ఉంటారు. ఈ మూడు విశేషతలు త్రిమూర్తి స్నేహి ఆత్మలలో స్పష్టంగా కనిపిస్తాయి. ఇప్పుడు మూడు విషయాలు ఎంత శాతంలో ఉన్నాయి అని స్వయాన్ని చూసుకోండి. రోజంతటి దినచర్యలో మూడు సంబంధాల యొక్క విశేషతలు కనిపిస్తున్నాయా? వీటి ద్వారానే మీ ఫలితాన్ని తెలుసుకోగలరు. కొంతమంది తండ్రికి స్నేహిగా, లేదా విశేషంగా శిక్షకునికి స్నేహిగా, లేదా

Created by Universal Document Converter

సద్గురువుకి స్నేహిగా అయ్యి కూడా నడుస్తున్నారు కానీ త్రిమూర్తి స్నేహిగా అవ్వాలి. మూడింటిలో పాస్ శాతం ఉండాలి. ఒక విషయంలో పాస్‌విత్‌ఆనర్‌గా అయ్యి రెండు విషయాలలో మార్కులు తక్కువ అయితే ఫలితంలో బాబాకి సమీపంగా ఉండే ఆత్మలలోకి రారు అందువలన మూడింటిలో మీ శాతాన్ని మంచిగా చేసుకోండి. మాస్టర్ సర్వశక్తివంతులు కనుక ప్రతి సబ్జక్టులో మరియు ప్రతి విశేషతలో అధికారులు కనుక వ్యర్ధ సంకల్పాలను తొలగించుకోవటంలో కూడా అధికారులుగా అవ్వండి. విశ్వానికి అధికారి అయిన బాబాకి సంతానం అని అనిపించుకుంటున్నప్పుడు మీరు మీ స్వభావాలపై, సంస్కారాలపై మరియు సంకల్పాలపై విజయీగా అయ్యే అధికారిగా అవ్వలేరా? ఎవరిలో అయితే స్వయంలో అన్నింటిపై నియమం మరియు ఆజ్ఞానుసారం నడిపించే అధికారం ఉంటుందో వారే విశ్వంలో నియమం మరియు ఆజ్ఞతో ఉండే రాజ్యాన్ని నడిపించగలరు. ఒకవేళ ఇప్పటి నుండి నియమం మరియు ఆజ్ఞానుసారం నడిచే సంస్కారం కనిపించకపోతే భవిష్యత్తులో కూడా విశ్వంపై రాజ్యం నడిపించలేరు. నడిచేవారే నడిపించేవారిగా అవుతారు. నడవటంలో బలహీనంగా ఉంటూ నడిపించే నమ్మకం పెట్టుకుంటే అది స్వయాన్ని సంతోషపరుచుకోవటం. మొదట స్వయాన్ని అడగండి - నా సంకల్పం నియమం మరియు ఆజ్ఞానుసారం ఉందా? అని. నా స్వభావం నియమం మరియు ఆజ్ఞానుసారం ఉందా? ఒకవేళ నియమపూర్వకంగా లేకపోతే కనుక మాస్టర్ సర్వశక్తివంతులు అనే అధికారం ఉంటుందా? సర్వశక్తివంతులు ఎప్పుడు, ఎవరికి వశీభూతం అవ్వరు. ఇలా అయ్యారా?

ఇప్పుడు పురుషార్ధీలకు స్వయం పరిశీలన చేసుకునే సమయం నడుస్తుంది. పరిశీలన చేసుకునే సమయంలో పరిశీలన చేసుకోకపోతే తమ భాగ్యాన్ని పరివర్తన చేసుకోలేరు. ఎవరు ఎంతగా లోతైన రూపంతో స్వయం యొక్క పరిశీలన చేసుకుంటారో అంతగానే భవిష్యత్తులో ఉన్నత పదవికి బుకింగ్ జరుగుతుంది. పరిశీలన చేసుకోవటం అంటే బుకింగ్ చేసుకోవటం. ఇలా చేసుకుంటున్నారా? లేదా బుకింగ్ సమాప్తి అయిపోయిన తర్వాత చేసుకుంటారా? ఎయిర్‌కండీషన్ (ఏ.సి) సీట్ తీసుకున్నారా? ఎయిర్‌కండీషన్ సీట్ కొరకు కండీషన్స్ (నియమాలు) ఉంటాయి. ఎలా అయితే ఎయిర్‌కండీషన్‌లో ఎప్పుడు కావాలంటే అప్పుడు, ఎలా కావాలంటే అలా గాలిని కండీషన్‌లో పెడతారో అలాగే స్వయాన్ని ఎక్కడ కావాలంటే అక్కడ, ఎలా కావాలంటే అలా సెట్ చేసుకుంటే ఎయిర్‌కండీషన్ సీట్ తీసుకోగలరు. దీని కొరకు అన్ని ఖజానాలు జమ అయ్యి ఉన్నాయా? సర్వఖజానాలు ఏమిటి? ఖజానాలు వినిపించటంలో అందరు తెలివైనవారు అలాగే జమ చేసుకోవటంలో కూడా తెలివైనవారిగా అవ్వండి. సర్వఖజానాలు జమ అయ్యి ఉండాలి. ఒకవేళ ఒకటి తక్కువగా ఉన్నా ఎయిర్‌కండీషన్ సీట్ లభించదు. మొదటి డివిజన్‌లోకి వస్తారు. ఇప్పుడు మీ బుకింగ్ చూసుకోండి. ఇప్పుడైతే మీకు ఇంకా అవకాశం ఉంది. కానీ అవకాశం అయిపోతే మరలా ఏం చేస్తారు? అందువలన ఇప్పుడు ముఖ్య పురుషార్ధం చేయాలి. ప్రతి సమయం, ప్రతి విషయంలో, ప్రతి సబ్జక్టులో మరియు ప్రతి సంబంధం యొక్క విశేషతలో స్వయాన్ని పరిశీలన చేసుకోవాలి. అర్ధమైందా!

**ఇలా త్రిమూర్తి స్నేహి ఆత్మలకు, స్వయం యొక్క మరియు విశ్వం యొక్క జ్ఞానంలో త్రికాలదర్శి ఆత్మలకు, మూడవనేత్రం ద్వారా స్వయం యొక్క సూక్ష్మ పరిశీలన చేసుకునేవారికి, బాప్‌దాదాకి సదా సమీపంగా, స్నేహిగా మరియు సదా సహయోగిగా ఉండేవారికి, నియమం మరియు ఆజ్ఞలో సదా నడిచే విశేషాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు శుభరాత్రి మరియు నమస్తే.**


Created by Universal Document Converter

# రాజయోగులే విశ్వరాజ్యాధికారి......24-6-74

సర్వశ్రేష్ఠ సహజయోగి, రాజయోగి,కర్మయోగి,జ్ఞానయోగిగా తయారుచేసి మహిమాయోగ్యంగా మరియు పూజాయోగ్యంగా తయారుచేసే సదా పూజ్యుడు, యోగేశ్వరుడైన శివబాబా మాట్లాడుతున్నారు -

మీరందరు స్వయాన్ని యోగిగా భావిస్తున్నారా? యోగి అనే టైటిల్ మీ అందరికి లభించిందా? యోగి అయినప్పటికీ మీరందరు ఒకే విధమైన యోగీలు కాదు నెంబర్‌వారీగా ఉంటారు. ఎలా అయితే ఏదైనా చదువు చదువుకున్న తర్వాత పరిక్ష పాస్ అయిన తర్వాత సర్టిఫికెట్ లభిస్తుంది లేదా డిగ్రీ యొక్క సర్టిఫికెట్ లభిస్తుంది. అనేటప్పుడు కూడా వీరు డాక్టర్, వీరు లాయర్ అని అంటారు. అలాగే ఇక్కడ కూడా జ్ఞానసాగరుడైన బాబా ద్వారా యోగి మరియు భోగి జీవితం యొక్క జ్ఞానం లభించింది. భోగి తర్వాత మరజీవ అయ్యారు కనుక ఇక్కడ కూడా బ్రహ్మాకుమారీ మరియు బ్రహ్మాకుమార్ యొక్క టైటిల్ స్వతహాగానే లభిస్తుంది మరియు అలాగే యోగి యొక్క టైటిల్ కూడా లభిస్తుంది కానీ నెంబర్‌వారీగా లభిస్తుంది. దీనిలో తేడా ఏమిటి? యోగం యొక్క మహిమ - సహజయోగం, నిరంతరయోగం, కర్మయోగం లేదా జ్ఞానయోగం మరియు బుద్ధియోగం. ఎలా అయితే వైద్యులకు లేదా మిలట్రీ వారికి రకరకాలైన గ్రేడ్స్ ఉంటాయి అలాగే ఇక్కడ కూడా యోగులలో కర్మయోగులు, బుద్ధియోగులు ఉంటారు. ఇక్కడ కూడా కొందరు అన్ని లక్షణాలు కలిగి ఉంటారు, కొందరు ఒకటి, రెండింటిలో ఉంటారు, అన్నింటిలో ఉండరు. ఎవరికైనా బుద్ధియోగం ఉంటే వారికి కర్మయోగం ఉండదు, ఎవరైనా కర్మయోగిగా ఉంటే వారు సహజయోగిగా ఉండరు లేదా ఎవరైతే జ్ఞానంలో సదా ఉండరో వారిని జ్ఞానయోగి అని అనరు. ఇక్కడ కూడా ఒకే టైటిల్ లభిస్తుంది కనుక మీరు ఏదైతే ఇతరులకు యోగం యొక్క మహిమ వినిపిస్తున్నారో దానిని స్వయంలో ధారణ చేయండి. రాజయోగం అంటే ఎవరైతే కర్మేంద్రియాలపై విజయం పొంది వాటిపై రాజ్యం చేస్తారో వారు భవిష్యత్తులో కూడా శ్రేష్ఠపదవి పొందుతారు. శక్తిశాలి యోగం చేసేవారినే రాజయోగి అని అంటారు మిగతావారిని యోగి అని అంటారు కానీ రాజయోగి అని అనరు. ఇప్పుడు ఇది పరిశీలన చేసుకోండి - నేను అన్ని టైటిల్స్ ధారణ చేసే యోగిగా అయ్యానా? అని. కొంతమంది 8,10 చేస్తున్నారు మరియు కొంతమంది ఒకటి, రెండు చేస్తున్నారు.

ఎలా అయితే డాక్టర్, లాయర్ మరియు ఇంజనీర్, మిలట్రీలో ఇవన్నీ ఉంటాయి. ఎలా అయితే బెనారస్‌లో యూనివర్శిటి ద్వారా టైటిల్స్ లభిస్తాయి కొందరికి ఒకటి, రెండు, లేదా ఆరు, కొందరికి ఎనిమిది, పది అలాగే ఇక్కడ కూడా టైటిల్స్ లభిస్తాయి. నేను యోగిని అని కేవలం దీనిలోనే సంతోషపడిపోకూడదు. యోగానికి ఏదైతే మహిమ చేయబడుతుందో వాటన్నింటిని ఒకవేళ మీ జీవితంలో ధారణ చేస్తే కనుక ఎవరు ఎంతగా ఇక్కడ మహిమాయోగ్యంగా అవుతారో వారు అక్కడ అంతగా పూజాయోగ్యంగా అవుతారు. లౌకికంలో కూడా కొడుకు తండ్రిని పూజించరు కానీ తండ్రిని పూజ్యనీయులు అని అంటారు కదా? అలాగే సత్యయుగంలో ప్రజలు మీకు పూజ చేయరు కానీ మిమ్మల్ని పూజ్యనీయులు అని అంటారు అంటే గౌరవం ఇస్తారు. మీలో ఎన్ని టైటిల్స్ ధారణ చేసాను అనే లిస్ట్ తీయండి మరియు దేనిలో లోపంగా ఉంది అని పరిశీలన చేసుకోండి. పాస్ అయినప్పుడే టైటిల్ కూడా లభిస్తుంది. ఇప్పుడు మీలో మీ సహజయోగి స్థితి


Created by Universal Document Converter

కనిపించాలి అందరు మీ సహజయోగాన్ని అనుభవం చేసుకోవాలి అప్పుడే పాస్ అని అంటారు. అలాగే జ్ఞానయోగంలో కూడా జ్ఞానానికి ఏదైతే మహిమ ఉందో అది నేను నాలో ధారణ చేసానా? అని చూసుకోండి అప్పుడే స్వయానికి స్వయమే మీ నెంబర్ తెలుసుకోగలరు. ఎవరైనా చదువు చాలా శక్తిశాలి అని అంటే అది జ్ఞానం యొక్క మహిమ కదా మీది కాదు. కనుక ఇప్పుడు జ్ఞానానికి ఎన్ని పేర్లు ఉన్నాయో అవన్నీ నేను ధారణ చేసానా? అని చూసుకోండి.

ఒకవేళ జ్ఞానం మరియు యోగం యొక్క అన్ని టైటిల్స్ ధారణ చేయకపోతే విశ్వమహారాజుగా లేదా విశ్వమహారాణీగా కాలేరు. పాస్‌విత్‌ఆనర్ కాకపోయినా కనీసం పాస్ అయినా అవ్వాలి పాస్ అవ్వాలంటే కూడా 75 శాతం మార్కులు రావాలి అంటే ఈ అన్ని ధారణలు లేదా యోగ్యతలు అన్నీ అందరికి మీలో కనిపించాలి. రోజంతటి చార్ట్‌లో 24 గంటలు ఉంటాయి వాటిలో 8 గంటలు విశ్రాంతికి ఇక మిగిలినవి 16 గంటలు 16 గంటలలో ముప్పావువంతు అంటే 12 గంటలు కానీ ఎవరికైతే బుద్ధితో ఎక్కువ పని ఉంటుందో వారికి 3 గంటలు విశ్రాంతి ఇస్తారు అలాగే బాబా వారిగా అయిన కారణంగా ఒక గంట లభిస్తుంది ఈవిధంగా 8 గంటలు మిగిలాయి కనుక సహజయోగి, రాజయోగి మరియు జ్ఞానం మరియు యోగానికి ఏవైతే టైటిల్స్ ఉన్నాయో అవి మీలో 8 గంటలు పూర్తిగా ఉండాలి దీని ద్వారా ఇతరాత్మలు కూడా అనుభవం చేసుకుంటారు లేదా సర్టిఫికెట్ ఇస్తారు – ఈ లక్షణాలన్నీ వీరిలో ఉన్నాయి అని అప్పుడే వీటిలో 75 శాతం మార్కులు వస్తాయి.

ఎవరైతే మహారథీ అంటే పాస్‌విత్‌ఆనర్ అయ్యేవారి నిద్రా సమయం కూడా యోగయుక్త స్థితిలో లెక్కించబడుతుంది. నిద్రించే సమయంలో వారి స్థితి ఎలా ఉంటుందంటే పాత్ర సమాప్తి చేసుకుని పరంధామంలో ఉన్నట్లు అనిపిస్తుంది మరియు అది యోగంగానే అనుభవం అవుతుంది. బ్రహ్మ నుండి బ్రాహ్మణులు తయారయ్యారు అని మహిమ ఉంది కదా! ఇక్కడైతే బ్రాహ్మణుల నుండి దేవతలుగా అవుతున్నారు. కానీ బ్రహ్మ నుండి బ్రాహ్మణులు అంటే రాత్రి నిద్రించే ముందు ఇదే సంకల్పం ఉంటుంది – ఇప్పుడు నేను నా పాత్రను పూర్తి చేసుకుని కర్మేంద్రియాలతో వేరుగా అయ్యి పరబ్రహ్మానికి వెళ్ళిపోతున్నాను అని అలాగే అమృతవేళ లేచినప్పుడు నేను పాత్ర అభినయించడానికి ఈ ఆధారం తీసుకుంటున్నాను అని అనుభవం చేసుకుంటారు అంటే బ్రహ్మ నుండి బ్రాహ్మణులుగా అయ్యి వచ్చినట్లే కదా! ఇక్కడి నుండి వెళ్ళి మరలా అక్కడ డైరెక్ట్‌గా దేవతగా అయిపోతారు. కానీ ఈ సమయంలోనే అష్టరత్నాలకు మహిమ ఉంది.సాకారంలో బ్రహ్మబాబాని మరియు సరస్వతి తల్లిని చూసారు కదా – వారికి మొదటి మరియు రెండవ నెంబర్ దేని ఆధారంగా లభించింది? వారికి ఎక్కువ సంపాదన నిద్రలో కూడా జమ అయ్యింది కదా? భలే నిద్రపోయేవారు కానీ మేము నిద్రలో లేము మేల్కొనే ఉన్నాము అని అనుభవం చేసుకునేవారు వారి అలసట కూడా దూరం అయిపోయేది ఎందుకంటే ఆత్మిక సంపాదనలో మేల్కొని ఉండేవారికి అలసట అనేది ఉండదు. ఎలా అయితే తల్లి, తండ్రి నిద్రను కూడా యోగంలోకి పరివర్తన చేసుకున్నారో అలాగే మొదటి గ్రేడ్ మహారథీలు కూడా దీనిని అనుసరించాలి. ఇప్పుడు నిద్ర తక్కువ అయిపోవాలి అటువంటి స్థితిని తయారుచేసుకోవాలి. నిద్రను యోగంలోకి మార్చుకోండి మరియు తండ్రిని అనుసరించండి. మొత్తం రోజంతా వారు మీ వలె సాధారణంగానే ఉండేవారు కదా? ఇది ఫస్ట్‌గ్రేడ్ అష్టరత్నాలలోకి వచ్చేవారి గుర్తు. రెండవవారు – 100 మంది మరియు మూడవ వారు – 16000లోకి వచ్చేవారు కానీ ఇక్కడ అందరు మహారథులే,


Created by Universal Document Converter

గుఱ్ఱపుసవారీలు ఎవరు లేరు కానీ మొదటివారు, రెండవ, నెంబర్ వారిగా ఉంటారు అలాగే ఏ కర్మేంద్రియానికి అయినా మీరు ఆజ్ఞ ఇచ్చారు అది అలాగే చేసింది అంటే వారు కర్మయోగులు కానీ రెండవగ్రేడ్ వారు దీనిలో అప్పుడప్పుడు సఫలత పొందుతారు. వీరిలో కూడా అన్ని యోగాలు అనుభవం అవుతాయి కానీ అప్పుడప్పుడు అవ్వవు. మూడవగ్రేడ్ వారి గురించి అయితే మీకు తెలుసు కనుక మీరు మొదటి గ్రేడ్ వారిగా అవ్వాలంటే జ్ఞాన,యోగానికి ఎన్ని టైటిల్స్ ఉన్నాయి అనే లిస్ట్ తీసి వాటిలో నేను ఎన్ని ధారణ చేసాను? అని చూసుకోండి. ఈ క్లాస్ చేయించాలి. బ్రహ్మాకుమార్ లేదా బ్రహ్మాకుమారీ టైటిల్ అయితే అందరికి లభించింది కానీ దీనిలోనే సంతోష పడకూడదు, పూర్తిగా అన్ని టైటిల్స్ ధారణ చేయాలి. మంచిది.

# సర్వసిద్ధుల ప్రాప్తి యొక్క ఆత్మిక నషాలో సదా స్థితులై ఉండండి ....26-6-74

సర్వాత్మల యొక్క జాతకం తెలిసినవారు, సర్వ సిద్ధుల యొక్క దాత, విశ్వంలో కెల్లా సర్వశక్తివంతుడు అయిన శివబాబా అన్నారు -

ఈరోజు జ్ఞాన సూర్యుడైన బాబా ప్రతి సితార యొక్క మస్తకంలో అదృష్టరేఖను చూస్తున్నారు. లౌకిక రీతిలో కూడా భక్తుల ద్వారా హస్తరేఖలతో జాతకాన్ని చూస్తారు, దానిలో ముఖ్యంగా నాలుగు విషయాలు చూస్తారు. ఇక్కడైతే చేతుల ద్వారా కాదు, మస్తకం ద్వారా ముఖ్యమైన నాలుగు విషయాలను చూస్తున్నారు. 1. బుద్ధి లైన్ ఎంత స్పష్టంగా మరియు విశాలంగా ఉంది? 2. ప్రతి సమయం జ్ఞాన ధనాన్ని ధారణ చేయటంలో, తనువు యొక్క కర్మభోగంతో నిర్విఘ్నంగా మరియు మనస్సుతో ఏకీరస సంలగ్నతలో నిమగ్నమయ్యే రేఖ ఇప్పటి వరకు ఎంత నిర్విఘ్నంగా కొనసాగుతూ వచ్చింది? 3. ఈ శ్రేష్ఠ బ్రాహ్మణ జన్మ యొక్క స్మృతి యొక్క ఆయుష్షు దీర్ఘంగా ఉందా, తక్కువగా ఉందా? స్మృతి అంటే జీవించటం, విస్మృతి అంటే చనిపోయే పరిస్థితికి చేరటం. ఇలా మాటిమాటికి జీవిస్తూ మరియు చనిపోయే స్థితికి చేరటం ఈ లెక్క ప్రకారంగా చూస్తే ఆయుష్షు చిన్నదా లేక దీర్ఘంగా ఉందా అనేది లెక్కించటం జరుగుతుంది. 4. మరజీవ జన్మ తీసుకుంటున్నారు కనుక స్నేహం, సంబంధం, సంపర్కం మరియు సర్వశక్తులలో ఎంత వరకు అదృష్టవంతులుగా ఉన్నారు? అదృష్టరేఖలో శాతం లేకుండా తెగిపోకుండా ఉందా? వెనువెంట చదువు మరియు సంపాదనలో సదా సఫలతామూర్తిగా, సదా మరియు సరైన విధంగా ఎంత వరకు ఉన్నారు? ఎంతమంది ఆత్మల పట్ల మహాదాని, వరదాని, కళ్యాణకారిగా అయ్యారు అంటే దానపుణ్యాల రేఖ చిన్నదా పెద్దదా? ఈ విషయాలన్నింటి ద్వారా ప్రతి సితార యొక్క వర్తమానం మరియు భవిష్యత్తుని చూస్తున్నారు.

మీరందరు మీ మస్తకంలోని రేఖలను తెలుసుకోగలుగుతున్నారా లేదా చూసుకోగలుగు తున్నారా? కానీ ఏవిధంగా? బాబా యొక్క హృదయసింహాసనాధికారిగా అయ్యి, స్మృతి తిలకధారిగా అయ్యి, జ్ఞాన సాగరులుగా, శక్తిశాలి స్థితిలో స్థితులై చూస్తే స్పష్టంగా తెలుసుకోగలరు. మీ స్థితిని వదిలేసి మాయ యొక్క వ్యతిరేక స్థితిలో స్థితులై కూర్చుని స్వయాన్ని లేదా ఇతరులని చూస్తే


Created by Universal Document Converter

స్పష్టంగా చూడలేరు. మీ స్థితి ఏది? మీ స్థితి ఏమిటి; దానిలో అన్ని విషయాలు వచ్చేస్తాయి. మీ స్థితి – మాస్టర్ సర్వశక్తివాన్ స్థితి. సదా ఇదే స్థితిలో ఉంటూ ప్రతి కర్మ చేయండి అప్పుడు ఈ స్థితి అనేది మాయ యొక్క సర్వ విఘ్నాల నుండి అతీతంగా, నిర్విఘ్నంగా తయారుచేస్తుంది. లౌకికంగా కూడా ఏదైనా అధికారం ఉన్నవారిని ఎదుర్కొనేటందుకు ఎవరూ సాహసించరు. ఒకవేళ ఎవరైనా తమ అధికారాన్ని ఉపయోగించుకోవడానికి బదులు అధికారాన్ని వదులుకుంటే అటువంటి వారిని సామాన్య మనిషి కూడా ఎదుర్కోవడానికి లేదా వారిని భంగపర్చడానికి లేదా విఘ్నం వేయడానికి అవకాశం తీసుకుంటారు. అదేవిధంగా ఇక్కడ కూడా మీ అధికారాలను, లభించిన సర్వశక్తులను, వరదానాలను ఉపయోగించుకోవడానికి బదులు వదులుకుంటున్నారు. అందువలనే ప్రతి సమయం మాయ మిమ్మల్ని ఎదుర్కోవడానికి సాహసిస్తుంది. మనస్సులో, వాచాలో, కర్మలో, సంబంధంలో, సంపత్తిలో అన్నింటిలోను తలదూర్చడానికి ప్రయత్నిస్తుంది. ఏ విషయంలోను వదలదు ఎందుకంటే మీరు మీ స్థితి నుండి క్రిందకి దిగిపోయి సాధారణంగా అయిపోతున్నారు.

మామూలుగా కూడా సాధారణ ఆత్మలు ఎవరైనా అల్పకాలిక సిద్ధిని పొందితే ఎంత అధికారికంగా ఉంటారు! ఇక్కడ అయితే సర్వసిద్ధులు ప్రాప్తించాయి. 1. సదా నిరోగిగా అయ్యే సిద్ధి 2. ఏ ప్రకృతి తత్వాన్ని అయినా వశం చేసుకునే సిద్ధి 3. దుఃఖి, బీద, అశాంతి ఆత్మను అవినాశి ధనవంతులుగా లేదా సదా సుఖిగా చేసే సిద్ధి 4. నిర్బలులని మహా బలవంతులుగా చేసే సిద్ధి 5. సంకల్పాలను ఒక్క సెకండులో ఎక్కడ మరియు ఎలా నిలపాలంటే అలా సంకల్పాలను కూడా వశం చేసుకునే సిద్ధి 6. పంచవికారాల రూపి మహాభూతాలను వశం చేసుకునే సిద్ధి 7.నయనహీనులను త్రినేత్రిగా తయారుచేసే సిద్ధి 8. అనేక పరిస్థితుల అలజడిలో మూర్ఛితం అయిన ఆత్మను స్వస్థితి ద్వారా స్మృహలోకి తీసుకువచ్చే లేదా ప్రాణదానం ఇచ్చే సిద్ధి 9. భ్రమించే ఆత్మకు సదాకాలిక గమ్యాన్నిచ్చే సిద్ధి 10. జన్మజన్మాంతరాలకు ఆయుష్షును పెంచుకునే సిద్ధి 11. అకాల మృత్యువు నుండి రక్షించుకునే సిద్ధి 12. రాజ్యభాగ్యం లేదా కిరీటం, సింహాసనం ప్రాప్తింప చేసుకునే సిద్ధి. ఈవిధంగా సర్వ సిద్ధులను విధి ద్వారా ప్రాప్తింప చేసుకునే ఆత్మలు ఎంత నషాలో ఉండాలి?

మిమ్మల్ని మీరు ఎందుకు మర్చిపోతున్నారు? తీసుకోవలసింది బాబా తోడు అయితే అయ్యేది బాబా నుండి వేరుగా. నావికుడిని వదిలేసి ఒడ్డు గురించి వెతికితే ఒడ్డు దొరుకుతుందా లేక సమయం వ్యర్థం అవుతుందా? ఇటువంటి అమాయక పిల్లలను చూసి బాప్‌దాదాకి దయ వస్తుంది. కానీ ఎంత వరకు? ఎంత వరకు అయితే బాబా నుండి దయ తీసుకోవలసిన అవసరం లేదా కోరిక ఉంటుందో అంత వరకు ఇతరాత్మల పట్ల దయాహృదయులుగా కాలేరు. స్వయమే తీసుకునేవారిగా ఉంటే అటువంటి వారు ఇతరులకు ఇచ్చే దాతగా ఉండలేరు. బికారి అయిన వారు బికారిని సంపన్నంగా చేయలేరు కదా! అల్పకాలికంగా కొన్ని శక్తుల ఆధారంగా ఇతరులపై కొద్ది సమయం వరకు ప్రభావాన్ని వేయగలరు కానీ సదాకాలికంగా సర్వులను సంపన్నంగా తయారుచేయలేరు. మంచిది మంచిది అని అనేటంత వరకు అనుభవం చేయించగలరు కానీ కోరికంటే ఏమిటో తెలియని స్థితి వరకు తీసుకురాలేరు. మంచిది, మంచిది అని అనేటంత వరకు ఉంటారు,సర్వ ప్రాప్తుల యొక్క కోరిక పూర్తి అవ్వదు. ఎందుకంటే స్వయమే బాబా ద్వారా లేదా సర్వ సహయోగి ఆత్మల ద్వారా సహయోగం, స్నేహం, ధైర్యం, ఉత్సాహ ఉల్లాసాలు తీసుకోవాలనే కోరిక ఉన్నవారు మరియు ఏ రకమైన ఆధారాన్ని అయినా తీసుకునేవారు సర్వాత్మల


Created by Universal Document Converter

కొరకు నిమిత్త ఆధారమూర్తిగా కాలేరు. ప్రకృతికి లేదా పరిస్థితికి లేదా వ్యక్తికి లేదా వైభవానికి ఆధీనంగా ఉండే ఆత్మ ఇతరాత్మలను కూడా సర్వాధికారిగా తయారు చేయలేదు. అందువలన మీ సర్వసిద్ధుల గురించి తెలుసుకుని వాటిని ఉపయోగించండి. కానీ నిమిత్తమాత్రంగా అయ్యి ఉపయోగించండి. నాది అనే భావనను మర్చిపోయి శ్రీమతం ఆధారంగా ప్రతి సిద్ధిని ఉపయోగించండి. ఒకవేళ నాది అనే భావనలోకి వచ్చేసి ఏ సిద్ధిని అయినా ఉపయోగించారంటే ఏమవుతుంది? శ్రేష్ఠ పదవికి బదులు శిక్షకి అర్హులవుతారు. సాక్షి స్థితి లేకపోతే శిక్ష అనుభవించవలసి ఉంటుంది. అందువలన సదా స్మృతి స్వరూపంగా మరియు సిద్ధి స్వరూపంగా అవ్వండి.

# అవ్యక్తస్థితిలో స్థితులవ్వటం ద్వారా పురుషార్ధం యొక్క వేగంలో తీవ్రత.....30-6-74

ప్రకృతి మరియు వికారాల ఆకర్షణలకు సదా అతీతంగా ఉండేటువంటి, విశ్వం యొక్క సర్వాత్మలకు సేవ చేసేటువంటి మరియు సదా విదేహి పరమపిత పరమాత్మ శివబాబా మాట్లాడుతున్నారు -

ఈరోజు పిల్లలందరికి సూక్ష్మవతనం యొక్క సమాచారం చెప్తున్నాను. మీ అందరికి సూక్ష్మవతనం షైర్ చేయాలి అంటే ఒకసారి వతనం తప్పకుండా చూడాలి అని అందరికి అభిరుచి ఉంటుంది కదా? ఈ కోరిక లేదా సంకల్పం ఎందుకు ఉంటుందో తెలుసా? ఎందుకంటే బాప్‌దాదా సూక్ష్మవతనవాసి అయ్యి పాత్ర అబినయిస్తున్నారు అందువలన మేము కూడా ఒకసారి బాప్‌దాదాతో కలిసి ఈ అనుభవం చేసుకోవాలి అనే సంకల్పం వస్తుంది అందువలన బాప్‌దాదాయే తన అనుభవం చెప్తున్నారు. అన్నింటికంటే ముఖ్యంగా అనుభవం చేసుకోవటం లేదా వినే దృశ్యం ఏ సమయంలో ఉంటుందో ఇది అయితే తెలుసు కదా! విశేషంగా పిల్లల కొరకు అమృతవేళ సమయం నిశ్చితమై ఉంది. తర్వాత విశ్వం యొక్క ఇతరాత్మలకు, శక్తిననుసరించి భావనకు ఫలం ఇవ్వటం లేదా ఏదైనా రజోప్రధాన కర్మ అల్పకాలికంగా ఏ ఆత్మల ద్వారా జరుగుతూ ఉంటుందో వారికి కూడా ఆ కర్మలననుసరించి అల్పకాలిక ఫలం ఇచ్చేటందుకు, వెనువెంట సత్యమైన భక్తుల యొక్క పిలుపు వినేటందుకు మరియు భక్తులకు రకరకాలైన భావనలను అనుసరించి సాక్షాత్కారం చేయించేటందుకు మరియు ఇప్పటి వరకు కూడా నలువైపుల దాగి ఉన్న కల్పపూర్వపు బ్రాహ్మణాత్మలకు సందేశం ఇచ్చేటందుకు, పిల్లలను నిమిత్తంగా చేసే కార్యంలో వైజ్ఞానికుల పరిస్థితి చూసేటందుకు, జ్ఞానీ ఆత్మలకు, స్నేహి,సహయోగి పిల్లలకు రోజంతటిలో ఈశ్వరీయ సేవ చేసేటందుకు లేదా మాయాజీత్ అవ్వటంలో ధైర్యం ఉన్న పిల్లలకు బాబా సహాయం చేస్తారు అనే నియమం ప్రకారం వారికి సహాయం చేసే కర్తవ్యంలో డ్రామానుసారం నిమిత్తంగా అయ్యారు.

బ్రహ్మాబాబా అవ్యక్తశరీరధారిగా అంటే శరీర బంధనలో లేని కారణంగా ఇప్పుడు తీవ్ర వేగంతో బాబాకి సహయోగిగా అయ్యారు. అలా వ్యక్తంలో సహయోగిగా కాలేరు. ఎందుకు అవ్వలేరు? కారణం ఏమిటి? వ్యక్తం మరియు అవ్యక్తంలో తేడా ఎందుకు వస్తుంది అంటే వ్యక్త

Created by Universal Document Converter

శరీరంలో ఉన్నప్పుడు వ్యక్త శరీరానికి సమయం ఉపయోగించాల్సి ఉంటుంది. మరియు అప్పుడప్పుడు కర్మభోగం పట్ల కూడా నిమిత్తంగా ఉన్న మన సర్వశక్తులను కూడా ఉపయోగించాల్సి ఉంటుంది. వ్యక్త శరీరంలో ఉన్నప్పుడు స్వయం పట్ల, పిల్లల పట్ల మరియు విశ్వం పట్ల ఈ మూడింటికి సమయం ఇవ్వాల్సి ఉపయోగించాల్సి ఉంటుంది మరియు వ్యక్త శరీరధారిగా ఉన్న వ్యక్త సాధనాల ఆధారంగా సేవ చేయాల్సి ఉంటుంది కానీ అవ్యక్త రూపంలో స్వయం కోసం కూడా సాధనాలను ఆధారం తీసుకోవాల్సిన అవసరం ఉండదు. ఇలా ఒకటి - సంపూర్ణంగా అయిన కారణంగ సంపూర్ణ తీవ్రగతి, రెండవది- స్వయం పట్ల సమయం మరియు శక్తులు ఉపయోగించవలసిన అవసరం లేని కారణంగా సేవలో తీవ్రగతి, మూడవది - వినాశి సాధనాల ఆధారం లేని కారణంగా సంకల్పాల వేగం కూడా తీవ్రంగా ఉంటుంది, సంకల్పం ద్వారా ఎక్కడికైనా చేరుకోవటంలో మరియు వినాశి శరీరం ద్వారా ఎక్కడికైనా చేరుకోవటంలో సమయం మరియు శక్తికి ఎంత తేడా వస్తుంది! అలాగే వ్యక్తం మరియు అవ్యక్తం యొక్క వేగంలో కూడా తేడా ఉంటుంది.

వైజ్ఞానికులు సమయాన్ని మరియు తమ శక్తిని అంటే శ్రమను, సాధనాల విస్తారాన్ని సూక్ష్మంగా మరియు చిన్నవిగా చేసేస్తున్నారు. తక్కువలో తక్కువ ఒక సెకను వరకు చేరుకునే తీవ్ర పురుషార్థం చేస్తున్నారు. ఎలా అయితే వినాశనానికి నిమిత్తమైన ఆత్మల వేగం సూక్ష్మం మరియు తీవ్రం అవుతూ ఉందో అలాగే స్థాపనకు నిమిత్తమైన ఆత్మల వేగం మరియు స్థితి సూక్ష్మంగా మరియు తీవ్రంగా ఉండాలి కదా? అప్పుడే రెండు కార్యాలు సంపన్నం అవుతాయి. కనుక ఇప్పుడు వ్యక్త శరీరానికి మరియు అవ్యక్త శరీరానికి తేడా అర్థమైందా? అవ్యక్తమవ్వటమనేది డ్రామానుసారం ఏ సేవకు నిమిత్తమయ్యారో ఈ రహస్యం అర్థం చేసుకున్నారా? బ్రహ్మ యొక్క పాత్ర స్థాపనా కార్యంలో అంతిమం వరకు నిర్ణయించబడి ఉంది. ఎప్పటి వరకు స్థాపనాకార్యం సంపన్నం అవ్వదో అప్పటి వరకు నిమిత్తంగా అయిన (బ్రహ్మ) ఆత్మ యొక్క పాత్ర సమాప్తి అవ్వదు. ఆయన అంత వరకు రెండవ పాత్ర అభినయించరు. జగత్‌పితకు క్రొత్త విశ్వం యొక్క రచన సంపన్నం చేసే కార్యం డ్రామాలో నిర్ణయించబడి ఉంది. మానవ సృష్టి యొక్క సర్వ వంశావళి యొక్క రచయిత అని బ్రహ్మకే మహిమ ఉంది అందువలనే గ్రేట్ గ్రేట్ గ్రాండ్‌ఫాదర్ అని మహిమ ఉంది. కేవలం స్థితి, స్థానం మరియు వేగం పరివర్తన అయ్యింది కానీ బ్రహ్మ యొక్క పాత్ర ఇప్పటి వరకు అదే.

కొంతమందికి ఇంత సమయం మా బాబా ఏమి చేస్తున్నారు? అని సంకల్పం వస్తుంది. బాబా కూడా ప్రశ్నిస్తున్నారు - బ్రహ్మతో పాటు బ్రాహ్మణుల యొక్క సర్వాత్మల కళ్యాణార్థం నిమిత్తమయ్యే పాత్ర మరియు క్రొత్త ప్రపంచ స్థాపన యొక్క పాత్ర ఏదైతే నిర్ణయించబడి ఉందో అది సమాప్తి అయిపోయిందా? ఇప్పుడు పాత్ర పూర్తి అవ్వలేదు మరియు సృష్టి కూడా పరివర్తన అవ్వలేదు మరి బ్రహ్మ యొక్క పాత్ర ఎలా సమాప్తి అవుతుంది? స్నేహం కారణంగా వతనంలో ఇంత సమయం ఏమి చేస్తున్నారు? అని సంకల్పం వస్తుంది. వతనం యొక్క పాత్ర ఇంత సమయం ఎందుకు మరియు ఎలా అనే సంకల్పం ఎప్పుడు వస్తుంది? ఇది కూడా ఒక గుహ్య రహస్యం. కర్మబంధనతో ముక్తి, సంపన్న ఆత్మ, జనన,మరణ చక్రం సమాప్తి చేసుకున్న ఆత్మ, నిరాకారి బాబాకి మొదటి నెంబర్ సహయోగి ఆత్మ, విశ్వకళ్యాణానికి నిమిత్తమైన మొదటి ఆత్మ, స్వయం పట్ల మరియు విశ్వం పట్ల సర్వ సిద్ధులు పొందిన ఆత్మ ఎక్కడ కావాలంటే అక్కడ, ఎంత



Created by Universal Document Converter

సమయం కావాలంటే అంత సమయం అక్కడ స్వతంత్ర రూపంలో పాత్రను అభినయిస్తుంది. అల్పకాలిక సిద్ధిని పొందే ఆత్మలు తమ సిద్ధి ఆధారంగా తమ రూపాన్ని పరివర్తన చేసుకుంటున్నారు మరి సర్వ సిద్ధులు పొందిన ఆత్మ అవ్యక్త రూపధారి అయ్యి ఎంత సమయం కావాలంటే అంత సమయం డ్రామానుసారం పాత్రను అభినయించలేదా?

ఆత్మ నిరాకారి లేదా అవ్యక్త స్థితి నుండి వ్యక్తంలోకి రావటానికి కారణం ఏమిటి? ఒకటి, కర్మల యొక్క బంధన, రెండవది, సంబంధాల యొక్క బంధన, మూడవది, వ్యక్త సృష్టిలో పాత్ర యొక్క బంధన, నాల్గవది, దేహబంధన. శరీరం తయారవుతుంది ఆత్మకు పాతదాని నుండి క్రొత్త శరీరం ఆకర్షిస్తుంది. ఈ అన్ని బంధనాల గురించి ఆలోచించండి. స్థాపనా పాత్ర యొక్క బంధన ఏదైతే ఉందో అది వ్యక్తంలో కంటే అవ్యక్త రూపంలో ఇంకా తీవ్ర వేగంతో జరుగుతుంది. ఈ కల్పంలో ఇప్పుడు దేహ ఆకర్షణ యొక్క బంధన లేదు, దేహధారి అయ్యి కర్మ బంధనలోకి వచ్చే బంధన సమాప్తి చేసుకున్నారు. ఇలా ఎప్పుడైతే సర్వ బంధనాల నుండి ముక్తి ఆత్మగా అయిపోతారో అప్పుడు ఈ వ్యక్త దేహం లేదా వ్యక్త దేశం ఆత్మను ఆకర్షించదు. ఎలా అయితే విజ్ఞానం ద్వారా అంతరిక్షంలోకి వెళ్ళిపోతున్నారు మరియు భూమి యొక్క ఆకర్షణకు అతీతం అయిపోతున్నారు కనుక భూమి వారిని ఆకర్షించటంలేదు. అలాగే ఎప్పటి వరకు క్రొత్త కల్పంలో క్రొత్త జన్మ మరియు క్రొత్త ప్రపంచంలో పాత్ర అభినయించే సమయం రాదో అప్పటి వరకు ఈ ఆత్మ స్వతంత్రంగా ఉంటుంది మరియు ఈ వ్యక్త బంధనాల నుండి ముక్తిగా ఉంటుంది. అర్ధమైందా!

అందువలన ఇప్పుడు రకరకాలైన సంకల్పాలు చేయకండి. బ్రాహ్మణ పిల్లలతో వెంటే నడుస్తాను, వెంటే జీవిస్తాను అంటే పాత్ర అభినయిస్తాను మరియు వెంటే చనిపోతాను అని బాబా యొక్క ప్రతిజ్ఞ ఏదైతే ఉందో అది పూర్తి చేస్తారు. బ్రహ్మాబాబా పిల్లలతో కలిసి విశ్వ పరివర్తన యొక్క కాంట్రాక్ట్ ఏదైతే తీసుకున్నారో అది సగంలో వదిలేస్తారా ఏమిటి? స్థాపనా కార్యంలో నిమిత్తంగా అయిన పునాది మధ్యలో తొలగిపోతారా ఏమిటి? ఏ కర్మ నేను చేస్తానో నన్ను చూసి అందరు చేస్తారు అనే స్లోగన్ ఏదైతే ఉందో అది కర్మ కోసం నిమిత్తమైన ఆత్మ పూర్తి చేయదా ఏమిటి? ఇప్పుడు సేవ అనే కర్మలో బాబాను చూసి చేస్తున్నారు కదా? కర్మ చేసి చూపించడానికి నిమిత్తంగా అయిన ఆత్మ అంతిమం వరకు తోడుగా మరియు సహయోగిగా తప్పకుండా అవుతుంది. మంచిది ఇవి సంకల్పాలకు జవాబు. అమృతవేళ సమాచారం మరలా మరోసారి చెప్తాను. ఎందుకంటే అది విశేషంగా బాబా మరియు పిల్లల యొక్క సమాచారం దాని విస్తారం చాలా ఉంటుంది. మంచిది.

**ఇలా గుహ్యరహస్యాలను అర్ధం చేసుకునే రాజయుక్త్, యోగయుక్త్, జ్ఞానయుక్త్, యుక్తీయుక్త్, సర్వ గుణాల యుక్త్, ప్రకృతి మరియు వికారాల యొక్క ఆకర్షణకు సదా అతీతంగా ఉండేవారికి, బాబాతో పాటు స్థాపనా కార్యంలో తీవ్రవేగంతో సహయోగి అయ్యేవారికి మరియు సదా స్నేహి ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు, శుభరాత్రి మరియు నమస్తే.**





Created by Universal Document Converter

# ఆత్మికసేన యొక్క ముఖ్యనియమం......30-6-74

ఆత్మికసేన యొక్క ఉన్నతోన్నతమైన సేనాపతి శివబాబా తన పిల్లలతో మాట్లాడుతున్నారు-

ఆత్మికసేన అంటే సదా శస్త్రధారిగా, నియమం మరియు ఆజ్ఞానుసారం నడిచేవారిగా ఉంటారు. సేన యొక్క ముఖ్య గుణం ఇదే కనిపిస్తుంది. కనుక నియమం మరియు ఆజ్ఞ ఎంత వరకు ఉన్నాయి? మీరందరు నియమం మరియు ఆజ్ఞానుసారం నడుస్తున్నారా? ఆత్మికసేన యొక్క ముఖ్య నియమం ఏమిటి దానిలో అన్ని నియమాలు వచ్చేస్తాయి. ఆత్మిక సేన యొక్క ముఖ్య నియమం ఇదే - ఎప్పుడు కూడా మీ దేహాన్ని మరియు ఇతర దేహధారిని చూడకూడదు. బాబా వైపే ప్రతి అడుగు వేయాలి. ఇదే ఆత్మిక సేనకు ముఖ్య నియమం. ఒకవేళ కొద్దిగా అయినా మీ దేహాన్ని లేదా దేహధారిని చూస్తే బాబా వరకు చేరుకోవటం లేదా బాబాని కలుసుకోవటం అనే గమ్యం వరకు చేరుకోలేరు. మంచిది.

# స్వస్థితి యొక్క శ్రేష్ఠత ద్వారా వ్యర్థసంకల్పాల యొక్క అలజడి సమాప్తి......4-7-74

మర్యాదా పురుషోత్తములుగా తయారుచేసేటువంటి, సంపూర్ణ గమ్యానికి సమీపంగా చేర్చేవారు, వ్యర్థంకల్పాల అలజడిని సమాప్తి చేసి శక్తివంతులుగా తయారుచేసేటువంటి మరియు కర్మలగుహ్యగతి తెలిసిన బోళానాథుడైన శివబాబా మాట్లాడుతున్నారు -

మీ సంపూర్ణ గమ్యానికి చేరుకున్నారా?గమ్యానికి చేరుకునే గుర్తులు కనిపిస్తున్నాయా? సంపూర్ణ గమ్యానికి చేరుకునే గుర్తుల యొక్క డబుల్ నషా వస్తుందా? మొదటి నషా - కర్మాతీతం అంటే సర్వ బంధనాల నుండి ముక్తులుగా, అతీతంగా అయ్యి ప్రకృతి ద్వారా నిమిత్తంగా కర్మ చేయటం. ఇటువంటి కర్మాతీతస్థితి యొక్క అనుభవం అవుతుంది. అతీతంగా అయ్యేటందుకు మాటిమాటికి పురుషార్థం చేయాల్సిన అవసరం ఉండదు. చేసేవారు మరియు చేయించే ఈ కర్మేంద్రియాలు స్వయంతో వేరు అని సహజంగా మరియు స్వతహాగా అనుభవం అవుతుంది.రెండవ నషా - విశ్వయజమానిగా అయ్యే నషా. స్థూల శరీరం లేదా వస్త్రం తయారయ్యి ఉంది, ఎదురుగా కనిపిస్తుంది మరియు వస్త్రం తయారయ్యి ఉంది మరియు కొద్ది సమయంలో దానిని ధారణ చేయాలి అని అనుభవం చేసుకుంటారు. ఆ సర్వగుణ సంపన్న మరియు సత్వప్రధాన క్రొత్త శరీరం స్పష్టంగా కనిపిస్తుంది మరియు మరియు నడుస్తూ, తిరుగుతూ రేపు ఈ పాత శరీరాన్ని వదిలి క్రొత్త శరీరాన్ని ధారణ చేస్తాము అనే నషా మరియు సంతోషం ఉంటుంది. దైవీ పదవి లభిస్తుందా లేక లేదా, దేవతగా అవుతామా లేక లేదా, మరియు రాజాగా అవుతామా లేదా ప్రజలుగా అవుతామా? అని కొద్దిగా కూడా సంకల్పాలు రావు. ఎదురుగా స్పష్టంగా కనిపిస్తుంది, ఈరోజు మనం ఇలా ఉన్నాము, రేపు అలా అవుతాము అని కనుక సంశయం యొక్క సంకల్పాలు రావు. జ్ఞానం యొక్క మూడవనేత్రం ద్వారా సదా యోగయుక్తంగా అంటే యోగీగా ఉన్న కారణంగా బుద్ధి యొక్క లైన్ స్పష్టంగా ఉన్న కారణంగా నిశ్చయబుద్ధి విజయంతి ఆధారంగా అనేక సార్లు

Created by Universal Document Converter

ఈ శరీరాన్ని ధారణ చేసాను మరియు ఇప్పుడు చేయాల్సిందే అనే అనుభవం అవుతుంది. ఈవిధమైన స్థిరమైన నమ్మకం ఉంటుంది మరియు స్పష్టంగా సాక్షాత్కారం అవుతుంది. ఇలా అవుతామా లేక అవ్వమా? ఈ అలజడి బుద్ధిలో ఉన్నంత వరకు స్థితిలో కూడా అలజడి ఉంటుంది.

ఎంతెంతగా స్వస్థితి, శ్రేష్ఠస్థితి, జ్ఞానస్వరూప లేదా ఆత్మ యొక్క సర్వగుణ సంపన్న స్థితి, అచంచలంగా, స్థిరంగా, నిరంతరం మరియు ఏకీరసంగా అవుతూ ఉంటుందో అంతంతగా సంకల్పాల యొక్క అలజడి సమాప్తి అయిపోతూ ఉంటుంది. ఎలా అయితే సాకారంలో తల్లిని, తండ్రిని చూసారు కదా! ఇద్దరి నషాలో సంకల్పంలో కూడా అలజడి లేదు. సంపూర్ణ అచంచల, స్థిరమైన నిశ్చయం ఉండేది. ఇది తయారయిపోయి ఉంది లేదా ఇది నిర్ణయమైపోయి ఉంది అని. నషాకు గుర్తు - స్థిరమైన నిశ్చయం మరియు నిశ్చింతాస్థితి అనుభవం అవుతుంది. గమ్యానికి గుర్తు - నషా మరియు నషాకు గుర్తు - నిశ్చయం మరియు నిశ్చింత. వెనువెంట మాయ యొక్క ఏ రకమైన యుద్ధంలో అయినా మరియు ఓటమిలో కూడా నిశ్చింతగా ఉండాలి. మాయ ఓడించకూడదు, విజయీగా అవుతామా లేక లేదా ఈ బలహీన సంకల్పాలతో కూడా నిశ్చింతగా ఉండాలి. ఎందుకంటే ఎదురుగా కనిపిస్తుంది. ఇలా అనుభవం అవుతుందా? బలహీన సంకల్పాల చింతలో అంటే మాయ రాకూడదు, బలహీనం అవ్వకూడదు మరియు నాకు సఫలత లభిస్తుందా లేక లేదా ? ఇలా భయం అనే భూతానికి వశమై మీ సమయాన్ని మరియు శక్తులను వ్యర్థంగా పోగొట్టుకోవటం లేదు కదా? ఇటువంటి బలహీన సంకల్పాలు చేయటం అంటే స్వయంలో సంశయ సంకల్పాలు పెట్టుకోవటం ద్వారా ఎప్పుడు కూడా సంపూర్ణంగా కాలేరు. ఈ సంకల్పం పెట్టుకోవటం అంటే బలహీనతల రూపంలో ఒక భూతంతో పాటు అనేక మాయా భూతాలను ఆహ్వానిస్తున్నారు లేదా బుద్ధిలో స్థానం ఇస్తున్నారు లేదా ఒకదానితో అనేక వాటికి ఆహ్వానం ఇస్తున్నారు అందువలన ఈ భూతాలను బుద్ధి నుండి ఎప్పటి వరకు తొలగించరో అప్పటి వరకు ఈ భూతాలతో పాటు బాబా స్మృతి బుద్ధిలో ఎలా నిలుస్తుంది? బాబా స్మృతి మరియు భూతం ఇవి రెండు కలిసి నివసించలేవు. అందువలనే నిశ్చయబుద్ధి విజయంతి అని అంటారు.

ఈ నిశ్చయం లేదా స్మృతి ఉంచుకోండి మరియు శక్తిని ఉంచుకోండి - అనేక సార్లు బాబా వారిగా అయ్యాము, మాయాజీత్‌లుగా అయ్యాము, ఇప్పుడు అవ్వటం కష్టమా? శ్రేష్ఠఆత్మనైన నేను విజయీగా అయ్యే పాత్ర అనేక సార్లు అభినయించాను అనే స్మృతి స్పష్టంగా లేదా! ఒకవేళ స్పష్ట స్మృతి లేదు అంటే దీని ద్వారా బాబా ముందు స్వయాన్ని స్పష్టం చేసుకోలేదు అని ఋజువు అవుతుంది. ఏ కారణంగా అయినా బాబా ముందు ఏదైనా దాస్తే భయం యొక్క భూతం కారణంగానే దాస్తారు. ఎవరు, ఏవిధంగా ఉన్నాను అలాగే నేను బాబా వాడిని ఈ నిశ్చయంలో లోపం కారణంగా నేను అనేకసార్లు తయారయ్యాను అనే నిశ్చయం కూడా ఉండటంలేదు. స్వయాన్ని బాబా ముందు స్పష్టం చేసుకున్నానా? అని మొదట ఇది పరిశీలన చేసుకోండి. లేదా స్వయాన్ని లేదా బాబాని సంతోషపరుస్తున్నారు అంటే బాబా అయితే అన్నీ తెలిసినవాడు ఆయనకి అన్నీ తెలుసు బాబాకి తెలియదు అని అనుకుంటున్నారా? విశ్వ శిక్షకునికి కూడా శిక్షకునిగా అవుతున్నారా? బాబాకి స్మృతి ఇప్పిస్తున్నారు అంటే బాబా మర్చిపోయారు అనుకుంటున్నారా ఏమిటి! ఈశ్వరీయ నియమం లేదా మర్యాద ఏమిటంటే - ఒక మర్యాదను పాలన చేయకపోయినా వారు మర్యాదాపురుషోత్తములుగా కాలేరు కనుక కారణాన్ని నివారణ చేసుకోండి. బాబా ముందు దాయటం ద్వారా ఒకటికి లక్షరెట్లు బరువు తయారైన కారణంగా ఎప్పటి వరకు స్వయాన్ని


Created by Universal Document Converter

తేలికగా చేసుకోరో ఒక పొరపాటు వెనుక అనేక పొరపాట్లు చేయటం ద్వారా మరియు ఒక మర్యాదను ఉల్లంఘన చేయటం ద్వారా అనేక మర్యాదల ఉల్లంఘన జరగటం ద్వారా లేదా లక్షల రెట్లు బరువు తయారైన కారణంగా ఎక్కే కళలో అడుగు ఎలా ముందుకి వేయగలుగుతారు మరియు గమ్యానికి ఎలా సమీపంగా చేరుకోగలుగుతారు? లౌకికంలో కూడా ఏదైనా వస్తువుని దాచేవారికి ఏమి టైటిల్ (బిరుదు) ఇవ్వబడుతుంది? చిన్న వస్తువుని దాచే వారిని కూడా దొంగ అనే లిస్ట్‌లో లెక్కిస్తారు కదా? అలాగే బాబా ముందు అసత్యం మాట్లాడటం లేదా ఏదోక రకంగా విషయాన్ని నడిపించేసుకోవటం ఇలాంటి వారికి ఎంత పాపం తయారవుతుందో తెలుసా? ఇలా అనేక రకాలైన చరిత్రలను బాబా ముందు చూపిస్తున్నారు అటువంటి చరిత్ర చూపించేవారు ఎప్పుడు శ్రేష్ఠచరిత్రవంతులుగా కాలేరు. బాబాని భోళానాధునిగా (అమాయకునిగా) భావించి దాగిపోతుంది మరియు నడిచిపోతుంది అని అనుకుంటున్నారు కానీ బాబా తండ్రి రూపంలో అమాయకుడే వెనువెంట కర్మలఖాతా పూర్తి చేసే సమయంలో మరలా న్యాయాధికారిగా ఉంటారు మరి ఆ సమయంలో ఏమి చేస్తారు? స్వయాన్ని దాచుకోగలరా లేదా రక్షించుకోగలరా?

మీ యొక్క అనేక రకాలైన బరువులను పరిశీలన చేసుకోండి. అమృతవేళ నుండి ఏవైతే ఈశ్వరీయ మర్యాదలు తయారై ఉన్నాయో మరియు ఎన్ని మర్యాదలను ఉల్లంఘిస్తున్నారు అనేది కూడా మీకు తెలుసు. ఒక్కొక్క మర్యాదకు ప్రాప్తి యొక్క మార్కులు కూడా ఉంటాయి మరియు వెనువెంట తలపై బరువు యొక్క ఖాతా కూడా ఉంటుంది. మరియు ఏ మర్యాదలనైతే సాధారణంగా భావిస్తున్నారో వాటికి ప్రాప్తి మరియు బరువు యొక్క ఖాతా కూడా ఉంటుంది. సంకల్పం, సమయం మరియు శక్తుల యొక్క ఖజానాలను వ్యర్థం చేయటం ద్వారా వ్యర్థం యొక్క బరువు తయారవుతుంది. ఎలా అయితే యజ్ఞంలో స్థూలవస్తువులైన అన్నం లేదా భోజనం వ్యర్థం చేస్తే భోజా తయారవుతుంది కదా? అలాగే ఈ మరజీవా జీవితం యొక్క సమయం బాబా విశ్వసేవ కోసం ఇచ్చారు, సర్వశక్తులు స్వయం కోసం మరియు విశ్వకళ్యాణార్ధం ఇచ్చారు. మనస్సు శుద్ధ సంకల్పాలు చేసేటందుకు ఇచ్చారు మరియు ఈ శరీరం విశ్వసేవ కోసం ఇచ్చారు మీరందరు తనువు, మనస్సు, ధనం ఏదైతే ఇచ్చారో అవి మీవా ఏమిటి? బాబాకి అర్పణ చేసారు అంటే బాబావి అయిపోయాయి కదా? బాబా మరలా వాటిని విశ్వసేవ కొరకు ఇచ్చారు. శ్రేష్ఠ సంకల్పంతో వాయుమండలాన్ని మరియు వాతావరణాన్ని శుద్ధంగా చేసేటందుకు మనస్సు ఇచ్చారు. ఇలా ఈశ్వరుడు ఇచ్చినది అంటే ఈశ్వరుని యొక్క వస్తువుని వ్యర్థంగా ఉపయోగిస్తే భోజా రాదా?

ఈరోజుల్లో జడచిత్రాల ద్వారా లేదా మందిరాలలో కొద్దిగా ప్రసాదం లభించినా దానిని ఎప్పుడు వ్యర్థంగా పోగొట్టుకోరు. ఒకవేళ చిన్న కణం అయినా పాదాలపై పడితే పాపంగా భావించి మస్తకానికి అద్దుకుని స్వీకరిస్తారు. అనేక మంది నోటిలో వేసి ప్రసాదాన్ని సఫలం చేసే ప్రయత్నం చేస్తారు మరియు దానిని వ్యర్థం అవ్వనివ్వరు. స్వయం బాబా ద్వారా లభించిన ఈ తనువు, మనస్సు అనే వస్తువులు పరమాత్మ ప్రసాదంగా అయిపోయాయి మరి వీటిని వ్యర్థం చేస్తే బోజా రాదా? ఎలా అయితే సమయం యొక్క వేగం లోతుగా వెళ్తుందో అలాగే ఇప్పుడు పురుషార్ధం యొక్క ప్రాప్తి మరియు భోజా యొక్క వేగం కూడా గుహ్యమవుతూ ఉంది. దీనినే కర్మల గతి చాలా గుహ్యమైనది అని అంటారు. ఈరోజు కర్మల యొక్క గుహ్యగతి చెప్తున్నాను దీని ద్వారానే సద్గతి పొందుతారు. గమ్యానికి సమీపంగా చేరుకునే గుర్తులు ఏమిటో ఇప్పుడు అర్థమైందా? గమ్యానికి సమీపంగా వేళ్ళే విధి ఏమిటో అర్థమైందా?

Created by Universal Document Converter

బాప్‌దాదాకి కూడా ఇప్పుడే అందరిని సంపూర్ణంగా చేయాలి అనే దయ వస్తుంది కానీ రచయిత కూడా మర్యాదలలో లేదా ఈశ్వరీయ నియమాలలో బంధీ అయ్యి ఉన్నారు. బాబా కూడా మర్యాదలను ఉల్లంఘన చేయరు. ఎవరు చేస్తే వారు పొందుతారు ఈ మర్యాదను బాబా పూర్తి చేస్తారు. కానీ ఒకటికి వంద రెట్లు ఇచ్చే అవకాశం బాబాకి ఉంది. ధైర్యం పెట్టుకుంటే బాబా సహాయం చేస్తారు. ఇక ఏమీ చేయరు.

ఇలా ధైర్యం మరియు ఉల్లాసాలలో ఉండేవారికి, సదా నిశ్చయబుద్ధి విజయీగా అయ్యేవారికి, గమ్యానికి సమీపంగా చేరుకునే ఆత్మలకు, సదా నషాలో ఉండే ఆత్మలకు, వ్యర్థాన్ని సమర్థంగా చేసుకునే ఆత్మలకు, ప్రతి సెకను మరియు ప్రతి సంకల్పాన్ని సఫలం చేసుకునే సఫలతామూర్తి ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

# మాస్టర్ జ్ఞానసాగరులు మరియు సర్వశక్తివంతులు రకరకాలైన క్యూ(వరుసలు)ల నుండి ముక్తి......8-7-74

సర్వ సంబంధాల యొక్క రసన ఇచ్చేటువంటి, సర్వ కోరికలు పూర్తి చేసేటువంటి అవ్యక్తమూర్తి బాప్‌దాదా మాట్లాడుతున్నారు -

ఈరోజు ఏ మేళా అని అంటారు? తండ్రి మరియు పిల్లల యొక్క మేళా. అద్దైతే లౌకిక సంబంధంలో కూడా ఉంటుంది కానీ ఈరోజు ఈ మేళా యొక్క విశేషత ఏమిటి ఇది ఎక్కడ కూడా ఉండదు ఆత్మ మరియు పరమాత్మల మేళాయే కానీ అలౌకిక విషయం చెప్పండి. దీని విశేషత ఏమిటంటే - ఈ మేళా ఒకే సమయంలో, ఒకనితోనే సర్వ సంబంధాలతో, సర్వ సంబంధాల స్నేహం మరియు ప్రాప్తిని పొందే మేళా. కేవలం తండ్రి మరియు పిల్లలు, సద్గురువు మరియు అనుసరించేవారి లేదా సమానంగా అయ్యేటువంటి ఆజ్ఞాకారి పిల్లలది కాదు కానీ ఒకే సమయంలో ఒకనితోనే సర్వ సంబంధాలతో కలయిక జరుపుకునే అలౌకిక మేళా. ఈ అలౌకికత లేదా విశేషత ఇంకెక్కడ లభించదు. ఇటువంటి మేళా జరుపుకునేటందుకు అందరు సాగరుని ఒడ్డుకి వచ్చారు. సర్వ సంబంధాలతో సర్వ ప్రాప్తులు లభిస్తున్నప్పుడు కేవలం ఒకటి, రెండు సంబంధాలతో కలుసుకోవటం లేదా ప్రాప్తిని పొందటంలో రాజీ అవ్వకూడదు. కొద్దిలో రాజీ అయ్యేవారిని భక్తులు అంటారు. పిల్లలు అంటే సర్వ సంబంధాలు మరియు సర్వ ప్రాప్తులకు అధికారులు. ఈ అధికారాన్ని పొందే జ్ఞానీ ఆత్మలు మరియు యోగీ ఆత్మలు అంటే బాబాకి ప్రియం. ఇలా బాబాకి ప్రియంగా అయ్యామా? అని స్వయాన్ని అడగండి. బాబా సమానంగా నిరాకారి, నిరహంకారి, నిర్వికారి, నష్టోమోహ మరియు స్మృతి స్వరూపంగా అయ్యారా? స్మృతి స్వరూపంగా అయ్యేవారి గుర్తు ఏమి అనుభవం అవుతుంది?వారు సదా సర్వ సమర్థ స్వరూపంగా ఉంటారు.

నష్టోమోహులుగా అయ్యేటందుకు సహజయుక్తి ఏమిటి? దీని యొక్క అనుభవీగా అయ్యారు కదా? సదా స్వయం ఎదురుగా సర్వ సంబంధాలతో బాబాని చూడాలి మరియు సర్వ సంబంధాల ద్వారా సర్వ ప్రాప్తులను చూడాలి. ఎప్పుడైతే సర్వ సంబంధాలు మరియు సర్వ ప్రాప్తులు ఒకని

Created by Universal Document Converter

ద్వారా అనుభవ అవుతున్నాయో ఇక ఏ సంబంధమైనా లేదా ప్రాప్తి అయినా ఉండిపోతుందా? ఎక్కడ మోహం అంటే తగుల్పాటు ఉంటుందో అక్కడ సహజంగా మరియు స్వతహాగా అనేక వైపుల నుండి త్రెంచుకుని ఒకే వైపు జోడించే అనుభవం అవ్వదా? ఇప్పటి వరకు ఎవరితోనైనా మరియు ఎక్కడైనా తగుల్పాటు మోహం ఉంటే దీని ద్వారా బాబాతో సర్వ సంబంధాలు మరియు సర్వ ప్రాప్తులు అనుభవం చేసుకోవటంలేదు అని ఋజువు అవుతుంది.

ఈరోజు తండ్రి మరియు పిల్లల యొక్క ఆత్మిక సంభాషణ లేదా కలయిక మేళా యొక్క సమాచారం వినిపిస్తున్నాను. సమాచారం వినటం అంటే అందరికీ అభిరుచి ఉంటుంది కదా! ఇప్పుడు ఈ సమాచారంలో నేను ఎక్కడ ఉన్నాను? అని చూసుకోవాలి.

మొదట అమృతవేళ యొక్క సమాచారం వినిపిస్తాను. అమృతవేళ యొక్క రకరకాలైన ఫోజుల గురించి మరియు పొజిషన్ గురించి ఇంతకు ముందు కూడా చెప్పాను. ఈరోజు మరొక విషయం గురించి చెప్తాను. అమృతవేళ ప్రారంభం అవుతూనే నలువైపుల ఉన్న పిల్లలందరు మొదట నెంబర్ లభించాలని పురుషార్ధం చేస్తున్నారు లేదా సంబంధం జోడించే పురుషార్ధం చేస్తున్నారు కానీ ఏమౌతుంది? లైన్ స్పష్టంగా ఉన్న కారణంగా కొంతమందికి తొందరగా లభిస్తుంది మరియు కొంతమంది నెంబర్ కలుపుకోవటంలోనే సమయం గడిపేస్తున్నారు. కొంతమంది నెంబర్ కలవని కారణంగా బలహీనం అయిపోతున్నారు మరియు కొంతమందికి బాబాతో నెంబర్ లభిస్తుంది కానీ మధ్య,మధ్యలో సంబంధం మాయతో కలిసిపోతుంది. ఇలా మాయ మధ్యలో ఎలా వస్తుందంటే మరలా ఆ సంబంధం త్రెంచుకోవాలనుకున్నా త్రెంచుకోలేకపోతున్నారు. ఎలా అయితే ఈ రోజుల్లో ప్రపంచంలో మీకు కూడా ఏదైనా రాంగ్ (తప్పు) నెంబర్ కలిస్తే వారికి చెప్పినా కూడా కట్ చేయరు. మీరు వారికి చెప్తారు మరియు వారు మీకు కట్ చేయండి అని చెప్తారు. అలాగే మాయ కూడా ఆ సమయంలో బలహీన పిల్లల సంబంధమే త్రెంచేస్తుంది మరియు వారిని విసిగిస్తుంది కూడా. ఎందుకు విసిగిస్తుంది అంటే దానికి కూడా కారణం ఉంది. ఎందుకంటే వారు రోజంతా సోమరితనం మరియు బద్ధకానికి వశమై ఉంటారు మరియు వారికి ధ్యాస తక్కువ అయిపోతుంది. అటువంటి సోమరితనంతో ఉండే ఆత్మలను మాయ కూడా విశేషంగా వరదాని సమయంలో బాబా యొక్క ఆజ్ఞపై నడవనివ్వకుండా మార్చేస్తుంది మరియు అటువంటి ఆత్మల దృశ్యం చాలా ఆశ్చర్యకరమైనదిగా ఉంటుంది. అమృతవేళ యొక్క ఆ కొద్ది సమయంలో అనేక స్వరూపాలు చూపిస్తారు. ఒకటి, అప్పుడప్పుడు బాబాపై స్నేహంతో సహయోగం తీసుకునే కోరిక పెట్టుకుంటారు, అప్పుడప్పుడు బాబాని సంతోషపరిచేటందుకు బాబాకే బాబా యొక్క మహిమ మరియు కర్తవ్యం యొక్క స్మృతి ఇప్పిస్తూ ఉంటారు – మీరు దయాహృదయులు, మీరు సర్వ శక్తివంతులు, వరదానీలు, మీరు పిల్లల కోసమే వచ్చారు ఇలా మొదలైనవి చెప్తూ ఉంటారు. అప్పుడప్పుడు తెలివిలోకి వచ్చి మాయతో అలజడి అయ్యి సర్వశక్తుల రూపి శస్త్రాలను ఉపయోగించే ప్రయత్నం చేస్తారు. వారు అప్పుడప్పుడు కత్తిని ఉపయోగిస్తారు మరియు అప్పుడప్పుడు ఢాలుని ఎదురుగా పెట్టుకుంటారు కానీ ఆవేశంతో పాటు ఆజ్ఞాకారి, నమ్మకధారి మరియు నిరంతరం స్మృతి స్వరూపంగా అయ్యే తెలివి లేని కారణంగా వారి ఆవేశం యదార్ధ గమ్యానికి చేర్చటంలేదు. ఈ దృశ్యం చాలా నవ్వు వచ్చేదిగా ఉంటుంది.

కొంతమంది అమాయక పిల్లలు కూడా ఉంటారు వారు ఈశ్వరీయ ప్రాప్తి మరియు మాయ యొక్క తేడాను కూడా తెలుసుకోవటంలేదు. నిద్రనే శాంతి స్వరూపం లేదా బీజరూపస్థితి


Created by Universal Document Converter

అని భావిస్తున్నారు. అల్పకాలిక నిద్ర ద్వారా విశ్రాంతి యొక్క సుఖాన్ని అతీంద్రియసుఖంగా భావిస్తారు. ఇలా అనేక రకాలైన పిల్లలు మరియు అనేక రకాలైన దృశ్యాలు కనిపిస్తూ ఉంటాయి. కానీ లెక్కపెట్టేటువంటి కొద్దిమంది మహారథీ పిల్లలు మరియు మీ లెక్కలో ఉన్నవారి కంటే తక్కువమంది అంటే మీరు ఎనిమిది మంది అని అనుకుంటారు కానీ బాబా లెక్కలో ఎనిమిది మంది కూడా తక్కువ. ఇప్పటి వరకు అష్టరత్నాలు అష్టశక్తి స్వరూపం, సంకల్పం, మాట, కర్మలో బాబా సమానంగా అయ్యే స్థితిని పొందుతూ ఉన్నారు. అటువంటి అష్టరత్నాలకు డ్రామానుసారం బాబా యొక్క కలయికలో విశేష అధికారం యొక్క పాత్ర నిర్ణయించబడి ఉంది. వారికి నెంబర్ లభించవలసిన అవసరం లేదు కానీ ఆ ఆత్మలకు నిరంతరం బాబాతో సంబంధం ఉంటుంది. ఈ వైర్‌లెస్ సంబంధం నిర్వికారి ఆత్మలకే లభిస్తుంది. సంకల్పం చేయగానే మిలనం అయిపోతుంది. ఇటువంటి వరదాని పిల్లలు చాలా తక్కువమంది ఉంటారు. ఇది అమృతవేళ యొక్క దృశ్యం.

బాప్‌దాదా దగ్గర రోజంతటిలో 4 రకాలైన క్యూలు (వరుసలు) పెడుతున్నారు. ఒక క్యూ ఏమిటంటే – రకరకాలైన కోరికలతో వచ్చేవారి క్యూ. అప్పుడప్పుడు స్వయం కొరకు శక్తి ఇవ్వండి, సహయోగం ఇవ్వండి, బుద్ధి యొక్క తాళం తెరవండి, ధైర్యం ఇవ్వండి, ముక్తి ఇవ్వండి అని అడుగుతూ ఉంటారు. అప్పుడప్పుడు సంపర్కంలోకి వచ్చే ఇతరాత్మల కోరికలను తీసుకువస్తారు – నా భర్తది లేదా ఫలానా సంబంధీకుల బుద్ధి తాళం తెరవండి అని. అప్పుడప్పుడు వారు చేసిన సేవా సఫలతను చూసి మాకు సఫలత వస్తుందా లేదా సేవ మేము చేస్తాము మరియు సఫలత మీరు ఇవ్వాలి, మా స్మృతియాత్ర నిరంతరం మరియు శక్తిశాలిగా అయిపోవాలి, మా ఈ సంస్కారాలు సమాప్తి అయిపోవాలి ఇలా రకరకాలైన కోరికలతో బాబా దగ్గరకు వస్తూ ఉంటారు.

రెండవ క్యూ – ఫిర్యాదులు చేసేవారి క్యూ. వారి భాష ఎలా ఉంటుందంటే – ఇది ఎందుకు, ఇది ఎలా, ఎప్పుడు మరియు ఎందుకు జరుగుతుంది? నేను అనుకుంటున్నాను కానీ ఎందుకు అవ్వటంలేదు? స్మృతి ఎందుకు నిలవటంలేదు? లౌకిక మరియు అలౌకిక పరివారం యొక్క సహయోగం ఎందుకు లభించటంలేదు? ఇలా అనేక రకాలైన ఫిర్యాదులు ఉంటాయి. వాటిలో కూడా విశేషంగా రెండు విషయాలు – వ్యర్థసంకల్పాలు ఎందుకు వస్తున్నాయి, శరీరానికి అనారోగ్యం ఎందుకు వస్తుంది, స్మృతి ఎందుకు తెగిపోతుంది? ఇలా ఫిర్యాదుల యొక్క క్యూ పెద్దదిగా ఉంటుంది.

కొంతమంది బాప్‌దాదాను జ్యోతిష్యునిగా భావించి క్యూపెడుతున్నారు. మా అనారోగ్యం తొలగిపోతుందా? సేవలో సఫలత వస్తుందా? మా ఫలానా సంబంధీకులు జ్ఞానంలోకి వస్తారా? మాగ్రామంలో లేదా పట్టణంలో సేవ వృద్ధి అవుతుందా? వ్యవహారంలో సఫలత వస్తుందా? ఈ వ్యవహారం చేయమా లేక వద్దా? వ్యాపారం చేయమా లేక ఉద్యోగం చేయమా? నేను మహారథిగా అవుతానా? నేను అవుతాను అని మీరు అనుకుంటున్నారా? అలాగే గృహస్థవ్యవహారం యొక్క చిన్న,చిన్న విషయాలు అంటే మా అత్తగారి కోపం తగ్గిపోతుందా? నేను బంధనాలలో ఉన్నాను కదా నా బంధనాలు తెగిపోతాయా? నేను స్వతంత్రంగా అవుతానా? ఇంకొక విశేష విషయం కూడా అడుగుతారు – నేను పూర్తిగా సమర్పణ అవుతానా? ఈ నా కోరిక పూర్తి అవుతుందా? ఇలా ఈ క్యూ కూడా ఉంటుంది.


Created by Universal Document Converter

నాల్గవ క్యూ - నిందించేవారి క్యూ. మేము ముసలివారు అయిపోయిన తర్వాత, నేను అనారోగ్య శరీరంతో ఉన్నప్పుడు ఎందుకు వచ్చావు? మొదటే మమ్మల్ని ఎందుకు మేల్కొల్పలేదు? ఆలశ్యంగా ఎందుకు మేల్కొల్పావు? సింధు దేశంలోనే ఎందుకు వచ్చావు? మొదట అక్కడ అక్కయ్యలనే ఎందుకు తీసుకున్నావు? సంగమయుగంలో మమ్మల్ని గోపకులుగా ఎందుకు చేసావు? శక్తులు ముందు అనే ఆచారం ఎందుకు తయారయ్యింది? ఈ అంతిమ జన్మలో నేను బంధనాలలో ఉండవలసిందేనా? ఇటువంటి కర్మబంధన నాకే ఎందుకు తయారయ్యింది? నన్ను బీదవానిగా ఎందుకు చేసావు? నేను ధనంతో సహయోగి అవ్వద్దా? సాకార రూపంలో కలయిక యొక్క పాత్ర మాకు ఎందుకు లేదు? ఇలా అనేక రకాలుగా నిందించేవారి క్యూ కూడా ఉంటుంది.

ఐదవ క్యూ ఇది రాయల్‌గా అడుక్కునే వారి క్యూ ఇది ఇప్పుడు తగ్గిపోతూ ఉంది. కృప చూపించండి లేదా ఆశీర్వాదాలు ఇవ్వండి అని అనటంలేదు కానీ దానిలో కోరిక నిండే ఉంటుంది.

ఎన్ని రకాలైన క్యూలు ఉన్నాయో విన్నారు కదా? ఇప్పుడు ప్రతి ఒక్కరు స్వయాన్ని చూసుకోండి - ఈరోజు నేను ఎన్ని క్యూలలో నెంబర్ తీసుకున్నాను అని. ఎలా అయితే ఈరోజుల్లో ఒకే రోజులో అనేక రకాలైన వరుసలలో ఉంటున్నారు కదా అలాగే బాప్‌దాదా దగ్గర కూడా రోజంతటిలో ఈ వరుసలలో ఉంటున్నారు. కేవలం అవ్యక్తరూపంలో లేదా సూక్ష్మరూపంలో ఈ విషయాలు చెప్పటమే కాదు అవ్యక్తం నుండి వ్యక్తంలోకి కలుసుకోవడానికి వచ్చినప్పుడు కూడా ఈ చిన్న.చిన్న విషయాలు అడుగుతూ ఉంటారు. మాస్టర్ జ్ఞానసాగరులు మరియు మాస్టర్ సర్వశక్తివాన్ స్థితిలో స్థితులైపోండి అప్పుడు అన్ని రకాలైన క్యూలు సమాప్తి అయిపోయి మీ ఒక్కొక్కరి ముందు మీ ప్రజలు మరియు భక్తులు క్యూలో ఉంటారు. ఎప్పటి వరకు స్వయమే ఈ క్యూలో బిజీగా ఉంటారో అప్పటి వరకు ఆ క్యూ ఎలా వస్తుంది? అందువలన ఇప్పుడు మీ స్థితిలో మీరు స్థితులై ఈ అన్ని క్యూల నుండి తొలగించుకుని బాబాతో పాటు కలయిక జరుపుకునే సంలగ్నతలో మీ సమయాన్ని ఉపయోగించండి మరియు లవలీనం అయిపోండి అప్పుడు ఈ అన్ని విషయాలు సమాప్తి అయిపోతాయి. ఈ అన్ని కోరికలు లేదా ఫిర్యాదులకు జవాబు మరోసారి చెప్తాను అప్పుడిక మాటిమాటికి ఇక ఈ విషయాల గురించి అడగవలసిన లేదా వీటిలో సమయం పోగొట్టుకునే అవసరం ఉండదు. మంచిది!

**ఇలా అనేక రకాలైన క్యూల నుండి ముక్తులుగా ఉండేవారికి, బాప్‌దాదాకు సదా తోడుగా, సహయోగిగా ఉండేవారికి, ఒక సెకనులో కలయిక జరుపుకునేవారికి, సర్వసంబంధాలు ఒకే బాబాతో జోడించేవారికి, సర్వప్రాప్తి స్వరూపులకు, సదా కోరికంటే ఏమిటో తెలియని స్థితిలో సదా ఉండేవారికి మరియు అష్టశక్తి స్వరూప పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు,శు భరాత్రి మరియు నమస్తే.**




Created by Universal Document Converter

# మురళీలో ఇచ్చిన సలహాల ద్వారానే అన్ని లోపాల నుండి విడిపించబడతారు......11-7-74

దృష్టి మరియు వృత్తిని సత్వప్రధానంగా తయారుచేసేటువంటి, కర్మబంధన నుండి ముక్తి ఇప్పించేటువంటి, సర్వశక్తుల యొక్క తాళంచెవిని ప్రదానం చేసేటువంటి అతి మధురమైన శివబాబా అడుగుతున్నారు -

స్వయాన్ని మహాదానిగా, సర్వశక్తుల అధికారిగా,త్రిమూర్తి బాబా ద్వారా లభించిన మూడు సింహాసనాలకు అధికారిగా భావిస్తున్నారా? మూడు సింహాసనాలు ఏమిటి?ఒకటి - నిశ్చింతాచక్రవర్తిగా అయ్యేటందుకు సాక్షి స్థితిలో స్థితులయ్యేటువంటి సాక్షిస్థితి యొక్క సింహాసనం, రెండు - శక్తిశాలి మాస్టర్ సర్వశక్తివాన్ బాబా సమానంగా ఉదాహరణగా తయారుచేసే బాబా యొక్క హృదయసింహాసనం, మూడు - భవిష్య విశ్వమహారాజు యొక్క సింహాసనం. ఈ మూడు సింహాసనాల యొక్క అధికారిగా అయ్యారా? మూడు సింహాసనాల అధికారికి వర్తమాన స్థితి ఏమిటి? మూడు సింహాసనాలకు మూడు విశేషతలు చెప్పండి!

సాక్షిస్థితి యొక్క సింహాసనం యొక్క ముఖ్య గుర్తు ఏమి ఉంటుంది? వారు సదా ప్రతి అడుగు, ప్రతి సంకల్పంలో బాప్‌దాదాని సదా సాతీగా(తోడుగా) అనుభవం చేసుకుంటారు. ఎంత సాతీస్థితి అనుభవం అవుతుందో అంతగా అచంచలంగా, అఢోల్‌గా మరియు అతీంద్రియసుఖంలో ఉంటారు. వారి ప్రతి మాట బాబా యొక్క తోడుని చూపిస్తుంది. ఎలా అయితే బాప్‌దాదాలు ప్రత్యక్షంగా సదా సాతీగా ఉంటారో మీరు వేరు చేయలనుకున్నా వేరు చేయలేరు. ఎలా అయితే అప్పుడప్పుడు ఇద్దరి స్నేహితులు తోడు వీరు ఇద్దరా లేక ఒకరా అనేవిధంగా ఉంటుంది అదేవిధంగా ఇద్దరి తోడు సమానంగా ఉండాలి. ఒకరిలా కాదు, సమానంగా ఉండాలి. సమాన స్థితినే ప్రజలు ఇమిడిపోవటంగా చెప్పారు. ఇలా స్వయాన్ని బాప్‌దాదాకి సాతీగా అనుభవం చేసుకుంటున్నారా? తండ్రిని అనుసరిస్తున్నారా? తండ్రిని అనుసరించేవారిగా అవ్వటం అంటే సాక్షిస్థితి మరియు సాతీస్థితి ప్రతి సెకను, ప్రతి అడుగులో ఉండాలి. అటువంటి సాక్షిస్థితి యొక్క అనుభవీలే సింహాసనాధికారిగా అవుతారు. రెండవది- సుపుత్రులే బాబా యొక్క హృదయసింహాసనాధికారిగా అవుతారు అంటే మనసా, వాచా, కర్మణా మరియు తనువు, మనస్సు, ధనం అన్ని విషయాలలో బాబాని అనుసరించే ఋజువు చూపిస్తారు. మూడవది - విశ్వమహారాజుగా అయ్యి విశ్వరాజ్యాధికారిగా అవ్వటం. వారు కేవలం కర్మేంద్రియజీత్‌లుగానే కాదు కానీ ప్రకృతిజీత్‌లుగా కూడా ఉంటారు. వీరే వికార్మాజీత్‌లు, కర్మేంద్రియాజీత్‌లు, ప్రకృతిజీత్‌లుగా, జగత్‌జీత్‌లుగా అవుతారు. ఇలా మూడు సింహాసనాధికారులుగా అయ్యారా? ఒకవేళ మూడు సింహాసనాలకు అధికారిగా అయితే అటువంటి అధికారులు బాబా దగ్గర ఏ క్యూలో ఉండరు. ఎవరైనా ఏదైనా క్యూలో ఉన్నారు అంటే - వారు ఏదోక రకమైన అధికారాన్ని పొందలేనట్లే.

ఈరోజు బాప్‌దాదా ప్రతి క్యూ వారికి జవాబు ఇస్తున్నారు. అది చేయండి, ఇది చేయండి అని రకరకాలైన కోరికలు కోరుతున్నారు, అలా కోరుకునేటప్పుడు బాప్‌దాదా పిల్లలకు స్వయం కంటే ఎక్కువగా ప్రతి కార్యంలో ముందు పెడుతున్నారు అనేది స్మృతి రావటంలేదు. ఇప్పుడు సర్వశక్తులు అంటే పవర్స్ పిల్లలకు ఇచ్చారు అటువంటి పిల్లల నుండి యజమానులు అయినవారు


Created by Universal Document Converter

ఇక కోరికలు ఏమి కోరుతారు? బాబా ఎవరి బుద్ధితాళం అయినా తెరవగలరు లేదా సంస్కారాలను పరివర్తన చేయగలరు మరి మీరు చేయలేకపోతున్నారా? మీ బుద్ధితాళం తెరుచుకుంది కదా? దీనిలో లేదు అని అనరు కదా? బాప్‌దాదా ప్రతి ఒక్కరి బుద్ధితాళం తెరిచి అనుభవీగా చేసారు కదా? ఎలా అయితే మీది బాబా తెరిచారో, అనుభవం చేయించారో మరి అనుభవం అయిన విషయం స్వయం చేయలేరా? ఎలా అయితే మీది బాబా తెరిచారో అలాగే మీరు ఇతరులది తెరవండి. ఇతరుల తాళం తెరవటం కష్టమా ఏమిటి? తాళం యొక్క తాళంచెవి ఏమిటి? ఆ తాళంచెవి బాబా మీకు ఇవ్వలేదా ఏమిటి? తాళంచెవి మీదే కదా? తాళంచెవి ఉంది అయినా బాబాని తాళం తెరువు అని చెప్తున్నారు. లేదా సమయానికి తాళంచెవి దొరకటంలేదా? బాబా అయితే తన దగ్గర దివ్యదృష్టి యొక్క తాళంచెవి పెట్టుకుంటున్నారు కానీ బుద్ధితాళం తెరిచే తాళంచెవి తన దగ్గర పెట్టుకోవటంలేదు.బుద్ధితాళం తెరిచే తాళంచెవి ఏమిటి? సర్వశక్తులు. ఇదే తాళంచెవి. ఇది అందరి దగ్గర ఉంది కదా? దివ్యదృష్టిదాతలైతే కాదు కానీ మాస్టర్ సర్వశక్తివంతులుకదా? మరి సర్వశక్తుల తాళంచెవి బాబా ద్వారా లభించినప్పుడు ఇక మరలా కోరికలు ఎందుకు కోరుతున్నారు? బాబాని సేవాధారిగా చేసేసారు కనుక ఇది చేయి, అది చేయి అని ఆజ్ఞాపిస్తున్నారు. వానప్రస్థస్థితి వరకు చేరుకున్నవారు కూడా ఇప్పటి వరకు చిన్న పిల్లలుగానే ఉన్నారు. ఇప్పుడు మీ రచన రచించే సమయం మరియు భక్తిమాల తయారుచేసే సమయం. రచయిత నేను చిన్నవాడిని అంటే రచన ఎలా రచిస్తారు? అందువలనే ఈ రకరకాలైన కోరికలు బాబాని అడుగుతున్నారు. మొదట తాళంచెవిని పొందితే కోరికలు స్వతహాగానే పూర్తి చేయగలరు.

రెండవ విషయం - బాబాని నిందిస్తున్నారు. నిందల క్యూ కూడా ఉంది కదా? ఏ రకమైన నింద అయినా ఎవరు వేస్తారు? జ్ఞానసాగరులుగా లేనివారే ఏ విషయంలోనైనా నింద వేస్తారు. ఇలా జరుగకూడదు, వెనుక ఎందుకు వచ్చావు, సాకారంలో ఎందుకు కలుసుకోలేదు ఇవన్నీ నిందలే కదా? ఒకవేళ మాస్టర్ జ్ఞానస్వరూప స్థితిలో, త్రికాలదర్శి స్థితిలో స్థితులైతే నిందిస్తారా? నిందించటం ద్వారా సాకార తనువు ద్వారా కలుసుకునే ప్రాప్తి లభిస్తుందా? జరిగిపోయిన పాత్ర మరలా రిపీట్ అవుతుందా? అది మరలా 5000 సంవత్సరాల తర్వాతే రిపీట్ అవుతుంది. జ్ఞానస్వరూప స్థితిలో స్థితులయ్యేవారు ఎప్పుడు నిందించరు. నిందించటం అంటే జ్ఞానం యొక్క మరియు లైట్, మైట్ యొక్క లోపం.

మూడవ విషయం - ఫిర్యాదులు చేసేవారి క్యూ కూడా చాలా పెద్దది కదా! యోగం కుదరటంలేదు, వ్యర్ధసంకల్పాలు చాలా వస్తున్నాయి లేదా ఫలానా శక్తిని ధారణ చేయలేకపోతున్నాను ఇలా రకరకాలైన ఫిర్యాదులు చేస్తూ ఉంటారు. ఈ ఫిర్యాదులకు కారణం ఏమిటి? వ్యర్ధసంకల్పాలు. చాలా మందిలో ఎక్కువగా ఈ ఫిర్యాదు కనిపిస్తుంది రెండవ ముఖ్యమైన ఫిర్యాదు - వృత్తి మరియు దృష్టి యొక్క చంచలత. ఎప్పటి వరకు అయితే రోజు మురళి ద్వారా ఏదైతే సలహా లభిస్తూ ఉందో ఆ సలహాను అంటే మురళీని ధ్యాసతో విని ధారణ చేయరో అంత వరకు ఈ ఫిర్యాదులు ఉంటూనే ఉంటాయి. వ్యర్ధసంకల్పాలు నడవడానికి ముఖ్య కారణం ఇదే - రోజు బాబా ద్వారా ఏదైతే జ్ఞానఖజానా లభిస్తుందో ఆ ఖజానా యొక్క లోపం. ఒకవేళ మొత్తం రోజంతా జ్ఞానరత్నాలతో ఆడుకోవటంలో, లేదా జ్ఞానఖజానాను చూడటంలో, స్మరణ చేయుటంలో బుద్ధిని బిజీగా ఉంచుకుంటే కనుక వ్యర్ధ సంకల్పాలు వస్తాయా? మొదట స్వయాన్ని అడగండి - మొత్తం రోజంతా నా బుద్ధి జ్ఞానం యొక్క స్మరణలో లేదా విశ్వకళ్యాణం యొక్క ప్లాన్స్ తయారు చేయటంలో


Created by Universal Document Converter

బిజీగా ఉంటుందా? అని. ఎలా అయితే లౌకికంలో కూడా ఏదైనా కార్యంలో బుద్ధి బిజీగా ఉంటే వేరే సంకల్పాలు లేదా వేరే విషయాలు రావు ఎందుకంటే బుద్ధి బిజీగా ఉంటుంది. మీ బాధ్యత లేదా బాబా ద్వారా లభించిన కార్యం ఎంత పెద్దది? మరియు ఇప్పటి వరకు ఆ కార్యం కూడా ఇంకా ఎంత ఉంది! ఇప్పుడు విశ్వం యొక్క మొత్తం ఆత్మల లెక్కతో పంచపాండవులే వచ్చారు. ఇంత మిగిలి ఉన్న పెద్ద కార్యం, మీ వికర్మలను భస్మం చేసుకునే కార్యం ఉంది ఎన్ని జన్మల బరువుని భస్మం చేసుకోవాలి? 63 జన్మల పాప కర్మల ఖాతాను భస్మం చేసుకోవాలి. వెనువెంట జ్ఞానఖజానాను స్మరణ చేసుకుంటూ ఉంటే సమయం మిగులుతుందా లేదా తక్కువ అవుతుందా? మూడు విషయాలు చెప్పాను - ఒకటి - జ్ఞానఖజానా స్మరణ చేసే కార్యం, రెండు - వికర్మలను భస్మం చేసుకునే కార్యం, మూడు - విశ్వకళ్యాణం యొక్క కార్యం. ఈ మూడు విశేషమైనవి మరియు బేహద్ కార్యాలు. ఇంత బుద్ధి యొక్క పని ఉన్నప్పుడు ఇక బుద్ధి ఖాళీగా ఎలా ఉంటుంది? మీకు ఖాళీ ఎలా లభిస్తుంది? విశ్వకళ్యాణకార్యం పూర్తి చేసేసారా ఏమిటి? వికర్మలను భస్మం చేసేసుకున్నారా ఏమిటి? ఇంత వ్యవహారం నడిపించే లేదా ఇంత పెద్ద కార్యానికి నిమిత్తమైన ఆత్మలు ఖాళీగా ఉంటే వారిని ఏమంటారు? మీ కార్యం యొక్క జ్ఞానం లేనట్లే లేదా స్వయాన్ని నడిపించుకునే జ్ఞానం లేనట్లే లేదా మీ దినచర్యను సెట్ చేసుకునే జానం లేనట్లే. ఈరోజుల్లో కౌరవ గవర్నమెంట్ యొక్క చిన్న,చిన్న క్లర్క్లు కూడా దినచర్యను సెట్ చేసుకుంటుంటే మీరు మాస్టర్ జ్ఞానసాగరులు, మాస్టర్ సర్వశక్తివాన్, మీ దినచర్యను సెట్ చేసుకోలేరా? ఎందుకంటే మీరు స్వయాన్ని సీట్‌పై సెట్ చేసుకోవటంలేదు అందువలనే అప్‌సెట్ అవుతున్నారు.

రోజు అమృతవేళ బాబాతో కలయిక జరుపుకున్న తర్వాత స్మృతి లేదా ఆత్మిక సంభాషణ చేసిన తర్వాత రోజంతటి దినచర్యను సెట్ చేసుకోండి. ఎలా అయితే స్థూలకార్యం యొక్క ప్రోగ్రామ్ పెట్టుకుంటారో వ్యవహారంతో పాటు పరమార్ధం యొక్క ప్రోగ్రామ్ కూడా సెట్ చేసుకోండి. వ్యర్ధసంకల్పాలు నడవటం అంటే కిరీటధారిగా కాలేదు. బాధ్యతాకిరీటం. స్వయం యొక్క బాధ్యత మరియు విశ్వం యొక్క బాధ్యత. ఒకవేళ ఇప్పుడు కూడా మాటిమాటికి కిరీటం తీసేస్తున్నారు లేదా కిరీటధారిగా అవ్వటంలేదు అంటే భవిష్యత్తులో ఎప్పుడు కిరీటధారిగా కాలేరు. భవిష్యత్తులో కిరీటధారిగా, సింహాసనాధికారిగా అయ్యేటందుకు ఇప్పటి నుండి అభ్యాసం కావాలి. సాక్షిస్థితి యొక్క సింహాసనం మరియు బాబా యొక్క హృదయసింహాసనం. ఇప్పటి నుండే కిరీటదారిగా మరియు సింహాసనాధికారిగా అయితేనే భవిష్యత్తులో కూడా కిరీటం మరియు సింహాసనం పొందగలరు. మీ దినచర్యను సెట్ చేసుకోండి మరియు స్వయానికి స్వయమే శిక్షకునిగా అయ్యి స్వయానికి హోమ్‌వర్క్ ఇచ్చుకోండి. టీచర్ విద్యార్ధికి హోమ్‌వర్క్ ఇస్తారు కదా? దీనిలో బద్ధి బిజీగా ఉంటుంది. ఇలా రోజు మీకు మీకు హోమ్‌వర్క్ ఇచ్చుకోండి మరియు మరలా సాక్షి అయ్యి హోమ్‌వర్క్‌లో బిజీగా ఉన్నానా లేదా మాయా ఆకర్షణలో హోమ్‌వర్క్ మర్చిపోయానా? అని పరిశీలన చేసుకోండి. అప్పుడిక ఫిర్యాదులు సమాప్తి అయిపోతాయి.

రెండవ విషయం - దృష్టి మరియు వృత్తి చంచలం అయ్యే విషయం. వర్తమాన సమయంలో ఎక్కువ మంది యొక్క ఫలితం చూస్తే 50 శాతం ఇప్పుడు కూడా దీని యొక్క ఫిర్యాదు ఉంది. సంకల్పంలో, స్వప్నంలో, మరియు కర్మలో వృత్తి మరియు దృష్టి చంచలం అవుతుంది. వృత్తి మరియు దృష్టి ఎందుకు చంచలం అవుతుంది? ఏదైనా వస్తువు ఎందుకు చంచలం అవుతుంది కారణం ఏమిటి? ఏ వస్తువైనా ఎందుకు కదులుతుంది? కదిలే అవకాశం


Created by Universal Document Converter

ఉన్నప్పుడే కదులుతుంది. ఒకవేళ అది ఫుల్ అంటే సంపన్నగా ఉంటే కదులుతుందా? దృష్టి మరియు వృత్తి చంచలం అవ్వడానికి కారణం ఇదే - బాబా స్మృతి గురించి చెప్పారు కానీ విస్మృతి వస్తున్న కారణంగా కదులుతున్నారు మరియు చంచలం అవుతున్నారు. ఒకవేళ సదా స్మృతి స్వరూపంగా, స్మృతి సంపన్నంగా ఉంటే వృత్తి మరియు దృష్టి చంచలం అయ్యే అవకాశమే ఉండదు. దీని కొరకు చాలా చిన్న స్లోగన్ మర్చిపోతున్నారు. లౌకికంలో కూడా చెప్తారు- చెడుని చూడకండి, చెడు ఆలోచించకండి మరియు చెడు వినకండి అని. ఈ స్లోగన్ సదా స్మృతి ఉంచుకోండి మరియు ప్రత్యక్షంలోకి తీసుకురండి దేహాన్ని చూడటం అంటే చెడుని చూడటం. దేహధారి గురించి ఆలోచించటం లేదా సంకల్పం చేయటం కూడా చెడు, దేహధారిని దేహధారిగా భావించి మాట్లాడటం కూడా చెడు అందువలన ఈ సాధారణ స్లోగన్ ప్రత్యక్షంలోకి తీసుకువచ్చినా దృష్టి మరియు వృత్తి చంచలం అవ్వవు.

ఏ సమయంలో అయితే వృత్తి,దృష్టి చంచలం అవుతున్నాయో ఆ సమయంలో నేను బాబా ద్వారా సర్వ సంబంధాలు, సర్వ రసనలు పొందలేదు అని అర్ధం చేసుకోవాలి. దృష్టి మరియు వృత్తి చంచలం అవుతున్నాయి అంటే ఏదైనా రసం ఉండిపోయిందా? అని చూసుకోండి. ఏ సంబంధంతో అయినా వృత్తి,దృష్టి చంచలం అవుతుంటే ఆ సంబంధం యొక్క రసన బాబాతో తీస ఎకునే అనుభవం చేసుకుంటే రెండవ వైపు దృష్టి వెళ్తుందా? ఆడవారికి మగవారిపై దృష్టి వెళ్తుంది లేదా మగవారికి ఆడవారిపై దృష్టి వెళ్తుంది అంటే బాబా యొక్క అన్ని రూపాలు ధారణ చేయలేనట్లే కదా? ప్రియుడు మరియు ప్రేయసి రూపంలో, బాబాకి ప్రేయసిగా అయ్యి లేదా ప్రియునిగా అయ్యి అతీంద్రియసుఖం యొక్క రసం, సదాకాలికంగా, సమర్ధంగా స్మృతి ఉండే అనుభవం చేసుకోలేకపోతున్నారా? బాబాతో సర్వసంబంధాల రసం లేదా స్నేహం అనుభవం అవ్వని కారణంగా దేహధారిపై దృష్టి మరియు వృత్తి చంచలం అవుతున్నాయి. అటువంటి సమయంలో బాబాని ధర్మరాజు రూపంలో ఎదురుగా తెచ్చుకోవాలి మరియు స్వయన్ని రౌరవ నరకవాసిగా భావించాలి. మాస్టర్ సర్వశక్తివాన్ స్థితి ఎక్కడ మరియు ఈ సమయంలో ఎలా అయిపోయాను? అని చూసుకోండి. రౌరవ నరకవాసిగా లేదా మురికిలో పురుగుగా స్వయం యొక్క రూపాన్ని ఎదురుగా తెచ్చుకోండి మరియు నిన్న ఏమిటి మరియు ఇప్పుడు ఏమిటి? అని స్వయాన్ని పోల్చుకోండి. సింహాసనాధికారి నుండి ఎలా అయిపోయాను? సింహాసనాన్ని మరియు కిరీటాన్ని వదిలేసి ఏమి తీసుకుంటున్నాను? మురికి. కనుక ఆ సమయంలో ఏమి అయ్యారు? మురికిని చూసేవారు మరియు ధారణ చేసేవారు ఎవరు అయ్యారు? మురికి పని చేసేవారిని ఏమంటారు? బాధ్యతాధారి ఆత్మల నుండి తనిఖీ చేసేవారిగా అయిపోతారు. అటువంటి వారిని బాప్‌దాదా టచ్ చేస్తారా? స్నేహదృష్టి ఇస్తారా? కోరిక అంగీకరిస్తారా? ఫిర్యాదు లేదా నింద వింటారా? ఇంత జ్ఞానసాగరులుగా అయిన తర్వాత కూడా వృత్తి మరియు దృష్టి చంచలం అవుతుంది అంటే వారిని భక్తి ఆత్మ కంటే పడిపోయిన ఆత్మ అని అంటారు. భక్తులు కూడా ఏదోక యుక్తితో తమ వృత్తిని స్థిరం చేసుకుంటారు. మాస్టర్ జ్ఞానసాగరులు భక్తి ఆత్మ కంటే కూడా పడిపోతున్నారు.అటువంటి ఆత్మకు ఎవరైనా ప్రజలు అవుతారా? లేదా వారే స్వయం ప్రజలుగా అవుతారా? మీది ఒక ఫోటో తీసుకుని ఉంచుకోండి. ఎవరైనా చెడుని ఎత్తుకునేవారు తట్టపై తట్ట మురికినే పెట్టుకుంటారు. మీరు అటువంటి ఫోటో తీసుకుని బుద్ధిలో పెట్టుకోండి. ఏ సమయంలో వృత్తి ,దృష్టి చంచలం అవుతుందో ఆ సమయంలో ఆ ఫోటో చూసుకోండి. ఎలా


Created by Universal Document Converter

అయితే బాప్‌దాదా భవిష్య ప్రాలబ్ధం యొక్క ఫోటో తీయించారు కదా ఎందుకంటే చిత్రాన్ని చూస్తే చరిత్ర స్మృతి వస్తుంది. అటువంటి చిత్రం మీ ఎదురుగా పెట్టుకుంటే సిగ్గుగా అనిపించదా? ఒకవైపు మాస్టర్ సర్వశక్తివాన్ చిత్రం, రెండవ వైపు ఆ చిత్రం పెట్టుకుని చూడండి అప్పుడు మీకే తెలుస్తుంది మేము ఎలా అయ్యాము అని. మాస్టర్ సర్వశక్తివంతుల ముందు ఇప్పటి వరకు దృష్టి,వృత్తి చంచలం అవ్వటం శోభించదు.

మొదటి పొరపాటు అయితే ఇదే - శరీరాన్ని ఎందుకు చూస్తున్నారు? మీరు మస్తకంలో ఆత్మను చూడాలి కదా! మస్తకంలో మణి ఉంది కదా? మస్తకంలో మణికి బదులు సర్పాన్ని ఎందుకు చూస్తున్నారు, దీని ద్వారా విషం వస్తుంది. మొదటి పొరపాటు ఇదే చేస్తున్నారు - మస్తకానికి బదులు శరీరాన్ని చూస్తున్నారు. కొంతమంది వాతావరణం మరియు సాంగత్యం అలా ఉంది, సహయోగులు అలా ఉన్నారు, ఆఫీసులో, వ్యాపారంలో పని చేయాల్సి ఉంటుంది, సంపర్కంలోకి రావల్సి ఉంటుంది అని ఫిర్యాదులు చేస్తున్నారు. సంపర్కంలోకి వస్తూ, మాట్లాడుతూ మస్తకంలో కాకుండా వేరే చోట ఎందుకు చూస్తున్నారు? రెండవ విషయం - వాతావరణానికి వశీభూతం అయ్యేవారు స్వయానికి స్వయం అడగండి - బాబాతో పాటు స్వయం ఏ విషయం బాధ్యత తీసుకున్నాము? అని. మీరందరు బాధ్యతాధారులు కదా? నరకాన్ని స్వర్గంగా తయారుచేయాలి. తమోగుణీ ప్రకృతిని సత్వప్రధానంగా పరివర్తన చేయాలి అనే ఈ బాధ్యత తీసుకున్నారు కదా? ప్రకృతిని మార్చేవారు స్వయాన్ని మార్చుకోలేరా? పంచతత్వాలను మార్చే బాధ్యత తీసుకున్నారు మరి వాతావరణానికి వశీభూతం అయిపోతున్నారా? ఏ సమయంలో వాతావరణానికి వశీభూతం అవుతున్నారో ఆ సమయంలో స్థూల ఉదాహరణ ఎదురుగా పెట్టుకోండి. అగరబత్తి ఎప్పుడు వాతావరణానికి వశీభూతం అవ్వదు. వాతావరణాన్ని మార్చేటందుకే అగరబత్తి ఉంటుంది. మీ రచనలో ఈ విశేషత ఉన్నప్పుడు రచయిత అయిన మీలో ఉండదా? అంటే రచయిత అయ్యారా లేక బలహీనం అయ్యారా! ఈ ఫిర్యాదులను కూడా మీ స్మృతి మరియు యుక్తి ద్వారా సమాప్తి చేసుకోండి.

ముఖ్యంగా ఈ రెండు ఫిర్యాదులే ఉన్నాయి. ఒకటి, రెండు పార్టీలను కలుసుకున్నప్పుడు ఈ ఫిర్యాదులే విశేషంగా ఉంటున్నాయి. అందువలనే డ్రామానుసారం మాటిమాటికి ఇవే విషయాలు చెప్పాల్సి వస్తుంది మరియు మాటి మాటికి బాబా ద్వారా ఇవే శిక్షణలు లభిస్తున్నాయి వీటికి కూడా కర్మలఖాతా తయారవుతుంది. అందువలన డ్రామానుసారం ఇప్పటి వరకు విశేషసేవ చేయటమనే పాత్ర కూడా సమాప్తి అయిపోతుంది. దీనిలో కూడా రహస్యం ఉంది. అదే విషయం చాలా సార్లు అడుగుతున్నారు. మరుసటి సంవత్సరం నుండి ఈ ఫిర్యాదు ఉండదు అని ప్రతిజ్ఞ కూడా చేస్తున్నారు మరలా సంవత్సరం మరలా రెండవసారి వచ్చే సంవత్సరం ఉండదు అని అంటున్నారు. ఏవైతే సంవత్సరాలు గడిచిపోతున్నాయో అవి ఏ ఖాతాలోకి వెళ్తాయి? బాప్‌దాదా ప్రతిజ్ఞ మర్చిపోతారు బాబాకి జ్ఞాపకం ఉంటుందేమిటి అని అనుకుంటున్నారు. బాప్‌దాదాకి అందరి ప్రతిజ్ఞలు జ్ఞాపకం ఉంటాయి కానీ బాప్‌దాదా పిల్లల్ని అగౌరవపరచరు. ఎదురుగా కూర్చున్నప్పుడు ప్రతిజ్ఞ నిలుపుకోలేదు అని చెప్తే ఇది అగౌరవపరిచినట్లే. శిరోకిరీటాలుగా తయారుచేస్తున్నారు, స్వయం కంటే ముందు పెడుతున్నారు, అటువంటి ఆత్మలను ఎలా అగౌరవపరుస్తారు? అందువలనే నవ్వుకుంటున్నారు. బాబాకి జ్ఞాపకం ఉండకపోవటమనేది ఉండదు. ఆత్మల దగ్గరైతే నడిచిపోతుంది. నిమిత్తంగా అయిన టీచర్స్ దగ్గర చాలా చతురంగా


Created by Universal Document Converter

నడిచేస్తున్నారు. వారు మా భావాన్ని అర్థం చేసుకోలేదు అని అంటారు.మా భావం ఇది కాదు కానీ నోటి నుండి ఆ మాట వచ్చేసింది అని అంటారు. కానీ బాప్‌దాదా భావం యొక్క భావాన్ని కూడా తెలుసుకుంటున్నారు. దానిలో దాచలేరు. టీచర్‌కి అయితే మా పొరపాటు జరిగిపోయింది అని చెప్పినా కుదురుతుంది కానీ బాబా దగ్గరైతే అలా కుదరదు కదా! అందువలన ఇప్పుడు చిన్న, చిన్న విషయాలకు సమయం లేదు. ఇది కూడా వ్యర్ధంలో కలిసిపోతుంది. బాబా ద్వారా ఎంత శ్రమ తీసుకుంటారో అంత బదులు ఇవ్వాల్సి ఉంటుంది. వ్యక్త రూపంలో శ్రమ చేసారు, ఇప్పుడు అవ్యక్త రూపంలో కూడా ఎన్ని సంవత్సరాలు అయిపోయింది! 34వ సంవత్సరం నడుస్తుంది. అవ్యక్త రూపంలో కూడా 6 సంవత్సరాలు ఈ విషయాల గురించి శిక్షణ లభిస్తూ ఉంది. ఇప్పటి వరకు కూడా ఇదే శిక్షణ కావాలా? ఇప్పుడు సేవ తీసుకునే సమయమా లేదా బదులు ఇచ్చే సమయమా? ఒకవేళ బదులు ఇవ్వకపోతే ప్రజలు తయారవ్వరు. అందువలన ఇప్పుడు స్వయాన్ని శక్తిశాలిగా చేసుకోండి. జ్ఞానస్వరూపంగా తయారుచేసుకోండి. అనేక రకాలైన క్యూల నుండి స్వయాన్ని ముక్తి చేసుకోండి. యుక్తి ఏదైతే లభించిందో దానిని పనిలో ఉపయోగించటం లేదు అందువలనే ముక్తి పొందలేకపోతున్నారు. ఇది క్యూ యొక్క జవాబు. ఇప్పుడు బాప్‌దాదా పిల్లల నుండి వీడ్కోలు తీసుకుంటున్నారు. మంచిది.

# బాబా సమానంగా సఫలతామూర్తిగా అయ్యేటందుకు సర్వుల పట్ల శుభభావన .......14-7-74

సఫలతా సితారగా తయారుచేసేటువంటి మరియు సంపూర్ణలక్ష్యం యొక్క ప్రాప్తిని ఇచ్చేటువంటి, ప్రతి ఆత్మ పట్ల శుభచింతకుడైన శివబాబా భూమిపై ఉన్న తన ఆత్మిక సితారల రూపి పిల్లల సమ్ముఖంలో ఉచ్చరించిన మహావాక్యాలు -

ఈరోజు ఈ సభ మధ్యలో బాప్‌దాదా మూడు రకాలైన సితారలను చూస్తున్నారు. అందరు జ్ఞానసితారలే కానీ జ్ఞానసితారలలో కూడా మూడు రకాలైన వారు ఎవరు? ఒకరు - సఫలతా సితార, రెండవవారు - అదృష్ట సితారలు, మూడవవారు - ఆశాసితార. ప్రతి సితారకు ఎవరి ప్రపంచం వారికి ఉంది. మీరందరు మీ,మీ ప్రపంచాన్ని చూసుకున్నారా లేదా కేవలం స్వయాన్నే చూసుకున్నారా? ప్రపంచం అంటే రచన. మీకు మీ రచన కనిపిస్తుందా? రచనలో ఎన్ని మరియు ఏ,ఏ విషయాలు చూస్తున్నారో తెలుసా? మీరు అయితే మీ రచనను చూసుకుంటున్నారు కదా? బాబా రచనయే మీ రచన. మీరు మాస్టర్ రచయిత కదా? మీరు బాబా ప్రజలపై రాజ్యం చేయకూడదు కదా? మీరు మాస్టర్ రచయితగా అవ్వటంలేదా ఏమిటి? సదా రచనగానే ఉంటారా ఏమిటి? రచన అంటే మీ రాజధానిని అయితే తయారు చేసుకుంటున్నారు కదా? రాజధానిలో కూడా నెంబర్‌వారీగా ఉంటారు కదా? వారు కూడా ఏ ఆధారంతో ఉంటారు మరియు వారిలో మీ భక్తులు కూడా ఉంటారు, శక్తుల భక్తులు మరియు బాబా భక్తులు వేరు వేరుగా ఉంటారు.

మీ భక్తులుగా ఎవరు అవుతారు? ఏ లెక్కతో మీకు భక్తులుగా అవుతారు? ఏ ఆత్మలకైతే ఏ శ్రేష్ఠ ఆత్మల ద్వారా లేదా నిమిత్తంగా అయిన ఆత్మల ద్వారా ఏదోక ప్రాప్తి యొక్క అనుభవం

Created by Universal Document Converter

అవుతుందో, వారి ద్వారా ఏదోక సాక్షాత్కారం జరుగుతుందో లేదా ఏదోక వరదానం యొక్క ప్రాప్తి యొక్క అనుభవం అవుతుందో దాని ఆధారంగా వారు వారికి ప్రజలుగా మరియు భక్తులుగా అవుతారు. ఎవరైతే సమీప ఆత్మలు ఉంటారో, ఏ ఆత్మల సంబంధం బాబాతో జోడింపచేస్తారో మరియు వెనువెంట బాబా ద్వారా వారసత్వానికి కూడా అధికారిగా అవుతారో వారు ఉన్నత కుటుంబంలోకి వస్తారు. ఒకే సమయంలో ప్రతి ఆత్మ తన ఉన్నత కుటుంబాన్ని తయారు చేసుకుంటూ ఉంటుంది అంటే భవిష్య సంబంధాన్ని మరియు రాజ వంశాన్ని కూడా తయారు చేసుకుంటుంది. ప్రజలను కూడా తయారుచేసుకుంటుంది మరియు భక్తులను కూడా తయారుచేసుకుంటుంది. భక్తులు మరియు ప్రజల గుర్తులు ఏమి ఉంటాయి? రాజ్య సంబంధంలోకి వచ్చే విషయం చెప్పాను కానీ ప్రజలు మరియు భక్తులలో తేడా ఏమి ఉంటుంది? ప్రజలు కేవలం జ్ఞానం మరియు యోగం యొక్క ప్రాప్తిని పొందే పురుషార్థిగా ఉంటారు వారు సంబంధంలో సమీపంగా ఉండరు కానీ దూర సంబంధంలో తప్పకుండా ఉంటారు. వారు మర్యాదాపూర్వక జీవితం తయారు చేసుకోవటంలో యోగ్యతననుసరించి మరియు శక్తిననుసరించి పురుషార్థిగా ఉంటారు. మిగిలిన రెండు సబ్జక్టులలో అంటే ధారణ మరియు ఈశ్వరీయ సేవలో శక్తిననుసరించి సహయోగిగా ఉంటారు కానీ సఫలతాపూర్వకంగా ఉండరు అందువలనే వారు 16 కళా సంపూర్ణంగా అవ్వరు. ఏదోక సంస్కారం లేదా స్వభావానికి వశీభూతమైన కారణంగా నిర్బల ఆత్మ హైజంప్ చేయలేదు. అందువలన వారు రాయల్ పరివారంలో లేదా రాజ్యకులంలో రావడానికి బదులు రాయల్ ప్రజలుగా అవుతారు. రాయల్‌కులం వారిగా కాదు, రాయల్ ప్రజలుగా అవుతారు. భక్తులుగా ఎవరు అవుతారో వారు ఎప్పుడు కూడా స్వయాన్ని అధికారిగా అనుభవం చేసుకోరు. వారిలో అంతిమం వరకు భక్తి సంస్కారం ఉంటుంది మరియు వారు సదా అడుగుతూనే ఉంటారు - ఆశీర్వాదం ఇవ్వండి, శక్తి ఇవ్వండి, కృప చూపించండి, బలం ఇవ్వండి లేదా దృష్టి ఇవ్వండి అని. ఇలా అడిగే సంస్కారం లేదా ఆధీన సంస్కారం వారిలో అంతిమం వరకు కనిపిస్తుంది. వారు సదా జిజ్ఞాసువు రూపంలోనే ఉంటారు. వారికి పిల్లల యొక్క నషా, యజమాని స్థితి యొక్క నషా మరియు మాస్టర్ సర్వశక్తివాన్ యొక్క నషా వారు ధారణ చేయలనుకున్నా వారు ధారణ చేయలేరు. వారు కొద్దిలోనే రాజీ అయిపోయేవారిగా ఉంటారు - ఇవి భక్తుల యొక్క గుర్తులు. ఇప్పుడు వీటి ద్వారా ప్రజలు మరియు భక్తులు ఎంత మంది తయారయ్యారు? అని చూసుకోండి. భక్తులకు ఎప్పుడు కూడా డైరెక్ట్ బాబా యొక్క సంబంధంలోకి వచ్చే శక్తి ఉండదు, వారు సదా ఆత్మల సంబంధంలోనే సంతుష్టంగా ఉంటారు. వారు మాటి మాటికి మీరే మాకు అన్నీ మీరే అనే మాట మాట్లాడతారు మీ దగ్గరకు ఇటువంటి భక్తులు కూడా వస్తారు అనుకోనప్పటికీ నిమిత్తంగా అయిన ప్రతి ఆత్మకు ప్రజలు,భక్తులు తయారవుతూనే ఉంటారు. ఇప్పుడు అర్థమైందా! మీ ప్రపంచం లేదా రచన ఏమిటి? ముందు,ముందు ప్రతి ఒక్కరికి నేను ఏ రాజధానిలో రాజ్యపదవి పొందుతాను అనే సాక్షాత్కారం కూడా అవుతుంది.

ఇది సితారల ప్రపంచం అంటే వారి రచన. సితారలలో మొదటి నెంబర్ సితార- సఫలతా సితార. సఫలతా సితార యొక్క గుర్తులు ఏమిటి, వీటి ద్వారా నేను సఫలతా సితారనా లేదా తెలివైన సితారనా? అని పరిశీలించుకోండి. అదృష్ట సితారలు మరియు ఆశా సితారల యొక్క గుర్తులు ఏమిటి? స్వయం గురించి తెలిసినప్పటికి బాప్‌దాదా జ్ఞానరూపి దర్పణం ద్వారా మూడు స్థితుల యొక్క సాక్షాత్కారం చేయిస్తారు. అందరు సాక్షాత్కారం కావాలి అని కోరుకుంటారు


Created by Universal Document Converter

కదా? దివ్యదృష్టి ద్వారా కాదు జ్ఞానరూపి దర్పణం ద్వారా చేసుకుంటున్నారు కదా? సఫలతా సితారల గుర్తు ఏమిటంటే - వారి ప్రతి సంకల్పంలో అనేక సార్లు సఫలత లభించింది మరియు ఇప్పుడు కూడా నిర్ణమై ఉంది అనే ధృడత ఉంటుంది. అవ్వాలి, అవుతుందా లేక అవ్వదా అనేది కలలో కూడా వారికి స్మృతిలోకి రాదు.మాకు సఫలత లభించే ఉంది అని వారికి పూర్తి నిశ్చయం ఉంటుంది. వారి ప్రతి మాటలో ఇదే విశేషత ఉంటుంది - ప్రతి మాటలో నిశ్చయబుద్ధిగా ఉంటారు మరియు వారి మాటలో ఈశ్వరీయ సంతానం యొక్క నషా కనిపిస్తుంది వారిలో దేహాభిమానం యొక్క నషా కనిపించదు. వారి మాట ద్వారా సంశయబుద్ధిగా ఉన్నవారు కూడా నిశ్చయబుద్ధిగా అయిపోతారు ఎందుకంటే వారికి ఒకటి, ఈశ్వరీయ నషా ఉంటుంది మరియు రెండవది, వారి ప్రతి మాట శక్తిశాలిగా ఉంటుంది. వారి మాట సాధారణంగా లేదా వ్యర్థంగా ఉండదు మరియు వారి కర్మ అయితే శ్రేష్టంగా అయితే ఉంటుంది కానీ వారిలో ఉండే విశేషత ఏమిటంటే - వారి ప్రతి కర్మ ద్వారా అనేక ఆత్మలకు మార్గం చూపించేదిగా ఉంటుంది. మనం ఎటువంటి కర్మ చేస్తామో మనల్ని చూసి అందరు చేస్తారు అనే మహిమ ఏదైతే ఉందో అలా ప్రతి కర్మ అనేకాత్మలకు ఒక పాఠం చదివించడానికి నిమిత్తం అవుతారు మరియు వారి ప్రతి కర్మ శిక్షణా స్వరూపంగా ఉంటుంది. దీనినే సమర్థ కర్మ అని అంటారు. ఇటువంటి సంకల్పం, మాట మరియు కర్మ కలిగినవారే ప్రతి విషయంలో సదా స్వయంతో సంతుష్టంగా ఉంటారు,సంతుష్టంగా ఉన్న కారణంగా సదా హర్షితంగా కూడా ఉంటారు కానీ వారిని హర్షితంగా చేయాల్సిన అవసరం ఉండదు వారు స్వతహాగానే హర్షితంగా ఉంటారు.

ఇటువంటి సఫలతామూర్తులతో ఇతర ఆత్మలు కూడా సదా సంతుష్టంగా ఉంటారు అంటే వారికి సర్వుల సంతుష్టత యొక్క ఫలం ప్రత్యక్ష పలం రూపంలో కనిపిస్తుంది. భవిష్యఫలం కాదు, ప్రత్యక్షఫలంగా అనుభవం అవుతుంది. ఇలా సదా హర్షితంగా ఉండే ఆత్మను చూసి ఇతరాత్మలు కూడా వారి ప్రభావం ద్వారా దు:ఖం లేదా అలజడి యొక్క అల నుండి హర్షితంగా అయిపోతారు అంటే అటువంటి ఆత్మ యొక్క సంపర్కంలోకి మరియు వారి సమీపంగా రావటం ద్వారా ఇతరాత్మలపై కూడా హర్షితం యొక్క ప్రభావం పడుతుంది. ఎలా అయితే సూర్యుని సమీపంగా మరియు ఎదురుగా వెళ్ళేవారిపై అనుకోనప్పటికీ కిరణాలు పడుతూ ఉంటాయి అలాగే సఫలతామూర్తి యొక్క హర్షిత కిరణాలు ఇతరాత్మలపై కూడా పడతాయి అంటే ఎలా అయితే బాబా సాంగత్యం యొక్క రంగు ఒక సెకనులో అనుభవం చేసుకుంటున్నారో అంటే ఎప్పుడైతే యోగయుక్తంగా అవుతారో అప్పుడు బాబా సాంగత్యం యొక్క రంగు అంటుకుని అది అనుభవం అవుతుంది కదా? ఇలా సఫలతా సితారల సాంగత్యం యొక్క రంగు ఇతరాత్మలకు కూడా అనుభవం అవుతుంది. ఇదే సఫలతామూర్తుల లేదా సఫలతా సితారల గుర్తు.

రెండవవారు - అదృష్ట సితారలు. వీరి గుర్తు ఏమిటి? అదృష్ట సితారలు విశేషంగా బాబాకి స్నేహిగా, బాబా యొక్క చరిత్ర , బాబా ద్వారా సర్వ సంబంధాల యొక్క రసంలో ఎక్కువగా నిమగ్నమై ఉంటారు. వారి సంకల్పం కూడా ఎక్కువ శక్తిశాలిగా ఉండదు కానీ స్నేహిగా ఉంటుంది. వారి స్మృతి రూపంలో కూడా బాబా యొక్క మిలనం, మరియు బాబా యొక్క చరిత్రను ఎక్కువగా వర్ణన చేస్తారు. వారికి బీజరూపస్థితి తక్కువగా ఉంటుంది కానీ అవ్యక్త కలయిక, అవ్యక్త స్థితి మరియు స్నేహంతో నిండిన ఆత్మిక సంభాషణ వీరిలో ఎక్కువగా ఉంటుంది. అటువంటి ఆత్మలు స్నేహం కారణంగా ఇతర సాంగత్యాలు వదిలి ఒకని సాంగత్యంతో


Created by Universal Document Converter

సర్వ సంబంధాలు నిలుపుకుంటున్న కారణంగా సహయోగం లభిస్తూ ఉంటుంది. వారికి బాబా సహయోగం ఉన్న కారణంగా శ్రమ తక్కువగా చేయాల్సి ఉంటుంది మరియు ప్రాప్తి ఎక్కువగా ఉంటుంది. వారు సదా నా అదృష్టం మంచిది, నాకు బాబా యొక్క అదనపు సహయోగం లభిస్తుంది మరియు నేను అన్నీ దాటేస్తాను, నా వంటి స్నేహం ఎవ్వరికీ లేదు అని అనుభవం చేసుకుంటారు. సహయోగిగా ఉన్న కారణంగా వారి మాటలు నిశ్చయంతో ఉంటాయి. మొదటి నెంబర్ వారిలో మెరుపు ఉంటుంది , రెండవ నెంబర్ వారిలో మెరుపు ఉండదు కానీ నిశ్చయం ఉంటుంది. వారు బాబా సమానంగా ఉంటారు మరియు వీరు బాబాకి స్నేహిగా ఉంటారు. కానీ ఆ సహయోగం కూడా ఎందుకు మరియు ఏ ఆధారంగా అభించింది లేదా వారు అదృష్టవంతులుగా కూడా ఎందుకు అయ్యారు? దీనికి మూల కారణం ఏమిటంటే - సర్వ సంబంధాలు ఇతరులతో త్రెంచుకుని ఒకే బాబాతో జోడిస్తారు. ఈ సంబంధంలో వారు తెగిపోనివారిగా మరియు స్థిరంగా ఉంటారు. దీని కారణంగా వారిని అదృష్టవంతులు అని అంటారు. ఇది జరిగే ఉంది అనే మాట సఫలతామూర్తులు అంటారు మరియు అదృష్ట సితారలు అది తప్పకుండా అవుతుందని అనుకుంటున్నాము, బాబా సహాయకారి అవుతారు అని అంటారు - ఇది రెండవ స్థితి.

మూడవవారు - ఆశాసితారలు. అటువంటి ఆత్మలు సదా సఫలత లభించని కారణంగా తప్పకుండా చేస్తాము, తప్పకుండా చేరుకుంటాము, లేదా తప్పకుండా తయారవుతాము అనే ఆశ పెట్టుకుంటారు కానీ మద్య,మధ్యలో అక్కడక్కడ ఆగిపోతారు కూడా, తగుల్కుని కూడా ఉండిపోతారు మరియు అప్పుడప్పుడు బలహీనంగా కూడా అయిపోతారు. అనేక రకాలైన రకరకాలైన విఘ్నాలు వస్తున్న కారణంగా అప్పుడప్పుడు వారే భయపడతారు మరియు అప్పుడప్పుడు వారే మహావీరులుగా అవుతారు. అప్పుడప్పుడు వారికి బాబా కలయిక యొక్క నెంబర్ లభిస్తుంది మరియు అప్పుడప్పుడు శ్రమ చేసిన తర్వాత లభిస్తుంది అందువలనే వారిని మూడవనెంబర్ అని అంటారు. వారు సదా హర్షితంగా ఉండరు మరియు వారు సదా సంతుష్టంగా కూడా ఉండరు కానీ ఆశ ఎప్పుడు వదలరు. వారు నేను బాబా వాడిని అనే ఈ నిశ్చయంలో కూడా ఎప్పుడు అలజడి అవ్వరు కానీ నిర్బలంగా ఉన్న కారణంగా వారు అప్పుడప్పుడు బలహీనం అవుతారు. వీరు ఆశా సితారలు. అర్ధమైందా! ఇప్పుడు జ్ఞానమనే దర్పనంలో నేను ఎవరు? అనేది చూసుకోండి. సపలతా సితారగా అయ్యే లక్ష్యం పెట్టుకోవాలి ఎందుకంటే బాబా సమానంగా అవ్వాలి. కేవలం బాబాకి స్నేహి అవ్వటంలో సంతోషపడకూడదు.

బాబా సమానంగా అయ్యేటందుకు లేదా సపలతామూర్తిగా అయ్యేటందుకు ఈరోజు మీకు కేవలం రెండు విషయాలు చెప్తున్నాను. రెండు మాటలు ధారణ చేయటం సహజమే కదా? సదా సర్వాత్మల పట్ల, సంపర్కంలోకి వస్తూ మరియు సేవలోకి వస్తూ శుద్ధ భావన పెట్టుకోండి. శుభభావన మరియు శుద్ధకామన. మీ ఎదురుగా ఎవరైనా పరిక్ష రూపంలో వచ్చినా మరియు అలజడి చేయటానికి నిమిత్తంగా అయ్యి వచ్చినా కానీ ప్రతి ఆత్మ పట్ల మీరు శుభభావన మరియు శుద్ధకామన ఈ రెండు విషయాలు ప్రతి సంకల్పం, మాట మరియు కర్మలోకి తీసుకురండి అప్పుడు మీరు సఫలతాసితారగా అయిపోతారు. సహజమే కదా? ఇదే బ్రాహ్మణుల ధర్మం మరియు కర్మ. ఎక్కడ ధర్మం ఉంటుందో అక్కడ కర్మ ఉంటుంది. బాబాకి ప్రతి బిడ్డ పట్ల ఇదే శుభబావన మరియు శుద్ధకామన ఉంటుంది - బాబా కంటే ఉన్నతంగా అవ్వాలి అని. దీని కారణంగానే చిన్న చిన్న విషయాలు చూస్తూ లేదా వింటూ ఇప్పుడు ఈ ఘడియ నుండి అందరు

Created by Universal Document Converter

సంపన్నం అయిపోవాలి అనే భావన ఉంటుంది. మాస్టర్ సర్వశక్తివంతులు దృష్టి మరియు వృత్తి యొక్క విషయం గురించి చెప్తే శోభిస్తుందా? అంటే సర్వశక్తివంతుడైన బాబా ముందు మాస్టర్ సర్వశక్తివంతులు బలహీన విషయాలు చెప్తున్నారు అందువలనే ఇప్పుడు బాబా సైగ చేస్తున్నారు - ఇప్పుడు మాస్టర్‌గా అవ్వండి ఎందుకంటే స్వయాన్ని తయారు చేసుకుని మరలా విశ్వాన్ని కూడా తయారుచేయాలి. అర్ధమైందా!

ఇలా తెలివైన పిల్లలకు, వినటం మరియు చేయటం సమానంగా చేసుకునేవారికి, ప్రతి సంకల్పం మరియు ప్రతి మాటలో బాప్‌దాదాని అనుసరించే సఫలతా సితారలకు, అదృష్ట మరియు ఆశా సితారలకు, సంపూర్ణ లక్ష్యాన్ని పొందే అధికారి పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు, శుభరాత్రి మరియు నమస్తే.

# సంపూర్ణ పవిత్ర వృత్తి మరియు దృష్టి ద్వారా శ్రేష్ఠ అదృష్టం యొక్క చిత్రం.....18-7-74

శ్రేష్ఠ అదృష్టం యొక్క చిత్రం తయారుచేసేటువంటి , సర్వాత్మల శుభచింతకుడు లేదా సదా కళ్యాణకారి పరమపిత శివపరమాత్మ మాట్లాడుతున్నారు -

ఈరోజు విశేషంగా మధువన నివాసీయుల యొక్క అదృష్ట రేఖను చూస్తున్నారు. ప్రతి ఒక్కరు శ్రీమతానుసారంగా, బాప్‌దాదా యొక్క పాలన అనుసారంగా తమ అదృష్టం యొక్క రేఖను తయారుచేసుకుంటున్నారు. సదా మీ చిత్రాన్ని దర్పణంలో చూసుకుంటూ ఉంటున్నారా? అదృష్ట రేఖ యొక్క ముఖ్య విశేషతలు తెలుసా? స్థూల చిత్రం తయారు చేసేవారికి ఈ చిత్రం యొక్క విశేషత ఏ,ఏ విశేషతల ఆధారంగా ఉంటుంది అనేది తెలుస్తుంది. స్థూలచిత్రం యొక్క ముఖ్య విశేషత,ఆకర్షణ లేదా విలువ వారి ముఖం ఆధారంగానే ఉంటుంది. ఏ చిత్రం అయినా చూస్తే అందరి దృష్టి మొదట వారి ముఖం వైపే వెళ్తుంది. ప్రతి చిత్రం యొక్క నయనాలు, ముఖమే ఆ చిత్రానికి విలువ. అలాగే అదృష్ట చిత్రం యొక్క విలువ ముఖ్యంగా ఏ విషయాల ఆధారంగా ఉంటుంది? వారి ముఖ్య విశేషతలు ఏమిటి? ఒకవేళ ఎవరైనా అదృష్ట చిత్రాన్ని చూసినప్పుడు ఏ విశేషతలు చూస్తారు?

అదృష్టం యొక్క చిత్రంలో మొదటి విశేషత ఇదే చూస్తారు - స్మృతి శక్తిశాలిగా అంటే సదా స్మృతి స్వరూపంగా ఉన్నారా? రెండవ విషయం - సదా సోదరులు అనే వృత్తి సదా స్థిరంగా ఉంటుందా? మూడవ విషయం - ఆత్మిక అంటే సంపూర్ణ పవిత్ర దృష్టి ఉందా? ముఖ్యంగా స్మృతి,వృత్తి మరియు దృష్టి ఈ మూడు విషయాలు చూస్తారు. ఈ మూడు విశేషతల ఆధారంగానే దివ్యగుణాల శృంగారం లేదా మెరుపు మరియు నిశ్చయం చిత్రంలో కనిపిస్తాయి. ఒకవేళ ఈ మూడు విషయాలు యుక్తీయుక్తంగా లేదా శ్రేష్టంగా మరియు యదార్థంగా ఉంటే అటువంటి అదృష్టచిత్రం స్వతహాగానే సర్వాత్మలను తమ వైపు ఆకర్షితం చేస్తుంది. ఎలా అయితే స్థూల నేత్రాల యొక్క నయనాలు మార్గంలో వెళ్తున్న ఆత్మలను కూడా తమ వైపు ఆకర్షితం చేసుకుంటాయో అలాగే ఈ అదృష్టం యొక్క చిత్రం కూడా సర్వాత్మలను తమ వైపు తప్పకుండా ఆకర్షితం

Created by Universal Document Converter

చేసుకుంటాయి. ఎలా అయితే స్థూల దేహధారి చిత్రం దేహాభిమానంలోకి తీసుకురావడానికి నిమిత్తం అవుతుంది. అనుకోనప్పటికీ ఆకర్షిస్తుంది. కచ్చా బ్రాహ్మణాత్మలను లేదా ఆత్మాభిమానిగా అయ్యే పురుషార్థీ ఆత్మలను కూడా ఆకర్షించి దేహాభిమానిగా చేస్తుంది. మరలా ఫిర్యాదు చేస్తున్నారు - మార్గంలో నడుస్తున్నప్పుడు చైతన్య చిత్రాన్ని లేదా జడచిత్రాన్ని చూస్తూ ఆత్మాభిమానికి బదులు దేహాభిమానిగా అయిపోతున్నారు. అలాగే ఆత్మిక చిత్రాన్ని ఆకర్షణీయంగా తయారుచేసుకుంటే నడుస్తూ, తిరుగుతూ అనేక ఆత్మలు దేహాభిమానం నుండి తొలగిపోయి ఆత్మాభిమాని అయిపోతారు.స్థూలచిత్రాలలోనే అంత ఆకర్షణ ఉన్నప్పుడు ఆత్మిక చైతన్య చిత్రాలైన మీలో ఇంత ఆత్మిక ఆకర్షణ ఉండదా? నా అదృష్టం యొక్క చిత్రం ఇప్పుడు ఎంత వరకు ఆకర్షణీయంగా తయారయ్యింది. అని పరిశీలన చేసుకోండి. ఈ ఆత్మిక చిత్రంలో ఒకవేళ ఈ మూడు విశేష విషయాలలో ఒకటి అయినా తక్కువ అయితే అది విలువైనదిగా లెక్కించబడదు.ఎలా అయితే స్థూల చిత్రాలలో కూడా ముక్కు మరియు చెవి మొదలైన వాటిలో ఒకటైనా యదార్ధంగా లేకపోతే చిత్రం యొక్క విలువ తక్కువ అయిపోతుంది, చిత్రమంతా చాలా అందంగా తయారుచేసినా కానీ ముఖ్యంగా ముఖంలో కొద్దిగా లోపం వచ్చినా చిత్రం విలువలేనిదిగా అయిపోతుంది మరలా దాని విలువ సగానికి అయిపోతుంది. అలాగే ఇక్కడ కూడా ఈ విశేషతలలో ఒకటి అయినా లోపంగా ఉంటే ప్రాలబ్దం లేదా ప్రాప్తి యొక్క సమయం కూడా సగం అయిపోతుంది అంటే 16 కళల నుండి 14 కళలోకి వచ్చేస్తే సగం విలువ అయినట్లే కదా? అందువలన మూడు విషయాలను ప్రతి సమయం పరిశీలన చేసుకుంటూ ఉండాలి. ఇలా పరిశీలన చేసుకుంటున్నారా?

పరిశీలన యొక్క యంత్రం ఏమిటో తెలుసా? యంత్రం ద్వారానే పరిశీలన చేస్తారు కదా! స్వయాన్ని పరిశీలన చేసుకునే యంత్రం ఏమిటి? యంత్రం -బుద్ధి కానీ దివ్యబుద్ధి యొక్క యంత్రం బ్రాహ్మణులుగా అవ్వటంతోనే ఇస్తున్నారు ఎలా అయితే లౌకిక కులంలో అక్కడ జన్మ తీసుకుంటూనే యుద్ధంలో లేదా హింసలో ప్రవీణులుగా చేసేటందుకు చిన్నతనం నుండి కత్తికి బదులు చాకు లేదా కర్ర తిప్పటం నేర్పిస్తారు. దీని ద్వారా వారికి తమ బలమైన కులం యొక్క స్మృతి ఉంటుంది. బాప్‌దాదా కూడా ప్రతి బ్రాహ్మణాత్మకు మాయా యుద్ధం నుండి రక్షించుకునేటందుకు ఈ దివ్యబుద్ధి యొక్క నేత్రాన్ని ఇస్తున్నారు. కానీ దివ్యబుద్ధికి బదులు ఎప్పుడైతే సాధారణ లౌకిక బుద్ధి వారిగా అయిపోతున్నారో అప్పుడు మాయను పరిశీలించలేకపోతున్నారు లేదా మాయా యుద్ధం నుండి రక్షించుకోలేకపోతున్నారు మరియు స్వయాన్ని పరిశీలన చేసుకోలేకపోతున్నారు. మొదట దివ్యబుద్ధి రూపి నేత్రం మా దగ్గర స్థిరంగా ఉందా? అని పరిశీలన చేసుకోండి. ఎక్కడైనా దివ్యబుద్ధి రూపి నేత్రంపై మాయా సాంగత్యదోషం లేదా వాతావరణం యొక్క ప్రభావశాలి యుద్ధంలో ఉండటంలేదు కదా? ఏ లోపం అయితే చేయటంలేదు కదా? అని అడగండి.

శ్రేష్ట అదృష్టాన్ని తయారుచేసుకునేటందుకు ముఖ్యమైన మూడు విశేషతలు నింపుకునేటందుకు మూడు మాటలు స్మృతి ఉంచుకోండి - 1.నిర్వాణ స్థితిలో ఉండాలి 2. నిర్మాణంగా అవ్వాలి 3. నిర్మాణం చేయాలి. నిర్వాణం, నిర్మాణం మరియు నిర్మానం అంటే గౌరవానికి అతీతంగా ఉండాలి. ఈ మూడు మాటలు స్మృతి ఉంచుకుంటే అదృష్టం యొక్క చిత్రం ఆకర్షణీయంగా అవుతుంది. నడుస్తూ, నడుస్తూ ఈ మూడు విషయాలలో లోపం వచ్చేస్తుంది. నిర్వాణ స్థితిలో తక్కువగా ఉంటున్నారు వాణిలోకి సహజంగా మరియు అభిరుచితో వస్తున్నారు.

Created by Universal Document Converter

ఎంత మాటలపై సంలగ్నత ఉందో అంతగా మాటలకు అతీతమయ్యే స్థితిలో స్థితులయ్యే సంలగ్నత లేదా రసం తక్కువగా అనుభవం చేసుకుంటున్నారు. నిర్మానంగా అవ్వడానికి బదులు అనేక రకాలైన గౌరవాలను అంటే దేహం యొక్క, పొజిషన్ యొక్క, గుణాల యొక్క, సేవ యొక్క, సఫలత యొక్క గౌరవాలను సహజంగా స్వీకరించే కోరికలో ఉంటున్నారు. మీరు గౌరవం యొక్క కోరికలో ఉన్నారు కనుకనే స్వమానం యొక్క కోర్స్‌ను ఇప్పటి వరకు చేయలేదు. ఎప్పుడైతే ఈ జిజ్ఞాస యొక్క రూపం సమాప్తి అవుతుందో అప్పుడే స్వమానం యొక్క స్థితిలో సదా మరియు స్వతహాగా ఉండగలరు. గౌరవం స్వమానాన్ని మరిపింపచేస్తుంది. అలాగే నవ నిర్మాణం అంటే స్థాపనకు బదులు వినాశనం చేస్తారు అంటే నవ నిర్మాణానికి బదులు అప్పుడప్పుడు ఎవరోకరి స్థితిని క్రిందికి తీసుకురావడానికి నిమిత్తం అవుతారు. సదా ప్రతి కర్మలో మరియు ప్రతి సంకల్పంలో పరిశీలన చేసుకోండి - ఈ సంకల్పం, మాట లేదా కర్మ నవ నిర్మాణానికి నిమిత్తంగా ఉందా? అని. ఇటువంటి స్థితిని తయారుచేసుకోవటం ద్వారా సర్వ విశేషతలు స్వతహాగానే వస్తాయి. ఇది వర్తమాన సమయంలో పురుషార్థాన్ని తీవ్రం చేసుకునే యుక్తి.

మధువన నివాసీయుల ఫలితం మంచిగా ఉంది. చాలా మంది స్నేహం మరియు సహయోగంతో అలసిపోని సేవాధారులుగా ఉన్నారు మరియు ఇక ముందు కూడా ఉంటారు. బాప్‌దాదా యొక్క మహిమ చేస్తున్న కారణంగా మహిమాయోగ్యంగా అయితే అయ్యారు ఇక ముందు ఏమి చేయాలి? మధువన నివాసీయుల నుండి మరియు అందరి నుండి విశేష వ్రతం తీసుకోవాలి. అది ఏమిటి? ఆ వ్రతం ఏమిటంటే - మనమంతా ఒకే మతం, ఒకనివారము, శ్రేష్ఠ వృత్తి, ఒకే ఆత్మిక దృష్టి మరియు ఏకీరస స్థితిలో ఒకరికొకరు సహయోగిగా అయ్యి శుభ చింతకులుగా అయ్యి, శుభభావన మరియు శుభకామన పెట్టుకుంటూ మరియు అనేక సంస్కారాలు ఉన్నప్పటికీ ఒకే బాబా సమానంగా సత్వప్రధాన సంస్కారం మరియు స్వ భావంలో ఉండేటువంటి స్వభావాన్ని తయారు చేసుకునే కోటను గట్టిగా చేసుకుంటాను అని. ఇదే వ్రతం. స్వయం పట్ల లేదా సర్వాత్మల పట్ల ఈ వ్రతం తీసుకునే ధైర్యం ఉందా? స్వయం పట్ల అయితే కుటుంబంలో ఉండేవారు లేదా ఈ వాతావరణంలో ఉండేవారు కూడా చేస్తారు మధువన నివాసీయులు కేవలం స్వయం పట్ల చేయుటం కాదు వెనువెంట సంఘటన గురించి కూడా వ్రతం తీసుకునే ధైర్యం ఉండాలి. ఇదే మధువన వరదాని భూమి యొక్క విశేషత.

ఎలా అయితే ఇప్పుడు ధైర్యం యొక్క ప్రత్యక్షఫలం చూపించారో అలాగే ఒకరికొకరు జాగ్రత్తగా ఉంటూ మరియు ఒకరికొకరు సహయోగి అవుతూ ఉంటే ఈ వ్రతాన్ని సాకారంలోకి తీసుకురావటంలో సఫలులు అయిపోతారు. ఎలా అయితే ఇతర జోన్‌ల వారికి విశేష సేవ యొక్క ఋజువు చూపించమని చెప్పారో అలాగే మధువన నివాసీయులు కూడా ఈ వ్రతానికి ఋజువు చూపించాలి. దీని ఆధారంగానే జనవరిలో బహుమతి లభిస్తుంది. ఇంత సమయంలో ఋజువు చూపించటం కష్టమా? సాకార రూపం ద్వారా లేదా అవ్యక్త రూపం ద్వారా శిక్షణ మరియు స్నేహం యొక్క పాలన ఎంత సమయం తీసుకున్నారు? పాలన తీసుకున్న తర్వాత అనేకాత్మలకు పాలన ఇవ్వడానికి నిమిత్తం అవుతారు. ఇలా పాలన ఇవ్వడానికి నిమిత్తంగా అయ్యారా లేక ఇప్పటి వరకు తీసుకునేవారిగానే ఉన్నారా? ఇప్పుడు పాతవారిని మరియు వచ్చేటువంటి క్రొత్త పిల్లలను పాలన చేయాలి అంటే మీ శిక్షణా స్వరూపం ద్వారా మరియు స్నేహం ద్వారా వారికి స్వయం ముందుకు వెళ్ళటంలో సహయోగి అవ్వాలి మరియు ఈ కార్యంలో రాత్రి,


Created by Universal Document Converter

పగలు బిజీగా ఉండాలి. ఈ అవ్యక్త పాత్ర కూడా విశేషంగా క్రొత్తవారికోసమే మరియు పాతవారైతే ఇప్పుడు బాబా సమానంగా అయ్యి క్రొత్త ఆత్మలకు ధైర్యం మరియు ఉల్లాసాన్ని పెంచాలి. ఎలా అయితే బాప్‌దాదా పిల్లలను తన కంటే ముందు ఉంచుతూ తన కంటే ఉన్నతంగా తయారుచేసారో అలాగే పాతవారి పని ఏమిటంటే - క్రొత్తవారిని మీ కంటే ముందుకు తీసుకువెళ్ళే ఋజువు చూపించాలి మరియు అన్ని శిక్షణలను సాకార స్వరూపంలో చూపించాలి. పాలన యొక్క ప్రత్యక్ష రూపాన్ని బదులుగా ఇవ్వాలి.

ఇలా సుపుత్రులైన పిల్లలకు, మీ అదృష్టం యొక్క చిత్రాన్ని మీ ధారణల ద్వారా చూపించేవారికి, సదా మూల మంత్రాన్ని మరియు యంత్రాన్ని కర్తవ్యంలోకి తీసుకువచ్చేవారికి, బాప్‌దాదా సమానంగా ప్రతి సెకను మరియు ప్రతి సంకల్పం సర్వాత్మల కళ్యాణం పట్ల ఉపయోగించే వారికి, సదా స్వ భావంతో ఉండేవారికి, బాప్‌దాదా సమానంగా శ్రేష్ఠ సంస్కారాన్ని అంటే అనాది, ఆది సంస్కారాలను ప్రత్యక్ష రూపంలోకి తీసుకువచ్చేవారికి, ప్రతి సంకల్పం మరియు ప్రతి సమయాన్ని సఫలం చేసుకునే సఫలతామూర్తి సితారలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు, శుభరాత్రి మరియు నమస్తే.

# ప్రియమైన బిడ్డగా అయ్యి మీ స్థితిని యోగయుక్తంగా మరియు యుక్తీయుక్తంగా తయారుచేసుకోండి......13-9-74

నిర్బల ఆత్మలను బలవాన్‌గా తయారుచేసేటువంటి , సర్వాత్మల సంస్కారాలను లేదా స్వభావాలను శ్రేష్టంగా తయారుచేసేటువంటి జ్ఞానసాగరుడైన బాబా మాట్లాడుతున్నారు -

ఈరోజు విశేషంగా బాబా ఎవరిని కలుసుకునేటందుకు వచ్చారు? ఈరోజు ఈ సంఘటన ఏ సంఘటన? బాప్‌దాదా ఈ సంఘటనను చూస్తూ సంతోషిస్తూ ఇదే టైటిల్ ఇస్తున్నారు - బాప్‌దాదాకి ప్రియమైన పిల్లల యొక్క సంఘటన అని. ఎవరైతే ప్రియమైన పిల్లలుగా ఉంటారో వారు బాబాతో కలిసి అడుగుపై అడుగు వేస్తూ ప్రతి కార్యంలో సదా మరియు స్వతహాగా సమయోగిగా అవుతారు. వారు తయారవ్వవలసి ఉండదు మరియు తయారవ్వడానికి ఆలోచించవలసిన అవసరం కూడా ఉండదు. ప్రియమైన పిల్లలు స్నేహ సంబంధంతో సదా సహయోగిగా ఉంటారు. ప్రియమైన పిల్లలకు డ్రామానుసారం స్నేహానికి బదులు వరదాన రూపంలో సహయోగిగా అవ్వటం సహజంగా ప్రాప్తిస్తుంది. నేను ప్రియమైన బిడ్డను అని అనుకోండి. ప్రియమైన బిడ్డ యొక్క స్థితి సదా యోగయుక్తంగా మరియు యుక్తీయుక్తంగా ఉంటుంది. ప్రియమైన బిడ్డ అంటే బాబా సమానంగా సర్వగుణాల స్వరూపంగా బాబా యొక్క గుణాలు ఏవైతే ఉన్నాయో ఆ గుణాలను సాకారం చేసేవారినే ప్రియమైన బిడ్డ అని అంటారు. ఇది ఆవిధమైన గ్రూప్ మరియు వీరు సేవకు నిమిత్తమైన బాధ్యతాధారి ఆత్మలు.

సేవార్ధం నిమిత్తం అని అందరు అంటారు అంటే బాబా యొక్క గుణాలను సాకారం చేసేటందుకు నిమిత్తులు దీనినే సేవ అని అంటారు. జ్ఞానాన్ని వర్ణన చేయుటమనేది సాధారణ విషయం, ఇది సేవ కాదు. సేవా విశేషత ఏమిటంటే - బాబా యొక్క సర్వగుణాల స్వరూపంగా

Created by Universal Document Converter

అయ్యి మీ స్వరూపం ద్వారా బాబా యొక్క సాక్షాత్కారం చేయించాలి. వినటం, వినిపించటం ఇదైతే ద్వాపరయుగం నుండి నడుస్తూ వస్తుంది కానీ మీ విశేషాత్మల విశేషత ఏ విషయంలో ఉంటుంది? బాబా సమానంగా అయ్యి సర్వులకు బాబా యొక్క సాక్షాత్కారం చేయించాలి మరియు సాక్షాత్ స్వరూపంగా అయ్యి సాక్షాత్కారం చేయించాలి.ఇది కేవలం విశేషాత్మలే చేయగలరు. ఇక ఏ ఆత్మ చేయలేదు. భక్తిమార్గం వారు చేయలేరు మరియు జ్ఞానమార్గంలో సాధారణ ఆత్మలు కూడా చేయలేరు. ప్రియమైన పిల్లల కర్తవ్యం కూడా విశేషంగా ఇదే.

సాధారణ ఆత్మలలో మరియు విశేషాత్మలలో ముఖ్యంగా ఏ విషయంలో తేడా ఉంటుంది? ఏదైనా గుహ్యమైన తేడా చెప్పండి. ముఖ్యమైన తేడా ఇదే - విశేషాత్మల నోటి ద్వారా మరియు వారి అనుభవం ద్వారా ప్రతి ఆత్మకు ఒక సెకనులో మరియు చాలా సహజంగా డైరెక్ట్ బాబాతో సంబంధం జోడించబడిపోతుంది. మరియు ఎవరైతే సాధారణాత్మలు ఉంటారో వారు మధ్యలో ఎవరైతే దళారిగా అవుతారో మొదట దళారి దగ్గర ఆగి తర్వాత బాబాతో డైరెక్ట్ సంబంధం పెట్టుకుంటారు. సాధారణాత్మల సేవా ఫలితంలో వచ్చే ఆత్మలు అంత శక్తిశాలిగా అవ్వరు, ఎవరైతే సహజంగా మరియు చాలా తొందరగా బాబాతో సంబంధం జోడింపచేయడానికి నిమిత్తంగా అవుతారో వారు ఎవరికి నిమిత్తం అవుతారో వారు కూడా శ్రమను అనుభవం చేసుకుంటారు. శ్రమ, కష్టం మరియు సమయం పడుతుంది. ఏం చేయము, ఎలా చేయము ఇది అవుతుందా లేక లేదా ఈ ప్రశ్నలు వారి ఎదురుగా వస్తాయి కానీ విశేషాత్మ తన విశేషత ఆధారంగా, తన శక్తి ఆధారంగా ఈ ఎందుకు మరియు ఎలా అనే ప్రశ్నలు సమాప్తి చేసుకుంటారు. వారు శ్రమ మరియు కష్టం అనుభవం చేసుకోరు. రావటంతోనే ప్రతి ఒక్కరు ఇది నేను పోగొట్టుకున్న పరివారం మరియు మర్చిపోయిన తండ్రిని నాకు మరలా లభించారు అని అనుభవం చేసుకుంటారు. ఇటువంటి తండ్రిని నేను ఎలా మర్చిపోయాను? నేను ఎలా మర్చిపోయాను అని అనిపిస్తుంది. విశేషాత్మలకు మరియు సాధారణాత్మలకు ఇదే ముఖ్యమైన తేడా. సాధారణాత్మ బాబాతో డైరెక్ట్ సంబంధం జోడింపచేయడానికి ప్రయత్నం చేస్తుంది కానీ ఈరోజుల్లో నిర్బల ఆత్మలకు కేవలం తన బలం అవసరం లేదు ఎందుకంటే కేవలం జ్ఞానం, యోగం ఆధారంగా నడవలేరు వారికి పూర్తిగా వారికి నిమిత్తంగా అయిన ఆత్మల యొక్క శక్తి యొక్క సహయోగం కావాలి. దీనితో వారు జంప్ చేస్తారు.

రోజురోజుకి మీ దగ్గరకు వచ్చే ఆత్మలు అతి నిర్బల స్థితిలో ఉన్నవారే వస్తారు. ఎలా అయితే మీరు మొదటి గ్రూప్‌లో వచ్చినప్పుడు మొదటి గ్రూప్ యొక్క ధైర్యానికి మరియు శక్తికి, రెండవ గ్రూప్ యొక్క ధైర్యానికి మరియు శక్తికి మరియు మూడవ గ్రూప్ యొక్క ధైర్యానికి మరియు శక్తికి తేడా కనిపిస్తుంది కదా!అలాగే ఇప్పుడు వచ్చే క్రొత్తక్రొత్త ఆత్మలు ఇప్పుడు ఎవరైతే వస్తారో వారి ధైర్యం మరియు శక్తిలో తేడా వస్తుంది. తనువుతో కూడా మరియు మనస్సుతో కూడా ప్రతి గ్రూప్‌లో తేడా కనిపిస్తుంది. ఇదైతే అందరికి అనుభవం ఉంది కదా? ఈ లెక్కతో ఆలోచిస్తే చివరి వచ్చే ఆత్మలు ఎలా ఉంటారు? చాలా నిర్బలంగా ఉంటారు కదా? అటువంటి నిర్బల ఆత్మలకు కేవలం జ్ఞానం ఇవ్వటం, వారికి కోర్స్ చెప్పటం, మరియు యోగంలో కూర్చోపెట్టటం వారు వీటి ద్వారా ముందుకి వెళ్ళరు. ఇప్పుడు నిమిత్తంగా అయిన ఆత్మలు మీ ప్రాప్తుల యొక్క శక్తుల ద్వారా నిర్బల ఆత్మలకు శక్తి ఇస్తూ ముందుకి తీసుకువెళ్ళాల్సి ఉంటుంది. దీని కొరకు ఇప్పటి నుండి మీలో సర్వశక్తుల యొక్క స్టాక్ జమ చేసుకోండి. ఎలా అయితే


Created by Universal Document Converter

స్థూలభోజనం యొక్క గుంపు ఉంటుందో అలాగే మీ దగ్గరకు శక్తిని తీసుకునేటందుకు గుంపు పెడతారు. దీని కొరకు మీరు మొదటే స్టాక్ జమ చేసుకోవాలి.ద్రౌపతి యొక్క వంట పాత్రకు మహిమ ఉంది కదా! మీరందరు ద్రౌపతులే కదా? ద్రౌపతి అంటే యజ్ఞమాత యొక్క వంట పాత్రకు రెండు విషయాలలో గొప్పతనం ఉంది. ఒకటి - స్థూల సాధనాలకు ఏ లోటు ఉండదు మరియు రెండవది - సర్వశక్తుల యొక్క లోటు ఉండదు. సర్వ శక్తులతో సంపన్నంగా వంట పాత్ర ఎప్పుడు ఖాళీగా ఉండదు. భలే ఎంత మంది వచ్చినా ఎంత పెద్ద గుంపుగా వచ్చినా ఎవరు ఆకలితో ఉండరు. ఇక ముందు ప్రకృతి ప్రకోపించినప్పుడు మరియు ఆపదలు వచ్చినప్పుడు అందరు పొట్ట నింపుకునేటందుకు వస్తారు. ఆ సమయంలో ఏ వస్తువు అవసరం ఉంటుంది? ఆ సమయంలో అందరిలో ఏ ఆకలి ఉంటుంది? అన్నం యొక్క లోటుయా లేదా ధనం యొక్క లోటుయా? అప్పుడు శాంతి మరియు సుఖం యొక్క ఆకలితో ఉంటారు. ఎందుకంటే ప్రాకృతిక ఆపదల కారణంగా ధనం ఉన్నప్పటికీ ధనం పనిచేయదు. సాధనాలు ఉన్నప్పటికీ సాధనాల ద్వారా ప్రాప్తి లభించదు. ఎప్పుడైతే అందరికి స్థూల సాధనాలతో లేదా స్థూల ధనంతో ఏ ప్రాప్తి యొక్క ఆశ ఉండదో ఆసమయంలో అందరి సంకల్పం ఏమి ఉంటుంది! ఎవరైనా శక్తి ఇవ్వాలి, ఈ ఆపదల నుండి దాటించాలి మరియు ఎవరైనా శాంతి ఇవ్వాలి అనే సంకల్పం వస్తుంది. ఇలా చాలా గుంపు తయారుకానున్నది. ఆ సమయంలో నీటి యొక్క ఒక్క బిందువు కూడా ఎక్కడ కనిపించదు. ధాన్యం కూడా ప్రకృతి ఆపదల కారణంగా తినడానికి యోగ్యంగాఉండదు. మరి ఆ సమయంలో మీరు ఏం చేస్తారు? అటువంటి పరిస్థితులను సహించే ధైర్యం ఉందా? ఆ సమయంలో యోగం చేస్తారా లేక దాహం వేస్తుందా? ఆ సమయంలో ఒకవేళ బావి కూడా ఎండిపోతే ఏం చేస్తారు? ఇది విశేషాత్మల గ్రూప్ కనుక పురుషార్థం కూడా విశేషంగా ఉండాలి కదా! ఇంత సహనశక్తి ఉందా? మహిమ ఉంది కదా - నలువైపుల నిప్పు అంటుకున్నా కానీ బట్టీలో ఉన్నటువంటి పిల్లి పిల్లలు ఎంత సురక్షితంగా ఉన్నాయి అంటే వాటికి సెగ కూడా తగలలేదు మరి స్వయాన్ని ఇలా ఎందుకు అనుకోవటంలేదు? మీరు ఈ నిశ్చయంతో ఎందుకు చెప్పటంలేదు? ఒకవేళ యోగయుక్తంగా ఉంటే సమీపంగా ఉన్న స్థానంలో నష్టం జరిగినా, నీరు వచ్చేసినా కానీ బాబా ద్వారా నిమిత్తంగా అయిన స్థానాలు రక్షణగా ఉండిపోతాయి. అది కూడా మీ పొరపాటు లేకపోతేనే. ఒకవేళ ఇప్పటి వరకు ఎక్కడైనా నష్టం జరిగింది అంటే అది మీ బుద్ధి యొక్క నిర్ణయం లోపంగా ఉన్నట్లే. మహారథులు,విశాలబుద్ధి కలిగినవారు మరియు సర్వశక్తుల వరదానం పొందినవారు ఏ స్థానంలో ఉంటున్నా అక్కడ శూలం ముళ్ళుగా అయిపోతుంది అంటే రక్షణగా ఉంటారు. ఎటువంటి సమయంలో అయినా శక్తుల స్టాక్ జమ అయ్యి ఉంటే శక్తులు ప్రకృతిని మీకు దాసీగా చేసేస్తాయి అంటే సాధనాలు స్వతహాగా లభిస్తాయి.

ఆదిలో పేపర్లలో ఓం మండలి ప్రపంచంలోకెల్లా ధనవంతమైనది అని వచ్చింది. ఇదే విషయం మరలా అంతిమంలో అందరి నోటి నుండి వస్తుంది కానీ ఈ ధ్యాస తప్పకుండా పెట్టుకోవాలి. ఒకవేళ ఏదైనా శక్తి లోపంగా ఉంటే ఎక్కడోక్కడ మోసపోయినట్లు కూడా అనుభవం అవుతుంది అందువలన ఇప్పుడు పురుషార్థం ఈ లోతైన విషయాలపై చేయాలి. ఎవ్వరికి దు:ఖం ఇవ్వలేదు, పరిపాలనాశక్తి వచ్చిందా లేక లేదా ఇవన్నీ చిన్న,చిన్న విషయాలు. ప్రియమైన పిల్లల పురుషార్థం ఇప్పటి వరకు ఈ విషయాల వరకే ఉండకూడదు. ఇప్పుడు సర్వ శక్తుల స్టాక్‌ను జమ చేసుకునే పురుషార్థం ఉండాలి. ప్రియమైన పిల్లలు ఎవ్వరిపై కోప్పడలేదు కదా లేదా ఎవరు


Created by Universal Document Converter

అసంతుష్టం అవ్వలేదు కదా అని రోజు ఈ చార్ట్ ఉండకూడదు. ఇలా స్థూల విషయాల పరిశీలన అనేది - గుఱ్ఱపు సవారీల మరియు కాల్‌బలం వారి పని. ప్రియమైన పిల్లల పురుషార్ధం ఇప్పుడు ఈ విషయాలలో ఉండకూడదు. ఇప్పుడు సర్వ శక్తులు నింపుకునే పురుషార్ధం చేయాలి. ఒక శక్తి అయినా లేదు అంటే వారిని ప్రియమైన పిల్లల లిస్ట్ నుండి తీసేయాలి. 6 శక్తులు నాలో ఉన్నాయి, మరియు 8 శక్తులలో రెండు లేవు,50 శాతం అయితే ముందుకి వెళ్ళాను ఇలా దీనిలో సంతోషం అయిపోకూడదు. ముఖ్యంగా అష్టశక్తులు అని చెప్తారు కానీ సర్వశక్తులు ఉండాలి. కేవలం అష్టశక్తులే కాదు కదా, చాలా శక్తులున్నాయి. ఇవి చెప్పడానికి సహజంగా ఉన్నాయి కనుక అష్టశక్తులు అని చెప్పారు. ఇప్పుడు ఏ ఒక శక్తి యొక్క లోపం ఉండకూడదు. ఎందుకంటే ఇప్పుడు ఏ శక్తి లోపంగా ఉందో ఆ శక్తియే పరిక్ష రూపంలో వస్తుంది అంటే ప్రతి ఒక్కరికి డ్రామానుసారం పరిక్షలో అదే ప్రశ్న వస్తుంది. అందువలనే సర్వగుణ సంపన్నులుగా, 16 కళా సంపూర్ణులుగా మరియు మాస్టర్ సర్వశక్తివంతులుగా అవ్వండి. ఒకవేళ ఒక శక్తి లోపంగా ఉన్నా శక్తులు అని అంటారు కానీ సర్వశక్తులు అని అనరు. ప్రియమైన పిల్లలు అంటే మాస్టర్ సర్వశక్తివాన్. ప్రియమైన పిల్లలు అంటే మర్యాదా పురుషోత్తములు. మర్యాదాపురుషోత్తములకు సంకల్పం కూడా మర్యాదకు వ్యతిరేకంగా నడవదు. మీరు మీ నడవడికను మర్యాద లేదా ఈశ్వరీయ నియమ ప్రకారం నడిపించుకుంటున్నారు అంటే మర్యాదా పురుషోత్తములే కదా!

బాప్‌దాదా ఈ సంఘటన రూపి రూపురేఖ గురించి విన్నారు మరియు చూసారు కూడా! చాలా మంచిగా చూసారు మరియు చాలా మంచిగా విన్నారు. నగ తయారు చేసేటప్పుడు మొదట బంగారంతో దాని నమూనా తయారుచేసి తర్వాత దానిలో వ్రజాలు పొదుగుతారు. నగ అయితే చాలా మంచిగా మంచి మంచి వ్యాపారస్తులు తయారుచేసారు, మంచి డిజైన్ తయారుచేసారు కానీ దానిలో ఇప్పటి వరకు రత్నాలు జోడించలేదు. ప్లాన్ ప్రత్యక్షంలోకి తీసుకువచ్చినప్పుడే అవి జోడించగలరు. మంచిగా తయారుచేసారు అంటే ప్లాన్ మంచిగా వేసారు కానీ ఇప్పుడు ప్రతి ఒక్కరు ఎన్ని అమూల్య రత్నాలతో స్వయాన్ని అంటే నగలను శ్రేష్టంగా తయారుచేసుకుంటున్నారు అనేది చూసుకోవాలి. ఇప్పుడు ఆ ఫలితం చూస్తాను. జ్ఞానస్వరూపులుగా అయితే అయ్యారు కానీ ఇప్పుడు సమయానుసారం శక్తిశాలిగా అయ్యే అవసరం ఉంది. జ్ఞానస్వరూపం యొక్క నగను అయితే తయారుచేసారు మరియు ఇప్పుడు శక్తిశాలి నగను తయారు చేయటమే మిగిలి ఉంది. మంచిగా చుట్టుముట్టారు. ఒకరి చేయితో ఒకరి చేయి కలిసింది అంటే చుట్టుముట్టడం జరిగింది కదా? ఇప్పుడు ఇక ముందు ఏమి చేయాలి? చేయి కలిపినవారు ఎప్పుడైనా బలహీనం అయినా లేదా అలసిపోయిన వారిని బలహీనం కానివ్వకూడదు, అలా అలసిపోయిన చేతిని కూడా అలసిపోనిదిగా చేయాలి అప్పుడే సఫలత లభిస్తుంది. ఈ సంఘటనలో సఫలత తీసుకురావాలి, స్వయాన్ని తయారు చేసుకోవటంలో కాదు, సంఘటనను గట్టిగా చేయటం, సహయోగులను ఉత్సాహ, ఉల్లాసాలలోకి తసుకురావటం ఇదే సంఘటన యొక్క సఫలత. ఇతరుల పొరపాటుని తమ పొరపాటుగా భావించినప్పుడే సంఘటనను సఫలం చేయగలరు. ఒకరి యొక్క లోపాన్ని, అలసటను లేదా బలహీనతను చూస్తూ స్వయాన్ని ఆ సాంగత్యం యొక్క అలలోకి రాకూడదు. ఫలానా వారు అలా చేస్తున్నారు కనుక నేను కూడా చేస్తాను, ఫలానా వారు చేసారు కనుక నేను చేస్తే ఏమిటి? ఈ సంకల్పం కలలోకి కూడా రానివ్వకూడదు అప్పుడే సఫలత వచ్చింది అని భావించండి.


Created by Universal Document Converter

మధువన నివాసీయులు కూడా అదృష్టవంతులు. మధువన నివాసీయుల ఫలితం ఉత్సాహ, ఉల్లాసాలు మరియు అలసిపోనివారిగా ఉండటంలో మంచిగా ఉన్నారు. ఇక ముందు కొరకు కూడా మాయాప్రూఫ్‌గా అవ్వండి. ఎలా అయితే వాటర్‌ప్రూఫ్ ఉంటుంది కదా? అలాగే మధువన నివాసీయులు మాయాప్రూఫ్‌గా అవ్వాలి. అర్థమైందా!

ఇలా స్వయాన్ని మరియు సర్వాత్మలను శక్తిశాలిగా తయారుచేసేవారికి, నిర్బల ఆత్మలను బలవాన్‌గా తయారుచేసేవారికి, సంఘటనలో ఇతరుల యొక్క లోపాన్ని స్వయం యొక్క లోపంగా భావించి తొలగించుకునేవారికి, సర్వశక్తివాన్ బండారీ మాస్టర్ సర్వశక్తివాన్ ఆత్మలకు, సదా స్వయంతో మరియు సర్వులతో సంతుష్టంగా ఉండేటువంటి సంతుష్ట మణులకు, బాప్‌దాదా మరియు సర్వుల మనస్సుపై విజయం పొందేవారికి అంటే సర్వాత్మల స్వభావాలను మరియు సంస్కారాలను బాబా సమానంగా తయారుచేసుకునేవారికి, అటువంటి విజయీ రత్నాలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు, శుభరాత్రి మరియు నమస్తే.

# పురుషార్థం యొక్క అంతిమ లక్ష్యం - అవ్యక్తఫరిస్తాస్థితి....15-9-74

విఘ్నవినాశకులు, జ్ఞానసూర్యుడు, పతిత పావనుడైన బాప్‌దాదా సంగమయుగీ బ్రాహ్మణ పిల్లలతో ఉచ్చరించిన మహావాక్యాలు -

ఇప్పుడు పిల్లలైన మీకు అంతిమస్థితి తయారు చేసుకునేటందుకు అంతిమ పురుషార్థం నడుస్తుంది. మహారథీ పిల్లలు ఎవరైతే నిమిత్తం అయ్యారో వారు తమ పురుషార్థం యొక్క వేగంలో కూడా అందరి ముందు నిమిత్తంగా అవ్వాలి. శ్రేష్ట పురుషార్థం ఏమి ఉంటుంది? వారు ఎవరిని చూసి అనుసరిస్తారు? ఎలా అయితే సాకారంలో పురుషార్థం ఎలా చేయాలి మరియు పురుషార్థం అని దేనిని అంటారు? ఆదిలో పురుషార్థం యొక్క సింబల్ (గుర్తు) అంటే సాకార బ్రహ్మాబాబాను చూస్తూ అందరు ముందుకు వెళ్ళేవారు కానీ ఈ సమయంలో సాకారంలో సింబల్ ఎవరు? మహారథీలు.ఇతరాత్మలకు పురుషార్థానికి సింబల్ అయ్యేవిధంగా మహారథీల పురుషార్థం నడుస్తుందా! అంతిమ పురుషార్థం ఏమిటో తెలుసా? ఎలా అయితే ఆదిలో దేహాభిమానం తొలగించడానికి నేను చతుర్భుజిని అనే స్మృతితోపురుషార్థం చేయించేవారు దీని ద్వారా స్త్రీని అనే దేహాభిమానం, బలహీనత అన్నీ తొలగిపోయాయి మరియు నిర్భయంగా మరియు శక్తిశాలిగా అయిపోయారు. ఆదిలో దేమాభిమానం తొలగించేటందుకు నేను చతుర్భుజిని అనే ప్రత్యక్ష పురుషార్థం నడిచింది కదా? నడుస్తూ,తిరుగుతూ, మాట్లాడుతూ నేను నారీ కాదు, నేను చతుర్భుజిని అనే నషా ఉండేది కదా, అంటే ఆ రెండు సంస్కారాలు మరియు రెండు శక్తులు కలిసాయి కనుక రెండు కార్యాలు మనం చేయగలుగుతున్నాము అలాగే అంతిమ లక్ష్యం ఏమి స్మృతిలో ఉండాలి దీని ద్వారా స్వతహాగానే ఆ లక్షణాలు వచ్చేయాలి.

పురుషార్థం కొరకు అంతిమ లక్ష్యం ఏమిటి? అవ్యక్త ఫరిస్తాగా అవ్వాలి. అవ్యక్తరూపం ఏమిటి? ఫరిస్తా స్థితి. దానిలో కూడా లైట్ రూపం ఎదురుగా కనిపించాలి ఇదే మీ లక్ష్యం. అది


Created by Universal Document Converter

ఎదురుగా పెట్టుకోవటం ద్వారా లైట్ కార్బ్‌లో నా ఆకారం ఉంది అని అనుభవం అవ్వాలి. వతనంలో అవ్యక్తరూపం చూస్తున్నప్పుడు అవ్యక్తం మరియు వ్యక్తంలో ఏమి తేడా చూస్తున్నారు? వ్యక్తం పంచతత్వాల కార్బ్‌లో ఉంటుంది మరియు అవ్యక్తం లైట్ కార్బ్‌లో ఉంటుంది. లైట్ రూపం నలువైపుల లైటే, లైట్ కనిపిస్తుంది, లైట్ కార్బ్‌లో ఈ ఆకారం కనిపిస్తుంది. ఎలా అయితే సూర్యుడిని చూస్తున్నప్పుడు నలువైపుల వ్యాపించి ఉన్న సూర్య కిరణాల యొక్క లైట్ మధ్యలో సూర్యుని రూపం కనిపిస్తుంది. సూర్యుని లైట్ అయితే ఉంటుంది కానీ సూర్యుని నలువైపుల కూడా లైట్ నీడ రూపంలో వ్యాపించి కనిపిస్తుంది మరియు ఆ లైట్‌లో విశేషమైన లైట్ కనిపిస్తుంది. అలాగే నేను ఆత్మ, జ్యోతిరూపాన్ని ఈ లక్ష్యమైతే ఉంది కానీ నేను ఆకారంలో కూడా కార్బ్‌లో ఉన్నాను ఇలా నలువైపుల మీ స్వరూపం లైట్‌గా కనిపించాలి మరియు లైట్ మధ్యలో ఆ స్మృతి ఉండాలి మరియు ఆ స్వరూపం కనిపించాలి అప్పుడే అనుభవం అవుతుంది. ఎలా అయితే అద్దంలో చూసుకుంటే రూపం స్పష్టంగా కనిపిస్తుందో అలాగే జ్ఞానమనే దర్పణంలో మీ యొక్క ఈ రూపం స్పష్టంగా కనిపించాలి మరియు అనుభవం అవ్వాలి. నడుస్తూ, తిరుగుతూ, మాట్లాడుతూ నేను లైట్ రూపాన్ని, నేను ఫరిస్తా నడుస్తున్నాను మరియు నేను ఫరిస్తాను మాట్లాడుతున్నాను అనే అనుభవం అవ్వాలి ఇలా మీ స్మృతి మరియు స్థితి యొక్క ప్రభావం ఇతరులపై పడుతుంది.

కర్తవ్యం చేస్తూ నేను ఫరిస్తాను కార్యార్ధం నిమిత్తంగా ఈ భూమిపై పాదం పెడుతున్నాను కానీ నేను అవ్యక్తదేశవాసీని అనే ఈ స్మృతిని ఇప్పుడు ఎక్కువగా పెంచుకోండి. నేను ఈ కార్యార్ధం అవతరించాను అంటే నేను కార్యార్ధం వతనం నుండి భూమి పైకి వచ్చాను. వ్యవహారం పూర్తి కాగానే మరలా తిరిగి వతనానికి వెళ్ళిపోవాలి. ఎలా అయితే బాబా వచ్చినప్పుడు బాప్‌దాదాలకు మేము వతనం నుండి కర్తవ్య నిమిత్తం వచ్చాము మరలా తిరిగి వెళ్ళిపోవాలి అనే స్మృతి ఉంటుంది కదా! అలాగే మీ అందరికి కూడా నేను అవతారాన్ని అంటే అవతరించాను అనే స్మృతిని పెంచుకోవాలి. నేను మరజీవగా అవుతున్నాను, ఇప్పుడు నేను బ్రాహ్మణుడిని మరలా నేను దేవతగా అవుతాను అనే ఈ స్మృతి కూడా వాస్తవానికి స్థూలరూపం. ఈ స్థితి కూడా సాకారి. ఇప్పుడు మీ స్థితి ఆకారిగా ఉండాలి ఎందుకంటే ఆకారి నుండి నిరాకారిగా సహజంగా అయిపోతారు. ఎలా అయితే బాబా కూడా సాకారి నుండి ఆకారిగా అయ్యారో ఆకారి నుండి మరలా నిరాకారిగా మరియు మరలా సాకారిగా అవుతారు.

ఇప్పుడు మీరు కూడా అవ్యక్త వతనవాసి స్థితి వరకు చేరుకోవాలి అప్పుడే మీరు వెంట వెళ్ళగలరు. ఇప్పుడు ఈ సాకార రూపం నుండి అవ్యక్తరూపం యొక్క పాత్ర ఎందుకు వచ్చింది? అందరిని అవ్యక్త స్థితిలో స్థితులు చేసేటందుకు ఎందుకంటే ఇప్పటి వరకు ఆ స్థితి వరకు చేసుకోలేదు. ఇప్పుడు ఈ అంతిమ పురుషార్ధం మిగిలి ఉంది. దీని ద్వారానే సాక్షాత్కారాలు జరుగుతాయి. నేను శ్రేష్టాత్మను, నేను బ్రాహ్మణాత్మను మరియు నేను శక్తిని అనే సాకార స్వరూపం యొక్క పాయింట్స్ అయితే చాలా ఉన్నాయి ఈ స్మృతిలో మీకు నషా మరియు సంతోషం అనుభవం అవుతుంది కానీ ఎప్పటి వరకు ఈ అవ్యక్త స్వరూపంలో,లైట్ కార్బ్‌లో స్వయాన్ని అనుభవం చేసుకోరో అప్పటి వరకు ఇతరులకు మీ యొక్క సాక్షాత్కారం అవ్వదు. ఎందుకంటే భక్తులకు దైవీ స్వరూపం యొక్క సాక్షాత్కారం అవుతుంది అది నడుస్తూ, తిరుగుతూ లైట్ స్వరూపం యొక్క కార్బ్‌లో ఉండటం ద్వారానే జరుగుతుంది. లైట్ లేకుండా సాక్షాత్కారం కూడా అవ్వదు. స్వయం ఎప్పుడైతే లైట్ రూపంలో స్థితులవుతారో మీ యొక్క లైట్ ప్రభావంతోనే వారికి సాక్షాత్కారం


Created by Universal Document Converter

అవుతుంది. ఎలా అయితే శాస్త్రాలలో కంసుడు కుమారీని చంపితే ఆమె ఎగిరిపోయింది, సాక్షాత్ రూపధారి అయిపోయింది మరియు మరలా ఆకాశవాణి వినిపించింది అని చెప్తారు కదా! అలాగే మీ సాక్షాత్కారం జరిగినప్పుడు కూడా దేవీ ద్వారా ఆకాశవాణి వినిపిస్తుంది అని అనుభవం అవుతుంది. అది వినడానికి కోరికతో ఉంటారు, ఈ దేవీ లేదా శక్తి నా కోసం ఏమి ఆకాశవాణి వినిపిస్తుంది అని. మీలో ఇప్పుడు ఈ నవీనత కనిపించాలి. సాధారణ మాటలు వినిపించకూడదు, పై నుండి ఆకాశవాణి వినిపిస్తుంది అనే అనుభవం అవ్వాలి. అందువలనే ఇప్పుడు జ్వాలాముఖీగా అయ్యే సమయం. ఇప్పుడు మీ యొక్క గోపికస్థితి యొక్క పాత్ర సమాప్తి అయిపోయింది. మహారథీలు ఎవరైతే ముందుకు వెళ్తున్నారో వారు ఈవిధంగా సేవ చేసే పాత్ర కూడా స్వతహాగా మారుతూ ఉంటుంది. మొదట మీరు ఉపన్యాసం చెప్పేవారు మరియు కోర్స్ చెప్పేవారు ఇప్పుడు చైర్మెన్ రూపంలో కొద్దిగానే మాట్లాడుతున్నారు కోర్స్ కూడా మీ యొక్క సహయోగులతో చెప్పిస్తున్నారు. ఇప్పుడు ఈ సమయంలో అందరిని ఆకర్షితం చేయటం, ధైర్యం మరియు ఉల్లాసంలోకి తీసుకురావటం ఈ సేవ మిగిలి ఉంది. తేడా వస్తుంది కదా? దీని కంటే ముందుకి ఇప్పుడు ఆకాశవాణి రూపంలో అనుభవం అవుతుంది. వీరు ఎవరో అవతారాలు సాధారణ శరీరధారులు కాదు అని. అవతారాలు ప్రత్యక్షం అయ్యారు. సాక్షాత్కారంలో దేవి ప్రత్యక్షంఅయ్యారు మహావాక్యాలు చెప్పారు మరియు ప్రాయలోపం అయిపోయారు అని అనుభవం చేసుకుంటారు కదా! ఇప్పటి స్థితి మరియు పురుషార్థం యొక్క లక్ష్యం కూడా ఇదే ఉండాలి.

స్థూల వ్యవహారాలలో కూడా అతీతం అయిపోతూ ఉండాలి. సైగతో వినాలి, సలహా ఇవ్వాలి మరియు మరలా అవ్యక్త వతనవాసి అయిపోవాలి. సాకారంలో బ్రహ్మాబాబాను చూసారు కదా, అనుభవం చేసుకున్నారు, క్రిందికి వచ్చి సలహా ఇచ్చేవారు, చేప్పేవారు మరలా పైకి వెళ్ళిపోయేవారు. ఆది మరియు అంతిమం యొక్క వ్యవహారంలో రాత్రికి, పగలకి ఉన్నంత తేడా కనిపించాలి. ఇప్పుడు బాధ్యతలు మరింత పెరుగుతాయి. బాధ్యతలు తక్కువైతే ఫరిస్తాగా అవుతాము అని అనకండి. బాధ్యతలు మరియు సేవ యొక్క విస్తారం నలువైపుల మరింత పెరుగుతుంది. ఇప్పుడు విదేశం యొక్క సేవ కూడా పెరిగింది కదా మరియు ఇంకా విస్తారం అయ్యింది కదా? అలాగే రకరకాలైన సేవలు ఏవైతే జరుగుతున్నాయో అవి తప్పకుండా పెరుగుతాయి. శాస్త్రాలలో విశ్వం యొక్క అన్ని రకాల ఆత్మలను ఉద్ధరించినట్లుగా మహిమ ఉంది కదా? ఇవన్నీ జరుగుతాయి. ఇప్పుడైతే ఒక్కరు ఒక స్థానంలోనే కూర్చున్నారు కానీ తర్వాత పది-పది స్థానాలు సంభాళించవలసి ఉంటుంది ఒక స్థానంలో కూర్చునే సమయం ఉండదు. ఇప్పుడు 6-8 నెలలు ఒకే స్థానంలో కూర్చుంటున్నారు కానీ తర్వాత లైట్‌హౌస్‌లా నలువైపుల సేవ చేస్తూ ఉంటారు.

ఎవరైతే ముఖ్యమైన నిమిత్త ఆత్మలు ఉంటారో, సేవాధారులు ఉంటారో మరియు రాజ్యభాగ్యం యొక్క సింహాసనం పొందే ఆత్మలు ఉంటారో అటువంటి అనన్య రత్నాలు లైట్‌హౌస్‌లా తిరుగుతూ నలువైపుల లైట్ ఇస్తూ ఉంటారు. లైట్‌హౌస్ యొక్క ప్రత్యక్ష రూపం కూడా కావాలి కదా? ఒకరు అనేకులకు లైట్ ఇస్తారు. బేహద్ విశ్వయజమానులు ఒక స్థానం యొక్క హద్దు బాధ్యతకు అధికారులుగా ఉండరు. వారికి నిమిత్తమాత్రంగా భలే ఒక స్థానం ఉంటుంది, లైట్‌హౌస్‌కి కూడా నిమిత్తంగా ఒక స్థానం ఉంటుంది కదా కానీ సేవ కేవలం ఒక స్థానానికే చేయరు, నలువైపుల లైట్ వ్యాపింపచేస్తూ ఉంటారు. ఇలా స్థానం అనేది భలే ఒకటే ఉంటుంది కానీ మీలోఉన్న విశేషతలు మరియు శక్తులు ఏవైతే ఉన్నాయో వాటి లాభం నలువైపుల ఉండాలి.

Created by Universal Document Converter

ఇప్పటి వరకు కేవలం ఒక స్థానంలోనే మీ విశేషత యొక్క లాభం ఉంది. సూర్యుడు ఒక స్థానానికే వెలుగు ఇస్తాడా ఏమిటి? మీ యొక్క శక్తి రూపి కిరణాలు కూడా నలువైపుల వ్యాపించాలి కదా? లేకపోతే కనుక మాస్టర్ సర్వశక్తివాన్ మరియు జ్ఞానసితారగా మీరు ఎలా ప్రసిద్ధం అవుతారు? మాస్టర్ జ్ఞానసూర్యులు అంటే బాబా సమానం. సితారగా ఉంటూ కూడా బాబా సమాన స్థితిలో ఉండాలి. ఇదైతే అష్టరత్నాలే పొందుతారు కదా? ఒకవేళ ఏదైనా సితార ఒక స్థానంలోనే తన ప్రకాశాన్ని వ్యాపింపచేస్తుంది మరియు వెలుగుతూ తన స్థానంలోనే వెలుగుని ఇస్తూ ఉంటే వారిని మాస్టర్ జ్ఞానసూర్యులు మరియు బాబా సమానం అని అనరు. ఎప్పటి వరకు వారు బాబా సమానస్థితి వరకు రారో అప్పటి వరకు బాబా సమానమైన సింహాసనాన్ని తీసుకోలేరు కనుక సేవ పెరిగేవిధంగా మీ స్థితిని తయారుచేసుకోండి.

చక్రధారిగా అవ్వటం ద్వారానే చక్రవర్తి రాజాగా అవుతారు. ఇక్కడ చక్రధారి, అక్కడ చక్రవర్తి. దీనిలో లైట్ యొక్క చక్రం కూడా ఉండాలి మరియు సేవలో ప్రకాశాన్ని వ్యాపింపచేసే చక్రం కూడా ఉండాలి అప్పుడే చక్రధారి అని అంటారు. ఇటువంటి చక్రధారులే చక్రవర్తిగా అవుతారు. ఎలా అయితే ఈ కళ్ళకు లైట్ కనిపిస్తుందో అలాగే నడుస్తూ, తిరుగుతూ ప్రతి ఒక్కరికి లైట్ చక్రం కనిపిస్తుంది. ఇది నిజమేనా, నేనే చూస్తున్నానా? అని ఆశ్చర్యపోతారు. మీ యొక్క లైట్ రూపం మరియు లైట్ కిరీటం సాధారణం అయిపోతుంది, నడుస్తూ, తిరుగుతూ అందరికి కనిపిస్తుంది. వీరే లైట్ కిరీటధారులు. సాకారంలో బ్రహ్మాబాబా లో లైట్ యొక్క అనుభవం సాధారణ విషయంగా ఉండేది. అందరికి అదే రూపంతో కనిపించేవారు. ఈ కళ్ళతో చూస్తున్నట్లుగానే మీకు అనుభవం అవుతుంది. చూస్తూ, చూస్తూ స్వయం మాయం అయిపోతారు. నేను ఎక్కడ ఉన్నాను, ఏమి చూస్తున్నాను అని అనిపిస్తుంది. ఎలా అయితే సాకారం ద్వారా అనుభవం చేసుకున్నారు కదా - స్వయానికి స్వయమే అప్పుడప్పుడు ఆశ్చర్యం అనిపించేది నా పాదం ఎక్కడ ఉంది, ఇక్కడ ఉందా లేదా మూలవతనంలో ఉందా లేదా సూక్ష్మవతనంలో ఉందా? అని. ఎలా అయితే సాకార బాబా ద్వారా మీకు అనుభవం అయ్యేదో అలాగే మీ ద్వారా అందరికి అనుభవం అవుతుంది. అప్పుడే సమాన స్థితిలోకి వస్తారు. అది ఎప్పుడు జరుగుతుంది అంటే ఎప్పుడైతే మధ్య.మధ్యలో ఈ స్వరూపం యొక్క స్మృతిని తెచ్చుకుంటారో అప్పుడే జరుగుతుంది. సాకార బాబా కూడా గుప్త పురుషార్ధం చేసారు. అలాగే మీరు కూడా ఈ గుప్త పురుషార్ధం మరియు గుప్త శ్రమ చేయాలి. ఇంత ధ్యాస ఉందా? అలజడిలో ఉంటూ కూడా ధ్యాసలో ఉండాలి.

ఇప్పుడింకా రాత్రి మరియు పగలు విశ్రాంతి తీసుకునే సమయం లభిస్తుంది కానీ తర్వాత ఈ విశాంత్రి తీసుకోవటం కూడా సమాప్తి అయిపోతుంది. కానీ ఎంతగా అవ్యక్త లైట్ రూపంలో అవుతారో అంతగా శరీరానికి అతీతంగా అయ్యే అభ్యాసం అయిన కారణంగా రెండు, నాలుగు నిమిషాల అశరీరీగా అయితే నాలుగు గంటలు విశ్రాంతి తీసుకున్నట్లు అనుభవం అవుతుంది. ఇప్పుడు ఎలాంటి సమయం వస్తుందంటే నిద్రకు బదులు నాలుగు, ఐదు నిమిషాలు అశరీరీ అయితే ఎలా అయితే నిద్రతో శరీరానికి ఆహారం లభిస్తుందో అలాగే మీకు కూడా ఆహారం లభిస్తుంది. శరీరం అయితే పాతగానే ఉంటుంది, పాత కర్మలఖాతా ఉంటుంది కానీ దీనిలో ఇది ఎడిషన్‌గా ఉంటుంది. లైట్ స్వరూపం స్మృతిని గట్టిగా చేసుకోవటం ద్వారా కర్మలఖాతా ముక్తి చేసుకోవటంలో కూడా లైట్ రూపంగా అయిపోతుంది. ఎలా అయితే ఇంజక్షన్ చేయించుకోవటం ద్వారా 5 నిమిషాలలో తేడా వస్తుందో అలాగే నిద్రకు మాత్ర వేసుకోవటం ద్వారా అలజడి


Created by Universal Document Converter

సమాప్తి అయిపోతుందో అలాగే మీరు కూడా మేము నిద్ర యొక్క ఆహారం తీసుకుంటున్నాము అని అనుకోవాలి. ఇటువంటి స్థితి కోసమే ఈ అభ్యాసం అవసరం.

అమృతవేళ కూడా ఈ అభ్యాసం చేయాలి. మేము అవతరించాము అనే స్మృతిలో ఉండాలి. అప్పుడప్పుడు నేను అశరీరీని మరియు పరంధామ నివాసిని లేదా అవ్యక్త రూపంలో అవతరించాను అని మరియు అప్పుడప్పుడు నిరాకారిగా బావించండి. ఈ మూడు స్థితులలో ఎలాంటి అభ్యాసం ఉండాలంటే ఒక గది నుండి వేరే గదిలోకి వెళ్తున్నట్లుగా అనుభవం అవ్వాలి. అమృతవేళ విశేషంగా అశరీరీ భవ యొక్క వరదానం తీసుకోవాలి ఇప్పుడు విశేషంగా ఇది అనుభవం చేసుకోవాలి. మంచిది, ఎక్కేకళ అన్నింటికి ఆధారం. ఎక్కేకళ యొక్క ప్రత్యక్ష స్వరూపం ఏమి ఉంటుంది? దానిలో సర్వుల ఉద్ధరణ జరుగుతుంది. దీని ద్వారానే మీ ఎక్కేకళ యొక్క పురుషార్థాన్ని చూసుకోగలరు. సర్వుల ఉద్ధరణ జరుగుతుంది అంటే ఎక్కేకళలో ఉన్నట్లు సిద్ధి అవుతుంది. వాస్తవానికి ఇదే ధర్మామీటర్.

మీకు ఆదిలో శీతలదేవి యొక్క పాత్ర ఉండేది ఇప్పుడు జ్వాలాదేవి యొక్క పాత్ర ఉండాలి, మొదట స్నేహంతో సమీప సంబంధంలోకి వచ్చారు ఇప్పుడు శక్తిస్వరూపంగా అవ్వాలి. ఇప్పుడు కేవలం గుణాలు మరియు స్నేహం యొక్క ప్రభావం లేదా జ్ఞానం యొక్క ప్రభావం ఉంది కానీ వీరు సాధారణ శక్తులు కాదు అని సాక్షాత్కారమూర్తిగా అనుభవం చేసుకోవాలి. ఎలా అయితే సూర్యుని కిరణాలు వ్యాపిస్తాయో అలాగే మాస్టర్ సర్వశక్తివాన్ స్థితిలో శక్తులు లేదా విశేషతల రూపి కిరణాలు నలువైపుల వ్యాపిస్తూ అనుభవం చేసుకోవాలి. నేను విఘ్న వినాశకుడిని అనే ఈ స్మృతి యొక్క సీట్‌పై స్థితులై వ్యవహారం నడిపిస్తే విఘ్నం ఎదురుగా కూడా రాదు. మంచిది.

# వ్యర్థసంకల్పాలను సమర్థంగా చేసుకోవటం ద్వారా కాలునిపై విజయం.......5-12-74

కాలునిపై విజయం ఇప్పించేటువంటి, సర్వశక్తుల యొక్క అధికారిగా తయారుచేసేటువంటి బాప్‌దాదా మాట్లాడుతున్నారు - అవ్యక్త కలయిక అని దేనిని అంటారు? ఎవరితో కలయిక జరుగుతుందో వారి సమానంగా అవ్వవలసి ఉంటుంది. కనుక అవ్యక్త కలయిక అంటే బాబా సమానంగా అవ్యక్త రూపధారిగా అవ్వాలి. అలా అయ్యారా? వ్యక్త దేశం యొక్క, వ్యక్త దేహం యొక్క, మరియు వ్యక్త వస్తువుల యొక్క ఆకర్షణ కొద్దిగా కూడా తమ వైపు ఆకర్షితం చేసుకోకూడదు. ఇటువంటి స్థితి తయారుచేసుకున్నారా? మొట్ట మొదటి ప్రతిజ్ఞ ఏమిటంటే - నీతోనే వింటాను మరియు నీతోనే మాట్లాడతాను అని ఈ ప్రతిజ్ఞ నిలుపుకునేటందుకు రాత్రి,పగలు ఎప్పటి వరకు అవ్యక్త  లేదా నిరాకారి స్థితిలో స్థితులవ్వరో అప్పటి వరకు బాప్‌దాదాతో వెనువెంట ఉండే అనుభవం చేసుకోగలరా అంటే ప్రతిజ్ఞ నిలుపుకోగలరా? రోజంతటిలో ఎంత సమయం ఈ ప్రతిజ్ఞ నిలుపుకుంటున్నారు? ఎవరితో కలయిక జరుగుతుందో ఆ స్థానంలో, ఆ స్థితి స్వయం తయారుచేసుకోవాల్సి ఉంటుంది. ఆ స్థానం మరియు స్థితి ఈ రెండు మారుతూ ఉంటాయి అప్పుడే ఈ ప్రతిజ్ఞ నిలుపుకోగలరు. వ్యక్తభావంలోకి రావటం, ఏదోక వ్యక్తి లేదా వస్తువుపై


Created by Universal Document Converter

భావన ఉండటం అంటే వీరు ప్రియమైనవారు, మంచివారు అని వ్యక్తి మరియు వస్తువుపై ఈ భావన ఉండటం అంటే ఇది కామన రూపంగా అయిపోతుంది. ఎప్పటి వరకు కామన ఉంటుందో అప్పటి వరకు మాయను సంపూర్ణంగా ఎదుర్కోలేరు. ఎప్పటి వరకు ఎదుర్కోలేరో అంత వరకు సమానంగా కాలేరు అంటే ప్రతిజ్ఞను నిలుపుకోలేరు.

ఎలా అయితే మీరు చిత్రంలో కృష్ణుడిని సృష్టి యొక్క గ్లోబ్‌పై చూపిస్తారు ఆ చిత్రం యొక్క మీ ప్రత్యక్షస్థితిని తయారు చేసుకోండి. ఈ వ్యక్త దేశానికి లేదా ఈ పాత ప్రపంచానికి అతీతం అయిపోండి. వ్యక్తభావం మరియు వ్యక్తవస్తువులతో అతీతం అంటే వాటిపై సాక్షి అయ్యి నిల్చుని ఉండాలి. ఎలా అయితే పాదం క్రింద గ్లోబ్ చూపిస్తారా లేదా గ్లోబ్‌పై కూర్చున్నట్లుగా చూపిస్తారా అంటే ఆయన యొక్క అధికారి స్థితి, యజమాని స్థితి చూపిస్తారు కనుక మీ చిత్రాన్ని ఇలా తయారుచేసుకోండి. ఈ పాత ప్రపంచంలో ఎలా అయితే మీ స్వ కోరికతో, మీరు రచించుకున్న సంకల్పాల ఆధారంతో అవ్యక్తం నుండి వ్యక్తంలోకి వస్తున్నారు వ్యక్తి లేదా వస్తువుల యొక్క ఆకర్షణకు అధీనం అయ్యి కాదు. ఎలా అయితే లిఫ్ట్ ఎక్కినప్పుడు మొదటి ఫ్లోర్‌కి వెళ్ళాలన్నా, రెండవ ఫ్లోర్‌లోకి వెళ్ళాలన్నా స్విచ్ మీ చేతుల్లో ఉంటుంది.స్విచ్ కంట్రోల్ నుండి బయటికి వచ్చేస్తే ఫలితం ఏమి వస్తుంది? మధ్యలో ఆగిపోతుంది కదా? అలాగే ఈ స్మృతి యొక్క స్విచ్ అదుపులో ఉంచుకోండి. ఎక్కడ కావాలంటే, ఎప్పుడు కావాలంటే, మరియు ఎంత సమయం కావాలంటే అలా మీ స్థానాన్ని లేదా స్థితిని సెట్ చేసుకోండి ఇలా అధికారిగా అయ్యారా? కాలునిపై విజయం పొందారా? కాలుడు అంటే సమయం. కాలునిపై విజయీగా అయ్యారా? ఒకవేళ పాండవసేన లేదా శక్తిసేనకు ఈ స్థితి అంతిమ సమయంలో కనుక వస్తే శాంతి శక్తి విజ్ఞానశక్తి కంటే తక్కువ అయిపోయినట్లే కదా! ఎందుకంటే విజ్ఞానం ఇప్పుడు కూడా ఈ తత్వాలపై విజయం పొందింది.

ప్రదర్శినీలో రావణుడు 4 తత్వాలపై విజయం పొందినట్లుగా మీరు చిత్రం చూపిస్తారు కదా దానిలో కాలుడిని కూడా చూపిస్తారు కదా? రావణుడు అంటే రావణశక్తి అయిన విజ్ఞానం ఇప్పుడు కూడా ఎక్కువగా హద్దు యొక్క తత్వాలపై విజయం పొందింది కనుక విజ్ఞానం మీ కంటే శక్తిశాలి అయ్యింది కదా? విజ్ఞానశక్తి తన ప్రత్యక్ష ఋజువు చూపిస్తున్నప్పుడు శాంతిశక్తి ప్రత్యక్ష ఋజువు అంతిమంలో ఇస్తుందా? సమయంపై విజయీ అంటే కాలునిపై విజయీ. ఇప్పుడు దీని శాతం తక్కువగా ఉంది. స్వయాన్ని నిరాకారి స్థితి లేదా అవ్యక్త స్థితిలో స్థితులు చేసుకుంటున్నారు కానీ ఎంత సమయం స్థితులవ్వాలనుకుంటున్నారో అంత సమయం ఆ స్థితిలో స్థితులవ్వటంలేదు. స్థితి యొక్క అనుభవాన్ని కూడా పొందుతున్నారు, శ్రమ కూడా చేస్తున్నారు కానీ కాలునిపై విజయం పొందటంలేదు. దీనికి కారణం ఏమిటి? అరగంట శక్తిశాలి స్మృతిలో కూర్చోవాలి అని ఆలోచిస్తున్నారు మరియు అరగంట కూర్చుంటున్నారు కూడా మరియు ప్లాన్ కూడా తయారు చేసుకుంటున్నారు కానీ ఎంతెంతగా ఏ స్థితి కోసం ఆలోచిస్తున్నారో అంత సమయం ఆ సమయంలో ఆ స్థితిలో స్థితులు కాలేకపోతున్నారు. మూడవ ఫ్లోర్‌కి వెళ్ళాలి అని ఆలోచించి స్విచ్ ఆన్ చేస్తున్నారు కానీ రెండవ ఫ్లోర్‌కి వెళ్తున్నారు. ఎందుకంటే కాలునిపై విజయం పొందలేకపోతున్నారు. దీనికి కారణం ఏమిటంటే - రోజంతటిలో మాటి మాటికి సమయాన్ని పోగొట్టుకునే అభ్యాసిగా అయిపోయారు. వ్యర్థం పై ధ్యాస పెట్టుకోవటం ద్వారానే కాలునిపై విజయం పొందటంలో సమర్థంగా అవుతారు. ఎప్పటి వరకు సమయం వ్యర్థంగా పోతుందో


Created by Universal Document Converter

అంత వరకు విజయం పొందటంలో సమర్థంగా కాలేరు. దీని కారణంగా ఏ కలయిక అనుభవం చేసుకోవాలనుకుంటున్నారో లేదా నిరంతరం ప్రతిజ్ఞ నిలుపుకోవాలనుకుంటున్నారో అది నిలుపుకోవటంలేదు. ఇప్పుడు మీ అదృష్టం యొక్క చిత్రాన్ని అన్ని తత్వాలపై మరియు కాలునిపై సదా విజయిగా ఉండే విధంగా తయారు చేసుకోండి. ఎప్పుడైతే ఒక్కొక్క సెకను వ్యర్థం నుండి సమర్థంలోకి పరివర్తన చేసుకుంటారో అప్పుడే విజయిగా అవుతారు. మంచిది.

ఇలా సదా విజయీలకు, సదా అధికారులకు, నిరంతరం ప్రతిజ్ఞ నిలుపుకునేవారికి, ప్రతి ఒక్కరిని వ్యర్థం నుండి సమర్థంలోకి పరివర్తన చేసేవారికి, సదా వ్యక్తభావానికి అతీతంగా అవ్యక్త స్థితిలో ఉండేటువంటి అదృష్ట సితారలకు లేదా సమీప సితారలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## ఒకసారి సహయోగం ఇవ్వటం అంటే అంతిమం వరకు సహయోగం తీసుకోవటం.....24-12-74

సహజయోగి పిల్లలకు సదా మరియు అంతిమం వరకు సహయోగిగా అయ్యేటువంటి దయాహృదయుడైన శివబాబా ఈ మధుర మహావాక్యాలు తెలియచేస్తున్నారు -

బాప్‌దాదా సదా విదేశీయులను నెంబర్‌వన్‌గా స్మృతి చేస్తారు. ఎలా అయితే బంధనాలలో ఉండేవారు మొదట జ్ఞాపకం వస్తారో అలాగే విదేశంలో ఉండే పిల్లలు కూడా జ్ఞాపకం వస్తారు. వారికి కూడా మాటి మాటికి ఈ దేశానికి రావటానికి బంధన కదా? బాప్‌దాదా అందరికంటే సమీపంగా చూస్తారు. ఎవరైతే విదేశానికి సేవకు వెళ్ళారో వారు ఏమైనా దూరమా? వారు కళ్ళ ఎదురుగా లేరు కానీ నయనాలలో ఇమిడి ఉన్నవారు ఎప్పుడు దూరం అవ్వరు. వారు అయితే అందరి కంటే సమీపం అయ్యారు కదా? మీరు నయనాల ఎదురుగా ఉంటున్నారా లేదా నయనాలలో ఇమిడి ఉంటున్నారా? ఎవరైతే ఇమిడి ఉంటారో వారే నిరంతర యోగి. విదేశంలో ఉండే పిల్లలు సమీపంగా వస్తున్నారు దేశం యొక్క లెక్కతో దగ్గరగా ఉండేవారు నాలుగు సంవత్సరాలకు ఒకసారి కూడా రావటంలేదు అంటే ఎవరు సమీపం అయ్యారు? ఇదంతా సూక్ష్మ సంబంధం, సమీప సంబంధం కనుకనే సమీంగా వచ్చారు. ఇది ఋజువు కదా? డ్రామానుసారం చూడండి, ఇంతమంది మహారథీల సంకల్పం సాకారం అవ్వలేదు కానీ ఒకే బాబా యొక్క సంకల్పమే సాకారం అయ్యింది. మరలా సమీపం అయ్యారు కదా? స్వయాన్ని బాప్‌దాదాకు దూరంగా భావించకండి.

మీ జన్మపత్రాన్ని చూసుకోవాలి. అది నుండి అంటే జన్మ నుండి నా అదృష్టరేఖ ఎలా ఉంది? అని. ఎవరికైతే జన్మతోనే అదృష్టం లభించిందో, అది సమయం యొక్క అదృష్టాన్ని తయారు చేసుకుని వచ్చారో దాని ఆధారంగా వారికి తర్వాత వెనుక లిఫ్ట్ లభిస్తుంది. అది నుండే సహజప్రాప్తి లభించింది కదా? శ్రమ తక్కువ మరియు ప్రాప్తి ఎక్కువ. ఈ లాటరీ లభించింది. ఒక రూపాయి లాటరీకి లక్షలు లభిస్తే శ్రమ తక్కువ, ప్రాప్తి ఎక్కువ అయినట్లే కదా? ఏదైనా విషయంలో ఒకవేళ సమయానికి ఏదైనా సంకల్పాన్ని అజ్ఞగా భావించి ఎవరైతే సహయోగిగా


Created by Universal Document Converter

అవుతారో ఆ సమయం యొక్క సహయోగులకు బాప్‌దాదా కూడా అంతిమం వరకు సహయోగి అయ్యేటందుకు బంధించబడి ఉన్నారు. ఒకసారి సహయోగం ఇవ్వటం ద్వారా అంతిమం వరకు సహయోగం తీసుకునే అధికారిగా చేస్తుంది. ఒకటికి వంద రెట్లు లభించటం ద్వారా శ్రమ తక్కువ, ప్రాప్తి ఎక్కువ ఉంటుంది.మనస్సుతో, తనువుతో అయినా, ధనంతో అయినా కానీ సమయానికి సహయోగి అయ్యారంటే బాప్‌దాదా అంతిమం వరకు సహయోగం ఇచ్చేటందుకు బంధించబడి ఉన్నారు. దీనినే భక్తులు మరో మాటలో అంధశ్రద్ధ అని అంటారు. ఇలా ఒకవేళ ఎవరైనా జీవితంలో ఒకసారైనా బాప్‌దాదా కార్యంలో సహయోగి అయితే వారికి అంతిమం వరకు బాప్‌దాదా సహయోగిగా ఉంటారు. ఇది కూడా ఒక లెక్క. అర్థమైందా! మంచిది.

# యోగీభవ మరియు పవిత్రభవ ద్వారా వరదానాల యొక్క ప్రాప్తి.....27-12-74

సర్వ వరదానాలు ఇచ్చేటువంటి వరదాత శివబాబా మాట్లాడుతున్నారు -

ఈరోజు సభ వరదాత ద్వారా సర్వ వరదానాలు పొందిన ఆత్మల సభ. వరదాత ద్వారా లభించిన సర్వ వరదానాలలో ముఖ్యంగా రెండు వరదానాలు ఉంటాయి వాటిలో సర్వ వరదానాలు నిండి ఉన్నాయి. ఆ రెండు వరదానాలు ఏమిటి? వాటిని మంచిగా తెలుసుకుంటున్నారా లేదా స్వయం వరదాని స్వరూపంగా, వరదాని మూర్తిగా అయిపోయారా? వరదానిమూర్తులు స్వయం స్వరూపంగా అయ్యి ఇతరులకు ఇచ్చే దాతగా అవుతారు. కనుక ముఖ్యమైన రెండు వరదానాల స్వరూపంగా అయ్యానా? అని స్వయాన్ని అడగండి. అంటే యోగీభవ మరియు పవిత్రభవ యొక్క ఈ విశేషకోర్స్ యొక్క స్వరూపంగా అయ్యారా? ఈ కోర్స్ సమాప్తి చేసారా లేదా ఇప్పటి వరకు చేస్తున్నారా? 7 రోజుల కోర్స్ యొక్క రహస్యం కూడా ఈ రెండు వరదానాలలో నిండి ఉంది. ఎవరైతే ఇక్కడ కూర్చున్నారో వారందరు ఈ కోర్స్ సమాప్తి చేసారా లేదా ఇప్పటి వరకు ఈ కోర్స్ నడుస్తుందా? కోర్స్ అంటే ఫోర్స్ (శక్తి) నింపుకోవటం. సదా యోగీభవ మరియు పవిత్రభవ యొక్క ఫోర్స్ అంటే శక్తిస్వరూపం యొక్క అనుభవం చేసుకుంటున్నారా? ఒకవేళ ఒక సంకల్పంలో అయినా శక్తిస్వరూపం యొక్క అనుభవం అవ్వటంలేదు అంటే వారిని శక్తి స్వరూపం అని అనరు. కానీ వారిని శక్తి స్వరూపంగా అయ్యే అభ్యాసి అనే అంటారు. ఎందుకంటే స్వయం యొక్క స్వరూపం సదా మరియు స్వతహాగా స్మృతిలో ఉంటుంది. ఎలా అయితే మీ సాకార స్వరూపం సదా మరియు స్వతహాగా స్మృతి ఉంటుందో మరియు దాని అభ్యాసం అయితే చేయటంలేదు ఇంకా దానిని మర్చిపోయే అభ్యాసం చేస్తున్నారు అలాగే మీ నిజ స్వరూపం లేదా వరదాని స్వరూపం సదా స్మృతిలో ఉండాలి. అపవిత్రత మరియు విస్మృతి యొక్క నామరూపాలు ఉండకూడదు. దీనినే వరదానాల యొక్క కోర్స్ అంటారు. ఇటువంటి కోర్స్ చేసారా?

ఎలా అయితే మీరు 7 రోజుల కోర్స్ వినకుండా ఎవ్వరిని క్లాస్‌లోకి రానివ్వరు కదా! అలాగే బ్రాహ్మణపిల్లలు ప్రత్యక్ష కోర్స్ పూర్తి చేయకపోతే బాప్‌దాదా లేదా డ్రామా కూడా వారిని

Created by Universal Document Converter

ఏ క్లాస్‌లోకి రానివ్వరు? ఫస్ట్ (మొదటి) క్లాస్‌లోకి రానివ్వరు. ఫస్ట్ క్లాస్ ఏమిటి? వారు సత్యయుగం ఆదిలోకి రారు. మీరు ఎలా అయితే వారిని క్లాస్‌లోకి రానివ్వరో అలాగే డ్రామా కూడా మిమ్మల్ని ఫస్ట్ క్లాస్‌లోకి వెళ్ళే అధికారిగా అవ్వనివ్వదు. ఫస్ట్‌క్లాస్‌లోకి వచ్చేటందుకు ఈ ముఖ్య వరదానం ప్రత్యక్ష రూపంలో ఉండాలి. విస్మృతి మరియు అపవిత్రత అంటే అవిద్యాగా ఉండాలి. మీరు సంగమంలో ఉపస్థితులై ఉన్నారు కదా? ఈ సంస్కారం లేదా స్వరూపం నాది కాదు, నా వెనుకటి జన్మది ఇప్పటిది కాదు అని అనుభవం అవుతుందా! మీరు బ్రాహ్మణులు అవి శూద్రుల సంస్కారాలు మరియు వారి స్వరూపం. ఇలా మనకి భిన్నంగా అంటే ఇతరుల సంస్కారాలుగా అనుభవం అవ్వటాన్నే అతీతం మరియు అతి ప్రియం అని అంటారు. ఎలా అయితే దేహం మరియు దేహి (ఆత్మ) వేర్వేరు కానీ అజ్ఞానానికి వశమై ఈ రెండింటిని కలిపేసారు. అలాగే నాది అనే దానిని నేనుగా భావించారు. ఈ పొరపాటు కారణంగా ఎంత అలజడి లేదా దు:ఖం, అశాంతి పొందారు! అలాగే అపవిత్రత మరియు విస్మృతి యొక్క సంస్కారం నాది అంటే బ్రాహ్మణస్థితి కాదు కానీ శూద్రస్థితిని నాది అని భావించటం ద్వారా మాయకు వశమై అలజడి అయిపోతున్నారు అంటే బ్రాహ్మణస్థితి యొక్క గౌరవం నుండి దూరం అయిపోతున్నారు. ఇది చిన్న పొరపాటు, కనుక ఎక్కడ నా సంస్కారం అనేది లేదు కదా లేదా ఎక్కడ నా స్వరూపం అనేది లేదు కదా? అని పరిశీలన చేసుకోండి. అర్ధమైందా! కనుక మొదటి పాఠమైన పవిత్రభవ మరియు యోగీభవ ను ప్రత్యక్షస్వరూపంలోకి తీసుకురండి. అప్పుడే బాబా సమానంగా మరియు బాబాకి సమీపంగా వచ్చే అధికారిగా అవుతారు.

ఈరోజు కల్పపూర్వం చాలా సమయం నుండి విడిపోయిన, బాబా స్మృతిలో తపించేటువంటి లేదా అవ్యక్త కలయిక జరుపుకునే శుద్ధసంకల్పంలో రమించేటువంటి, తమ స్నేహమనే దారంతో బాప్‌దాదాని కూడా బంధించేటువంటి, మరియు అవ్యక్తుడిని కూడా మీ సమానంగా వ్యక్తంలోకి తీసుకువచ్చేవారికి, ఆ క్రొత్త,క్రొత్త పిల్లలు లేదా సాకారి దేశంలో దూరదేశవాసి పిల్లలు ఎవరైతే ఉన్నారో వారిని కలుసుకునేటందుకు బాప్‌దాదా విశేషంగా రావల్సి ఉంటుంది. కనుక ఎవరు శక్తిశాలి అయ్యారు? బంధించబడినవారా లేదా బంధించినవారా? బాబా చెప్తున్నారు - ఓహో! పిల్లలూ,శభాష్ పిల్లలూ! అని. క్రొత్త పిల్లలంటే బాప్‌దాదాకి విశేషమైన స్నేహం ఉంటుంది ఎందుకు? నిశ్చయానికి సదా విజయం లభిస్తుంది. విశేష స్నేహానికి ముఖ్య కారణం ఏమిటంటే - క్రొత్త పిల్లలు సదా అవ్యక్త మిలనం జరుపుకునే శ్రమలో ఉంటారు. అవ్యక్తరూపం ద్వారా వ్యక్తరూపం ద్వారా చేసిన చరిత్రలను అనుభవం చేసుకునే శుభ ఆశల దీపం సదా వెలిగి ఉంటుంది. ఇలా శ్రమ చేసేవారు ఫలం ఇచ్చేటందుకు విశేషంగా బాప్‌దాదాకి కూడా స్వతహాగా స్మృతి వస్తారు. అందువలనే ఈరోజు ప్రియస్మృతులు, శుభోదయం మరియు నమస్తే విశేషంగా క్రొత్త పిల్లలకు మొదట ఇస్తున్నారు. తర్వాత పిల్లలందరు ఉంటారు. ఇప్పుడు వ్యక్తం ద్వారా అవ్యక్త మిలనం సదాకాలికంగా ఉండదు అందువలనే వచ్చిన తర్వాత వెళ్ళిపోవల్సి ఉంటుంది. అవ్యక్తరూపంలో అవ్యక్త సంభాషణ సదాకాలికంగా ఉంటుంది.

**ఈవిధమైన వరదాని పిల్లలకు ప్రియస్మృతులు మరియు నమస్తే.**


Created by Universal Document Converter